ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

8-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 339, పేజీలు : 10+4 వెల : 6.50


భూటాన్ రాజ కుటుంబం భూమి కబ్జా చేసిన చైనా 5లో

డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



# ఏకకాలంలో ఎన్నికల నిర్వహణపై లాకమిషన్ కసరత్తులు

## ఒకే ఏడాదిలో అన్ని ఎన్నికలు ముగించే ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ, జనవరి 7:** ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహించే అంశంపై అధ్యయనంచేస్తున్న లాకమిషన్ ఇపుడు ఒక ఏడాదిలో మూడంచెల్లో రెండుదశల్లో ఎన్నికలు నిర్వహించే అంశంపై పరిశీలనచేస్తోంది. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు రెండోదశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అంశాలను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటయిన లా ప్యానెల్ ఈ మూడంచెల ఎన్నికల విధానాన్ని ఒకే సంవత్సరంలో పూర్తిచేసేలా సిఫారసులుచేస్తుందని చెపుతున్నారు.దేశంలో వివిధ ప్రాంతాల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ వ్యవస్థను సిఫారసుచేస్తున్నట్లు తెలుస్తోంది. 2018 ఆగస్టునెలలో గత లాకమిషన్ మోడీకి ఇచ్చిన సిఫారసుల్లో దేశం మొత్తం నిరంతరంఎన్నికల ప్రక్రియలో ఉండే వ్యవస్థను ఈ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ అధిగమిస్తుందని అయితే ఇందుకు సంబంధించి అన్ని వర్గాల అభిప్రాయసేకరణ అవసరం అవుతుందని అన్నారు. ప్రస్తుత లాప్యానెల్ జస్టిస్ రితురాజ్ అవస్థి అయితే తన నివేదికలో అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని చూస్తున్నట్లు తేలింది. అయితే ఉన్నతస్థాయి కమిటీ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కమిటీమాత్రం లోక్‌సభ, అసెంబ్లీ, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలు ఏకకలంలో ఎలా నిర్వహించవచ్చో సిఫారసులు కోరుతోంది.

## సహకార బ్యాంకుల్లో రైతులకు

# రాయితీ రుణాలు

### ఇప్పటికే రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ

### రైతు భరోసా ఛానల్, స్మార్ట్ టివి నిర్వహణకు మార్గదర్శకాలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందు కోసం ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టింది.రైతులకు వ్యవసాయ పనిముట్లును అందించింది.వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న కీలక ఆర్థిక వనరు వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు కావాలని ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు.రైతు భరోసా కేంద్రాలు, అనుసంధాన బహుళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు, గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లను ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకారం సంఘాలకు విస్తరింపచేయాలన్నారు.యంత్రిక పరికరాలను రాయతీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ఉద్యాన పంటలను సాగుచేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం జగన్ అన్నారు. అరటి,చీనీ,టమోటా,ఉల్లి,నిమ్మ,పసుపు,మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు.

పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు.మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు.రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులుదృష్టిపెట్టాలన్నారు.ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు.సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతాదృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు.

ఈయేడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తునే, ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడుతలవారిగా రైతులకు వ్యవ ≫2

## సామాజిక సాధికారత

# సిఎం జగన్‌తోనే సాధ్యం

### మళ్లీ అధికారం వైఎస్సార్సీదే

### బూరుగుపూడి సభలో మంత్రులు



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్ర సభలో పాల్గొన్న మంత్రులు తానేటి వనిత, చెల్లుబోయిన వేణుగోపాల్, జోగిరమేష్, మేరుగ నాగార్జున తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్‌లో జగనన్న ప్రభుత్వం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు పదవులు అందించి సామాజిక సాధికారత సాధించిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదేనని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో బూరుగుపూడి వద్ద సామాజిక సాధికార యాత్ర సందర్భంగా రాష్ట్ర మంత్రులు బిసి సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, హోంమంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రవాణా మంత్రి పినిపే ≫2

## ప్రతిపక్షం బాయ్‌కాట్‌తో

# మళ్లీ హసీనాకే బంగ్లాదేశ్ పగ్గాలు!

**ఢాకా, జనవరి 7:** బంగ్లాదేశ్‌లో ఎన్నికలను ప్రతిపక్షాలు బాయ్‌కాట్ చేయడంతో ఐదోసారి వరుసగా షేక్ హసీనా ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టనున్నారు. హసీనా ఆధ్వర్యంలోనే మళ్లీప్రభుత్వం ఏర్పాటుకాబోతోంది. 12వ సార్వత్రిక ఎన్నికల్లో ఓటువేసిన ప్రధాని హసీనా ప్రతిపక్షం బాయ్‌కాట్‌చేయడంపై తానేమీ లక్ష్యపెట్టనని ప్రకటించారు. బంగ్లాప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్టుపార్టీ ఎన్నికలు బహిష్కరించింది. ఎన్నికల సంఘం ప్రాథమిక అంచనాలనుచూస్తే ఓటర్లు 40శాతం మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. పోలింగ్‌ముగిసి మొత్తం పూర్తియ్యేసరికి మరింతగా శాతంపెరుగుతుందని అధికారులు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం బిఎన్‌పి ఎన్నికలను బహిష్కరించింది. అధికార పార్టీ నిర్బంధ ఎన్నికలు నిర్వహిస్తోందని, అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేయించిందని, చెపుతూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో హసీనా గెలుపు ఏకపక్షంగానే కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో ఎన్నికల అధికారులు ఏడోతేదీనుంచే లెక్కింపును ప్రారంభించారు. దేశాన్ని ఆర్థికవృద్ధి వైపు నడిపించారని హసీనా మద్దతుదారులు పేర్కొంటున్నారు. ప్రతిపక్షం ఎన్నికలు బాయ్‌కాట్ చేయడంతో హసీనా గెలుపు నామమాత్రమేనని తెలుస్తోంది.

## అంగన్‌వాడీల కనీసవేతనంపై

# 3 నెలల తరువాతే నిర్ణయం



### మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల కీలక డిమాండ్ కనీసవేతనంపై ప్రభుత్వం మూడు నెలలు తరువాత నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక కారణాలతోనే కనీస వేతనంపై ఇప్పటికిప్పుడు నిర్ణయం తీసుకోలేమని వారికి వివరించామన్నారు.అయితే ఇప్పటికప్పుడే అమలు చేయాలంటూ పట్టుబట్టారన్నారు. అంగన్‌వాడీల 11 డిమాండ్లలో ఇప్పటికి 10 పరిష్కరించామన్నారు. మిగిలిన ఒక్కటి పరిశీలిస్తామని చెప్పామన్నారు.వారు సందేహపడాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ అధికారంలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అయిదేళ్లకు ఒక్కసారే ఉద్యోగుల జీతాలు పెంచుతాయన్నారు.రెండు,మూడేళ్లకు పెంచడం సాధ్యం కాదని స్పష్టం చేసారు.అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు అంగన్‌వాడీలను రెచ్చగొడుతున్నాయన్నారు. అంగన్‌వాడీ సేవలు అత్యావసర సేవల పరిధిలోనివేనన్నారు. అందుకే ఎస్మాను ప్రయోగించామన్నారు.ఈ నెల 8నుంచి డ్యూటీల్లో చేరమన్నారు. విధులకు హాజరయ్యే వారిని అడ్డుకుంటే చర్యలు తప్పవన్నారు.

**ఎస్మాను లెక్కచేయని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆందోళన కొనసాగింపు**

అంగన్‌వాడీలను ఎస్మాపరిధిలో చేరుస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వారు ఖాతరు చేయడం లేదు. తమకు కనీసవేతనం పెంచాల్సిందేనని, అంత వరకు ఆందోళన చేస్తామని,ఎంతటి త్యాగాలకైన వెనుకంజ వేయమని స్పష్టం చేసారు.ఆదివారం రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో అంగన్‌వాడీల ఆందోళన శిబిరాలవద్ద ఎస్మా ఉత్తర్వుల నకళ్లు తగలబెట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాల మద్దతుతో గత 30 రోజులుగా అంగనవాడీ కార్యకర్తలు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, గ్రాట్యూటీసహా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ≫2

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

### అంతర్జాతీయ తెలుగు మహాసభల ముగింపు సభలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్




ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 7, (ప్రభాతవార్త):** తప్పనిసరిగా తెలుగులో మాట్లాడుకోవాలని, తెలుగులోనే సంతకం చేయాలని నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ సూచించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం గైట్ కళాశాల వేదికగా ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు సందడి చేసి ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ముఖ్య అతిధి మాట్లాడుతూ మాతృభాష తెలుగును పరిరక్షించాలంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా ఈ మహాసభల తర్వాత అందరూ తమ తమ ఇళ్లల్లో తెలుగులోనే మాట్లాడుకోవడం అలవర్చుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలో సంతకం ఎలా ఉన్నా ఇక నుంచి తెలుగులోనే సంతకం చేయాలన్నారు. ప్రతీఒక్కరూ వారిభాష, సంస్కృతి పరిరక్షించుకోవాలన్నారు. పద్యం, అవధానం, కథ, నృత్యం, శిల్పం ఇలా ఎన్నో ప్రక్రియలున్న తెలుగు భాష గురించి సుందర తెలుగు అని తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి పేర్కొన్నారని లా గణేశన్ గుర్తు చేశారు. తమిళనాడులో చాలా ప్రాంతాలు తెలుగు, తమిళం భాషలు మిళితమై ఉన్నాయని, శివకాశి వంటి చోట్ల పూర్తిగా తెలుగే మాట్లాడతారని లా గణేశన్ చెప్పారు. శాంతము లేని సౌఖ్యము లేదు వంటి కృతులు తమిళనాట వినినిస్తూనే ఉన్నాయని ఆయన అన్నారు. విదేశీ పాలనలో దెబ్బతిన్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్దరించుకోవాలని ఆయన అన్నారు. ఆ దిశగా అడుగులు పడుతున్నాయని ఆయన సోదాహరణంగా వివరించారు. భారత్ అన్ని రంగాల్లో పురోగమిస్తోందని ప్రస్తుతం 5వ స్థానంలో ఉన్న భారత్ 3వ స్థానానికి చేరుతుందన్నారు. ఇందుకోసం మనశక్తి సామర్థ్యాలను వినియోగించాలని ఆయన సూచించారు.

2047 నాటకి భారత్ అద్వితీయ శక్తిగా ఎదగగలదని ఆయన ఆకాంక్షించారు. అంతర్జాతీయ 2వ తెలుగు మహాసభలు ఉవ్వెత్తున ఎగిసి అశేషంగా జనం తరలివచ్చి మూడు రోజుల పాటు జరిగిన తెలుగు పండుగకు భాషాభిమానులు కవి పండితులు కళాకారులు విద్యార్థిని విద్యార్థులు నిర్వాహకులు మంత్ర ముగ్ధులయ్యారు. ≫2

# అమరావతే రాజధాని



ఆదివారం తిరువూరులో బహిరంగసభలో మాట్లాడుతున్న చంద్రబాబు

### జగన్ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి

### 5 కోట్ల ప్రజల కోసమే 'రా ..కదలిరా'

### తిరువూరు సభలో చంద్రబాబు నాయుడు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మూడు నెలల తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. జగన్ అసమర్థ పాలనతో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.. టిడిపి పరిశ్రమలు తెస్తే జగన్ గంజాయి తెచ్చారని బాబు దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలనుకుంటున్నారని, రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి అంతా సిద్ధమవ్వాలని చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం తిరువూరులో టిడిపి-జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'రా కదలిరా' కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, త్వరలో టిడిపి-జనసేన మేనిఫెస్టోను ప్రకటించనున్నామని పేర్కొన్నారు. వైఎస్సార్సీ త్వరలో క్లీన్‌బౌల్డ్ అవుతుందని, అందుకే ఆపార్టీని నేతలు వీడుతున్నారని అన్నారు. దుర్గమ్మ, గుణదల మేరీమాత కొలువైన ప్రాంతం కృష్ణాజిల్లా అని అన్నారు. యుగపురుషుడు, తెలుగువారి ఆత్మ గౌరవం అన్న ఎన్టీఆర్‌పుట్టిన గడ్డ ఉమ్మడి కృష్ణా జిల్లా అని అన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పుట్టిన నేల కృష్ణా జిల్లా అన్నారు కొండపల్లి బొమ్మలు, కూచిపూడికి నిలయం ఈ కృష్ణాజిల్లా తెలుగు జిల్లాల్లో వారసత్వానికి నాంది పలికిందన్నారు.

ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్‌వన్‌గా ఉండాలనేది నాఆకాంక్ష అనిఅన్నారు. ప్రపంచంలోనే రాజకీయాలను శాసించేసమయం మన వాళ్లకు వస్తుందన్నారు. గ్లోబల్ లీడర్‌లా తెలుగు వాళ్ల మారటానికినిచ్చెనలా టిడిపి ఉందన్నారు. ≫2

## టిఎంసి షాజహాన్ షేక్‌ను

# అరెస్టుచేయండి

### ఇడి అధికారులపై దాడులపట్ల గవర్నర్ ఆగ్రహం

**కోల్‌కత్తా, జనవరి 7:** ఇడిఅధికారులపై టిఎంసి నాయకులు దాడులుచేయడాన్ని రాష్ట్ర గవర్నర్ సివి ఆనంద్‌బోస్ తీవ్రంగా పరిగణించారు. ఈదాడుల్లో ప్రధాన నిందితుడు అయిన టిఎంసి నాయకుడు షాజహాన్‌షేక్‌ను తక్షణమే అరెస్టుచేయాలని, అంతేకాకుండా ఆతడికి ఉగ్రసంస్థలతో ఉన్న లింకులపై ఆరాతీయాలని ఆదేశాలు జారీచేసారు. గవర్నర్ షాజహాన్‌కు ఉగ్రసంస్థలతో లింకులున్నాయని వ్యాఖ్యలు చేయడంపై టిఎంసి వర్గాలనుంచి మరోపక్క తీవ్ర నిరసన వ్యక్తం అయింది. రాజ్‌భవన్‌నుంచి రాత్రిపొద్దుపోయాక ప్రకటన విడుదలచేసారు. పీస్‌రూమ్‌నుంచి వచ్చిన ఫిరాదయుమేరకు పోలీస్ చీఫ్‌కు గవర్నర్ ఆదేశాలు జారీచేస్తూ ముందు నిందితులను అరెస్టుచేయాలని ఆదేశాలిచ్చారు. పీస్‌రూమ్‌కు వచ్చినఫిర్యాదులో టిఎంసి నాయకుడు షాజహాన్ షేక్‌కు కొందరురాజకీయనేతల మద్దతు ఉన్నదని, మరికొందరు పోలీస్ అధికారుల హస్తం కూడా ఉందన్న ఫిర్యాదును పురస్క ≫2

## లోక్‌సభ ఎన్నికలకు

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

### కాంగ్రెస్‌లో ఎన్నికల జోష్ షురూ



**న్యూఢిల్లీ, జనవరి 7:** దేశంలో వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకోసం కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేసింది. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ, ఛత్తీస్‌ఘర్, హిమాచల్‌ప్రదేశ్ మరికొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో వీటిని ఏర్పాటుచేసారు. అలాగే ఈ రాష్ట్రాల్లో రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా ఏర్పాటుచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికలు జరుగుతున్నందున రాష్ట్రాల్లోప్రదేశ్ ఎన్నికల కమిటీలనియామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. నాగాలాండ్, మణిపూర్, త్రిపురరాష్ట్రాల్లో ముందు ఏర్పాటవుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్‌లో అయితే రాజకీయ వ్యవహారాల కమిటీ తక్షణమే ఏర్పాటుచేయాలనిసూచించారు.

రాజస్థాన్ పిసిసి చీఫ్ గోవింగ్ సింగ్ దోతాస్రా ఎన్నికలకమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. మాజీ సిఎం అశోక్‌గెహ్లోత్; మాజీ కేంద్రమంత్రులు సచిన్‌పైలట్, జితేంద్రసింగ్‌లుసభ్యులుగా ఉన్నారు. మహేంద్రజీత్‌షింగ్ మాలవీయ, మోహన్‌ప్రకాస్, సిపిజోషి, హరీష్‌చౌదరి, రామ్‌లాల్‌జాట్, ప్రమోద్ జైన్ భయ్యా, ప్రతాప్‌సింగ్ ఖచరియావాస్, మమతా భూపేష్, భజన్‌లాల్ జాతవ్, మురారి లాల్ మీనా, అశోక్ చాంద్నా, నీరజ్ డాంగి, జుబైర్ ఖాన్, ధీరజ్ గుర్జార్,రాజ్‌కుమార్‌శరన్మ, రోహిత్ బోహ్రా, ఇంద్రా మీనా, దంగర్ ≫2



అహ్మదాబాద్‌లో ఆదివారం అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రారంభిస్తున్న గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్

# 'తెలుగు'లోనే మాట్లాడాలి

శ్రీ రాజరాజ నరేంద్ర, నన్నయ, నారాయణ భట్టు మూడు వేదికలు ఏర్పాటు చేసి నిర్వహించిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కవితా పఠనం, వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు ఆకట్టుకున్నాయి. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి తెలుగు వారు ఈ సభలకు హాజరయ్యారు. చివరిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో శ్రీ రాజరాజ నరేంద్ర వేదిక అలరించింది. వివిధ స్కూల్స్ విద్యార్థుల ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ముగింపు సభకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, యు దుర్గాప్రసాదరావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గంధి భవానీ ప్రసాద్, విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ స్వాగతం పలికి నిర్వహించిన ఈ సభకు చైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ చైతన్యరాజు అధ్యక్షత వహించారు. ఏపి ఎలక్ట్రానిక్ మీడియాసలహాదారు, సినీ నటుడు అలీ, మంత్రి మేరుగ నాగార్జున, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ జిల్లా వెంకటేశ్వరరావు, రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి, బిజెపి పూర్వ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కలికివాయి సుజాతరావు, సినీ గేయరచయిత జొన్నవిత్తల రామలింగేశ్వరరావు, నన్నయ యూనివర్సిటీ విసి ఆచార్య కె పద్మరాజు, తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఇంతటి ఘనంగా నిర్వహిస్తూ ఒకే వేదికపైకి మహామహులను తీసుకువచ్చి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ చైతన్యరాజులను ప్రశంసించారు. ఈ సందర్భంగా నటుడు అలీ, వేదాంతం రాధేశ్యాం శర్మ, ఉప్పలపాటి శ్యామలా దేవి, ఎస్ఆర్‌వి ప్రేమ్ స్వరూప్‌లకు నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ చేతులమీదుగా పూర్ణకుంభ పురస్కారాలు అందజేశారు. విజయవాడకు చెందిన చలసాని ఆంజనేయులు, విహెచ్‌పి నాయకులు తటవర్తి కృష్ణమూర్తి, శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ అధినేత రావిపాటి మదన గోపాలస్వామి, అలాగే డాక్టర్ అనసూరి పద్మలత, డాక్టర్ శ్రీనివాస్ దంపతులకు కృతజ్ఞతాంజలి సత్కారాలు చేశారు.

**డాక్టర్ చైతన్యరాజుకు 'అభినవ రాజరాజ నరేంద్ర' బిరుదుతో సత్కారం**

డాక్టర్ చైతన్య రాజును గజమాలతో, భారీ ప్రశంసా పత్రంతో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ చేతుల మీదుగా అభినవ రాజరాజ నరేంద్ర బిరుదుతో డాక్టర్ గజల్ శ్రీనివాస్ సత్కరించారు. రవివర్మ, శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహాదారు కె. రామ్‌ప్రసాద్, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు, అపుస్మ అధ్యక్షుడు సుంకవల్లి మురళి, సుమేధ రాజు, ఆకుల ప్రకాష్, బర్ల సత్యనారాయణ, తీగల రాజా, నటుడు గౌతమ్ రాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ రుణాలు

సాయ పనిముట్లను అందించామన్నారు, యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పనిముట్ల కోసం సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్ధతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అవసరమైన రాయితీ రుణాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై జగన్ అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను జారీ చేసారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లను సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయ పనిముట్లకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంభించాయి, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియజేయాలని ఉందన్నారు. పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజేసే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్ట్‌లతో ఇంటరాక్టివ్ పద్ధతిలో కూడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖ మంత్రికి, వ్యవసాయశాఖ కార్యదర్శికి సూచించినట్లు తెలిపారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్నీ కూడా రాబోయే రోజుల్లో ఆర్బీకే కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడేటే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రాలు, బహుళార్థ కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితరంశాలకు సంబంధించి సిఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీ చేసారు. తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టివి వ్యవస్థ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలను జారీ చేసారు. మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యరూపంలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందుకుగాను క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన అప్‌డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సాహకాలు, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్గాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయోత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ పనిముట్ల విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు.. మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార భాగ్య అర్హత సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు.. ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు.

# ప్రదేశ్ ఎన్నికల కమిటీలు

రామ్ గేదర్, శివ్వాదేవీనాయక్, లలిత్ యాదవ్‌లు కూడా రాజస్థాన్ కమిటీలో ఉన్నారు. ఇక యూత్‌కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు, సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్; ప్రదేశహ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా సభ్యులుగా ఉంటారు. కేరళ ఎన్నికల కమిటీకి కె.సుధాకరణను నియమించారు. వారితోపాటు ఎకె ఆంటోని, కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితలా, వాయలార్‌రవి, విడి సతీశన్, కె.నరేష్, శశిథరూర్, ముళ్లపల్లి రామచంద్రన్ తదితరులు ఉంటారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌పరంగా చూస్తే పిసిసి చీఫ్‌ప్రతిభాసింగ్ ఛైర్మన్‌గాను, ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు, డిప్యూటీ ముకేష్ అగ్నిహోత్రి, సీనియర్‌నాయకులు ఆనంద్‌శర్మ, విప్లోవ్ ఠాకూర్, ఆశాకుమారి, రామ్‌లాల్ ఠాకూర్, ఠాకూర్‌కౌల్‌సింగ్, ధనిరామ్ శాండిల్, చందర్ కుమార్ వంటివారున్నారు. ఇక మధ్యప్రదేశ్‌కు జితుపట్వారీ ఛీఫ్‌గాను, దిగ్విజయ్‌సింగ్, వివేక్‌తంకా, సురేష్ పచౌరి, కాంతిలాల్ భూరియా, మాజీ సీఎం కమల్‌నాథ్‌లు సభ్యులుగా ఉంటారు. మధ్యప్రదేశ్ రాజకీయ వనయవహారాల కమిటీకి జితేందర్‌సింగ్ ఇన్‌ఛార్జిగా ఉంటారు. ఛత్తీస్‌ఘర్‌కు పిసిసిచీఫ్ దీపక్‌రాజ్ బైజ్‌నున నియమించారు. భూపేష్‌భాగెల్, మాజీ డిప్యూటీ టిఎస్ సింగ్‌దేవ్‌లు సభునయలుగా ఉంటారు. మణిపూర్‌లో మేఘ చంద్ర సింగ్‌ను ఎన్నికల కమిటీకి నియమిస్తారు. ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, మాజీ డిప్యూటీ గైకాంగంమ్‌లు సభ్యులుగా ఉంటారు. నాగాలాండ్‌కు సుపాంగ్‌మరెనెన్ జమిర్‌ను నియమించయారు. ఆశీశ్‌కుమార్‌సాహా, త్రిపుర ఎన్నికల కమిటీ చీఫ్‌గా వ్యవహరిస్తారు.



ఆదివారం బూరుగుపూడి సామాజిక సాధికార యాత్రకు అసంఖ్యాకంగా హాజరైన జనసందోహం

# సిఎం జగన్‌తోనే సాధ్యం

విశ్వరూప్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సినీనటుడు అలీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 తర్వాత స్వర్ణ యుగంగా పాలన సాగుతుందని అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజకీయంగా ఆర్థికంగా చేయూతనిచ్చిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల్లో నూరుశాతం హామీలు అమలు చేసిన ఘనత వైఎస్ఆర్‌సిపి పార్టీదేనన్నారు. దీనికి తోడు వెనుకబడిన వర్గాలను చట్ట సభలకు పంపించిన ఘనత కూడా జగనన్న ప్రభుత్వానిదేనని అన్నారు. హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం వ్యవసాయానికి పెద్దపీట వేసి నేరాలను అదుపులోకి తీసుకువచ్చి మహిళల కోసం నూతన చట్టాలను అమలుపరిచింది ప్రభుత్వం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్నారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్ని భూస్థాపితం కాబోతున్నాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మరికొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల ద్వారా తిరిగి జగన్ మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసి సంక్షేమం సుపరిపాలన ద్వారా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు తిరిగి కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు చిరకాల కోరిక అయిన సీతానగరం రాజమహేంద్రవరం రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మిస్తున్నామని గత పాలకులు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తే 1100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు, మరో పదకొండు వందల కోట్లకు పైగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా 91 కోట్ల రూపాయలతో తొర్రిగడ్డ రివర్ పంపింగ్ నిర్మిస్తున్నామని, 215 కోట్ల రూపాయలతో అందిస్తున్నామని మన ప్రభుత్వం ద్వారా జరిగిన అభివృద్ధి ఎన్నడూ జరగలేదని అన్నారు. తాము తమ కుటుంబం కేవలం ప్రజల సమస్యల పరిష్కారం కోసమే పూర్తి స్థాయిలో పని చేస్తున్నామని స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన రావు పేరును చిరస్థాయిగా నిలిపేవిధంగా కార్యక్రమాలు మాత్రమే తాము చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పాలకమండలి సభ్యులు జక్కంపూడి విజయలక్ష్మి, నియోజకవర్గ వ్యాప్తంగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# షాజహాన్ షేక్‌ను అరెస్టుచేయండి

రించుకుని తక్షణమే అరెస్టుచేసి విచారణ చేయాలని ఆదేశాలు జారీచేసారు. షాజహాన్‌షేక్ బహుశా సరిహద్దులుదాటిపోయి ఉంటాడని, ఉగ్రవాదులతో సంబంధాలుకూడా ఉండి ఉండ వచ్చని తక్షణమే విచారణచేయాలని కోరారు. గవర్నర్ ప్రకటనపై టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ స్పందించారు. గవర్నర్ వ్యాఖ్యలకు ఆధారాలు లేవని రాజ్యాంగంప్రకారం గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని, ఎలాంటి సమగ్ర ఆధారాలు, సాక్ష్యం లేకుండా గవర్నర్ ఇలాంటి వ్యాఖ్యలుచేయడం ఏమిటని, రాష్ట్రప్రభుత్వానికి సమాంతరప్రభుత్వం నడుపుతున్నారని ఆరోపించారు. ఇడి అధికారులపై దాడి కేసుకు సంబంధించి బెంగాల్‌లో టిఎంసి నాయకులు, కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. రేషన్‌పంపిణీ కుంభకోణంలో వారు చేసిన దాడులకు సంబంధించి ఈ ఫిర్యాదునమోదయింది. నిర్బంధంగా చొరబడటం, దౌర్జన్యం, దొంగతనం వంటి అభియోగాలునమోదుచేసారు. అలాగే ఈడీ అధికారులు కూడా షాజహాన్‌పై లుకౌట్ నోటీసులు ఝారీచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 08-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ద్వాదశి రా.12.00, అనూరాధ రా.10.02
వ.రా.3.26-4.59,దు.మ.12.43-1.28
2) మ.2.57-3.42, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

# 3 నెలల తరువాతే నిర్ణయం

ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన నేపథ్యంలో వారితో నాలుగు ధఫాలు చర్చలు జరిపింది. సమస్యలు పూర్తి పరిష్కరించేంత వరకు తాము ఆందోళన ఆపే పనిలేదని అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆందోళనను తీవ్రతరం చేసారు. వారిని ప్రభుత్వం ఈ నెల 5వరకు విధులుల్లో చేరాలని గడువునిస్తూ నోటీసులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు నోటీసులు అందుకున్నారు. వారి డిమాండ్లన్నింటిని దాదాపుగా ప్రభుత్వం పరిష్కరించిందని, వేతం పెంపు అంశంపై సంక్రాంతి తరువాత ప్రభుత్వం మరో పర్యాయం చర్చలు జరుపుతుందని ప్రభుత్వం వెల్లడించింది. అంగన్‌వాడిలకు సమ్మె కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను నోటీసుల్లో వివరించింది. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని రీతిలో వారికి సదుపాయాలు, ప్రయోజనాలు కల్పించినా సమ్మె పేరిట పేద వర్గాలకు ఇబ్బంది కలిగించడం సరికాదని స్పష్టం చేసింది.

# అమరావతే రాజధాని

25 ఏళ్లకు ముందు తాను తెచ్చిన ఐటీ పిల్లలకు ఆయుధంగా మారిందన్నారు. మరోవైపు అమరావతి వెలవెల పోవటానికి కారణం జగన్ రివర్స్ పాలన అని అన్నారు. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కితీసుకెళ్లారన్నారు.. రాష్ట్రాన్ని కాపాడుకోవటం కోసం రా..కదలిరా.. కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇది మాకోసంకాదు. 5కోట్ల ప్రజల కోసం పిలుపునిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

**జగన్ ప్రభుత్వాన్ని బ్లాక్‌లిస్టులో పెట్టిన కాంట్రాక్టర్లు:**

దయాఫ్రంవాల్ ఎక్కడ ఉందో ఆ మంత్రికి తెలియదని, కాఫర్‌డ్యాం మధ్యలో నీళ్లు వదిలిపెడుతున్నారన్నారు. గైడ్‌బండ్ కుంగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయి ఉంటే ఈ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందిచేవాళ్లని అన్నారు.. ప్రాజెక్టుల్లోకాదు కనీసం కాలువల్లో పూడిక కూడ తీయలేక పోయారన్నారు. కాంట్రాక్టర్ పనిచేయక పోతే ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెడుతుందని, కానీ నేడు కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెడుతున్నారని తెలిపారు.

**చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేసే బాధ్యత మాది:**

చింతలపూడి ఎత్తిపోతలను పూర్తిచేస్తే 36వేల ఎకరాలకు నీళ్లు వచ్చేవని, రూ.4,900 కోట్లతో ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తే కృష్ణాజిల్లాల్లో నందిగామ, మైలవరం, నూజివీడు, జగ్గయ్యపేటలకు నీళ్లు తీసుకుపోవచ్చన్నారు.. రూ.3,400 కోట్లు ఖర్చుపెట్టామని, ఈ ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత మేం తీసుకుంటామన్నారు. సాగునీరు రావాలన్నా, రైతు జీవితం బాగుకావాలన్నా టిడిపి-జనసేన ప్రభుత్వం రావాలన్నారు.

**మన రాజధాని అమరావతి:**

అమరావతి రాజధానిని నిర్వీర్యంచేశారని, సాక్షాత్తూ ప్రధానమంత్రి మోదీ వచ్చి రాజధానికి ఫౌండేషన్ వేశారన్నారు.. ఎన్నికలకుముందు రాజధాని ఇక్కడే ఉంటుందని జగన్‌చెప్పారని, కానీ ఇపుడు నమ్మక ద్రోహం చేశారన్నారు.

రాజధానికి ఎక్కువ ఖర్చు, ముంపునకు గురి అవుతుంది.. అంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు.. రాజధానివస్తే మరో సైబరా బాద్ అయిఉండేదన్నారు. 5 యేళ్లు రాజధాని లేకుండా చేసిన సిఎం జగన్ అని పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలుచేసి వైజాగ్‌వెళ్లిపోతానంటే ఎక్కడికి వెళ్లటా నికి వీల్లేదని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు.. రూ.500కోట్ల ప్రజా ధనంతో రుషికొండకు బోడి గుండు కొట్టారని, మళ్లీ రాజధాని అమరావతిగానే ఉంటుందన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ.. కార్యక్రమంతో సూపర్‌సిక్స్‌ను తీసుకొస్తున్నామని తెలిపారు. డ్వాక్రాసంఘాలను టిడిపి పెట్టిందని, మహిళలకు అనేక పథకాలను అమలుచేయటం జరిగిందన్నారు. 'మహాలక్ష్మి'ద్వారా నెలకు రూ.1500 ఎంతమంది మహిళలు ఉంటే అందరికీ ఇచ్చే బాధ్యతమాదని, 'తల్లికివందనం' కింద పిల్లలందరికీ రూ.15వేలుచొప్పున ఇస్తామన్నారు. ఏడాదికి 3 సిలెండర్లు, ఆర్టీసీ బసుస్సుల్లో మహిళలు ఎక్కడికి పోవాలన్నా ఉచితరవాణా కల్పిస్తామన్నారు.. 5ఏళ్లల్లో ప్రభుత్వంలోగానీ, ప్రైవేటులోగానీ 20 లక్షల ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది.. అని అన్నారు. ఎక్కడ ఉంటే అక్కడే పనిచేసే విధంగా వర్క్‌ఫ్రం తీసుకొస్తామన్నారు. మీకు ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేలు ఇస్తామని, 'అన్నదాత' కింద రైతులకు రూ.20వేలు ఏడాదికి ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు.

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** పట్టుదలతో కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**మిథునం :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**సింహం :** రుణ బాధలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు

**కన్య :** కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆస్తి వివాదాలు తీరుతాయి.

**తుల :** విద్యార్థులు నూతన విద్యావకాశాలు పొందుతారు. ఆర్థికపరంగా బాగుంటుంది.

**వృశ్చికం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**ధనుస్సు :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. దైవదర్శనం.

**మకరం :** విలువైన, వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం :** చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. నూతన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:07/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 912647
2nd Prize Rs.7000/- 37621
3rd Prize Rs.3500/-
12428 14334 24482 29848 45566
76052 76061 79327 85280 95878
4th Prize Rs.200/-
1901 2036 4390 5441 6396 6856 8218
8231 9725 9778
5th Prize Rs.100/-
0174 1304 1817 2308 3028 3551 3806
5797 8121 8358
6th Prize Rs.50/-
0026 1859 3037 4600 6491 8224 9534
0037 1898 3112 4700 6498 8299 9718
0114 2033 3139 4818 6750 8594 9754
0365 2096 3170 4936 6757 8761 9793
0462 2263 3334 5247 6779 8787 9798
0497 2272 3553 5363 6947 8854 9827
0562 2418 3581 5614 7177 9171 9833
0618 2471 3951 5622 7500 9237 9860
0806 2591 3995 5967 7577 9277 9896
0860 2707 4000 5990 7644 9350 9920
0911 2720 4070 6053 7704 9362
0962 2775 4164 6155 7825 9385
1214 2795 4308 6366 8004 9421
1291 2960 4532 6394 8010 9507
1301 3033 4541 6404 8140 9522

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 123881
2nd Prize Rs.7000/- 57641
3rd Prize Rs.3500/-
00674 11959 30355 36493 37635
51866 68043 68451 73814 81585
4th Prize Rs.200/-
0394 0539 0970 3206 3331 6754 7542
7576 8001 9831
5th Prize Rs.100/-
1856 2261 2607 3571 3671 3905 4978
6162 6553 8429
6th Prize Rs.50/-
0146 0942 2421 3628 5171 7157 8765
0161 0999 2443 3636 5443 7361 8791
0249 1046 2498 3680 5586 7379 9066
0285 1047 2639 4271 5650 7529 9089
0461 1179 2737 4303 5659 7621 9258
0475 1200 2754 4337 6029 8065 9276
0493 1353 2951 4381 6051 8099 9346
0513 1608 3047 4402 6057 8128 9415
0537 1644 3132 4405 6253 8173 9528
0654 1668 3249 4505 6363 8265 9863
0685 1732 3296 4745 6554 8314
0701 1774 3298 4805 6579 8434
0773 1792 3504 4831 6638 8522
0802 2005 3514 4843 6706 8620
0926 2278 3601 4888 6953 8668

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:07/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 473571
2nd Prize Rs.7000/- 45852
3rd Prize Rs.3500/-
15451 20480 30043 38439 42297
52809 65465 69845 85639 95256
4th Prize Rs.200/-
1766 1792 2007 2390 3790 5157 5321
6665 7638 8353
5th Prize Rs.100/-
3480 3688 4005 4083 6266 7159 7793
9037 9372 9617
6th Prize Rs.50/-
0039 1243 3101 4580 6362 8406 9335
0086 1246 3202 4629 6495 8528 9375
0224 1370 3383 4641 6598 8597 9393
0281 1385 3605 4667 6605 8643 9399
0328 1445 3644 4758 7085 8743 9457
0380 1459 3745 4767 7423 8745 9745
0567 1526 3785 4928 7451 8809 9799
0883 1976 3912 5291 7684 8881 9832
0930 2246 3970 5708 7705 8964 9943
0944 2267 4094 5928 7764 9113 9990
0970 2719 4102 6205 7834 9127
1119 2779 4127 6225 8076 9142
1137 2865 4496 6242 8152 9241
1143 2874 4532 6279 8156 9296
1156 2997 4564 6300 8195 9312

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 537960
2nd Prize Rs.7000/- 33835
3rd Prize Rs.3500/-
13627 21144 30166 38023 49033
50973 73381 83664 86376 93856
4th Prize Rs.200/-
1886 5098 5808 6008 6009 6526 7161
7274 8357 8804
5th Prize Rs.100/-
0427 2763 3054 4622 4856 6167 6580
8447 8549 8947
6th Prize Rs.50/-
0107 1739 2765 4628 6207 7804 8944
0252 1771 2778 4689 6237 7855 8952
0334 1791 2868 4699 6313 7933 8989
0354 1796 2903 4853 6420 8042 9230
0366 2037 2952 5041 6504 8153 9258
0419 2234 3064 5094 6518 8183 9285
0667 2281 3171 5393 6647 8189 9308
0832 2295 3448 5403 6899 8388 9458
1110 2335 3606 5535 7120 8394 9701
1118 2338 3678 5670 7160 8502 9802
1128 2347 3891 5708 7232 8711
1380 2378 3960 5753 7243 8800
1389 2469 4019 5936 7553 8806
1556 2565 4161 6084 7603 8819
1706 2687 4435 6114 7613 8861

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:07/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 213173
2nd Prize Rs.7000/- 18161
3rd Prize Rs.3500/-
05661 08919 20735 32668 41570
43296 55591 63522 67284 94501
4th Prize Rs.200/-
0010 0535 1541 1709 3391 3979 4162
7958 9096 9823
5th Prize Rs.100/-
0100 0623 2192 2474 4193 4562 6618
7479 7686 9913
6th Prize Rs.50/-
0009 1763 3355 5437 6401 7639 9062
0131 1784 3590 5522 6409 7668 9198
0188 1821 3750 5606 6480 7895 9269
0513 1956 3782 5649 6517 7913 9273
0600 2027 3911 5733 6538 7919 9312
0621 2031 4091 5859 6591 7995 9358
0812 2077 4279 5894 6651 8019 9608
0958 2728 4369 5988 6657 8042 9691
1020 2741 4376 5992 6667 8303 9866
1049 2799 4991 6031 6692 8363 9968
1158 3073 5025 6181 6736 8518
1355 3152 5054 6264 6748 8563
1556 3160 5091 6329 6963 8771
1734 3184 5178 6335 7082 8787
1760 3327 5277 6393 7216 8906

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 768339
2nd Prize Rs.7000/- 34136
3rd Prize Rs.3500/-
14937 26485 38994 43652 48962
51658 59572 71934 91916 96890
4th Prize Rs.200/-
0250 6646 6761 6939 8169 8734 9157
9404 9650 9788
5th Prize Rs.100/-
1955 2290 2751 4093 4784 4802 6103
6200 7783 9721
6th Prize Rs.50/-
0272 1139 2167 3565 5225 6732 9285
0301 1156 2356 3575 5341 6916 9355
0391 1256 2357 3587 5578 7047 9412
0392 1274 2485 3596 5630 7065 9413
0412 1280 2577 3632 5702 7135 9440
0458 1357 2601 3911 5745 7504 9494
0461 1618 2733 4025 6024 7930 9779
0475 1679 2884 4337 6028 8150 9855
0483 1823 3008 4381 6283 8224 9869
0540 1936 3078 4383 6331 8289 9885
0628 1953 3093 4517 6363 8560
0824 1972 3230 4605 6419 8567
0830 2018 3235 4616 6559 8579
0864 2023 3304 5175 6580 8877
1133 2138 3477 5217 6653 9218

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:07/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 329136
2nd Prize Rs.7000/- 74152
3rd Prize Rs.3500/-
24316 27848 30322 32789 36969
38953 45469 63471 87354 93706
4th Prize Rs.200/-
0138 0513 0806 2967 3017 3106 3953
4568 5613 8501
5th Prize Rs.100/-
1462 2130 2465 3242 4528 6404 6806
7291 7323 7654
6th Prize Rs.50/-
0074 1885 3695 5232 6158 7843 8919
0136 1887 3847 5393 6192 7936 9128
0508 2167 3976 5443 6255 8083 9230
0528 2254 4123 5498 6300 8144 9396
0595 2419 4137 5545 6342 8306 9652
0826 2466 4196 5744 6464 8354 9669
1157 2504 4219 5792 6493 8577 9757
1274 2557 4222 5852 6556 8599 9765
1345 2681 4255 5877 6861 8615 9912
1402 2709 4631 5897 7056 8707 9983
1405 2835 4662 5930 7367 8737
1620 3166 4775 5943 7539 8771
1647 3316 4933 6029 7628 8788
1697 3322 4999 6065 7645 8806
1859 3613 5210 6151 7691 8819

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 843187
2nd Prize Rs.7000/- 17220
3rd Prize Rs.3500/-
04599 13775 17611 30768 64972
74658 79715 82073 89152 90347
4th Prize Rs.200/-
0809 3389 5024 6489 7387 7555 7992
8319 8465 9699
5th Prize Rs.100/-
0172 0824 1360 1774 2928 3922 4566
6115 6621 7715
6th Prize Rs.50/-
0088 1967 3743 4898 6168 7393 8992
0119 2039 3745 5007 6335 7400 9018
0644 2196 3886 5044 6483 7463 9091
0717 2242 3966 5165 6521 7508 9239
0842 2297 4133 5243 6541 7767 9361
0900 2360 4162 5268 6579 7991 9572
1063 2605 4242 5382 6634 8199 9788
1236 2667 4246 5565 6827 8208 9860
1349 2774 4274 5572 6845 8273 9863
1385 3080 4297 5595 6951 8467 9922
1615 3135 4409 5811 7052 8605
1799 3173 4438 5818 7191 8737
1805 3204 4669 5998 7248 8863
1844 3705 4740 6004 7301 8940
1893 3740 4775 6096 7375 8984

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:07/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 658792
2nd Prize Rs.7000/- 54244
3rd Prize Rs.3500/-
22900 33939 56694 85865 86640
89218 93227 93254 95581 96286
4th Prize Rs.200/-
0085 0625 1644 2129 2611 3958 4824
6588 7418 9324
5th Prize Rs.100/-
0353 0458 1187 1235 4062 5909 6145
6492 8567 9431
6th Prize Rs.50/-
0014 1166 2764 4127 4751 6701 8577
0203 1190 2777 4153 5038 7010 8591
0334 1342 2956 4199 5057 7195 8794
0364 1345 3051 4241 5113 7257 9052
0379 1346 3262 4257 5398 7297 9064
0397 1411 3359 4320 5421 7441 9433
0454 1688 3530 4361 5444 7516 9580
0516 1715 3614 4367 5501 7682 9800
0553 1740 3827 4409 5641 7730 9827
0663 2109 3848 4624 5645 8111 9928
0982 2122 3876 4625 5681 8192
1003 2189 3904 4684 5841 8251
1019 2288 3951 4722 5847 8420
1082 2300 3976 4734 5900 8431
1140 2498 4107 4742 6065 8445

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 752177
2nd Prize Rs.7000/- 32900
3rd Prize Rs.3500/-
03533 07240 26035 32169 33325
56303 64566 67146 91412 97047
4th Prize Rs.200/-
1382 1607 2541 3163 3546 4449 6041
8085 8668 8733
5th Prize Rs.100/-
0799 0835 3256 4478 5203 5564 6731
8882 9174 9328
6th Prize Rs.50/-
0078 1306 3575 5033 6459 7579 8909
0154 1574 3591 5164 6573 7613 9063
0167 1596 3593 5306 6703 7639 9318
0251 1795 3760 5353 6821 7910 9371
0312 1824 3879 5464 6864 8127 9399
0475 1881 3882 5498 6944 8133 9606
0507 1908 3973 5557 6966 8189 9649
0519 2069 4168 5686 6979 8301 9709
0594 2190 4238 5738 7070 8303 9827
0816 2519 4339 5928 7078 8389 9857
0884 2860 4479 5958 7286 8480
1060 3019 4554 6140 7295 8499
1205 3051 4638 6182 7321 8591
1226 3077 4646 6393 7497 8614
1243 3327 4899 6447 7522 8763

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:07/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 169613
2nd Prize Rs.7000/- 71642
3rd Prize Rs.3500/-
14487 14968 25893 36924 47849
58628 69128 71311 82562 93526
4th Prize Rs.200/-
3139 5040 5104 5622 6018 6759 6950
7176 9197 9820
5th Prize Rs.100/-
0353 0568 1548 2769 4137 5580 6159
6792 8325 8842
6th Prize Rs.50/-
0029 1363 3024 4585 5699 7474 8840
0140 1634 3254 4616 5833 7551 8926
0218 1661 3409 4705 5942 7612 8947
0359 1728 3646 4922 5950 7617 9289
0720 2017 3656 5039 6248 7714 9399
0756 2109 3697 5089 6398 7734 9404
0815 2158 3860 5216 6479 7787 9627
1015 2250 4135 5259 6620 8026 9715
1024 2433 4213 5260 6897 8052 9716
1055 2471 4244 5294 7102 8226 9973
1155 2514 4282 5407 7120 8243
1179 2515 4372 5411 7150 8406
1187 2784 4383 5478 7317 8427
1278 2982 4472 5500 7433 8435
1332 3009 4562 5664 7453 8629

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 824165
2nd Prize Rs.7000/- 35961
3rd Prize Rs.3500/-
13471 24391 35549 46782 57463
68668 79605 79811 81414 92930
4th Prize Rs.200/-
0598 1756 1980 4177 4273 4947 5330
5690 8036 8916
5th Prize Rs.100/-
0434 0456 1722 2937 5894 6082 6308
7629 8502 8516
6th Prize Rs.50/-
0060 1666 2982 4597 6184 7592 8571
0171 1745 3037 4708 6237 7667 8674
0194 1751 3181 4772 6275 7685 8981
0325 1976 3267 4886 6302 7686 9070
0335 2078 3590 4955 6426 7687 9120
0396 2351 3683 5035 6500 7741 9308
0405 2358 3806 5195 6642 7743 9489
0467 2363 3875 5242 6873 7780 9712
0547 2414 3997 5453 6977 7887 9713
0730 2551 4096 5507 7006 8100 9765
0772 2610 4194 5520 7011 8212
0806 2622 4255 5633 7112 8260
1003 2628 4462 5844 7375 8286
1057 2669 4581 5849 7402 8301
1178 2924 4582 6103 7541 8495

# దేశానికే తలమానికం అంబేద్కర్ విగ్రహం

**19న అంబేద్కర్ స్మృతివనాన్ని ప్రారంభించనున్న సిఎం**

**దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాల విశాల ప్రాంగణంలో నిర్మాణం**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్**



ఆదివారం మీడియాతో విక్టర్ ప్రసాద్

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దేశంలోనే అతి ఎత్తైన 125 అడుగుల డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికి తలమానికంగా నిలవనున్నదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, విజయవాడలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.400 కోట్లతో స్వరాజ్యమైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని బడుగు, బలహీన వర్గాలవారు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన ఆకాంక్షించారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ స్కైలైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారన్నారు. గత ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం నిర్మాణం విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. ప్రపంచమేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఇందులో భాగంగా రేపటినుంచి ఈనెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

# కులగణాంకాలపై కమిటీ నివేదికను వెల్లడించాలి

**లెక్కలు తేలితేనే బిసి కులాలకు సంపూర్ణ మేలు**

**ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి**



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు, బిసి నేతలు

**అమరావతి, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** కులాల వారీగా లెక్కలు తేలితే జనాభా ప్రాతిపదికన బిసి కులాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, నిధులు, పదవులు, రిజర్వేషన్ల ప్రకారం దక్కకపోవటానికి కారణంగా కుల గణన లెక్కలు లేకపోవటమేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆరోపించారు. ఆదివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా వెనుకబడిన కులాలవారు చేతివృత్తులు చేసుకుంటూ జీవనాన్నికొనసాగిస్తున్న వారి జీవన స్థితిగతులను తెలుసుకోవటానికి బ్రిటీష్ ప్రభుత్వం 1871 నుంచి జనాభా ఆయా కులాల గణాంకాలను 1931 లెక్కించినట్టు చరిత్ర చెప్పిందన్నారు. కానీ 1941 నుంచి 2011 వరకు కులాల వారీగా జనాభా లెక్కలు తీయటం లేదని పేర్కొన్నారు. జనాభా లెక్కలుకులాల వారీగా లేకపోవటంతో రాజకీయ రంగంలోకూడ వీరి పాత్ర నామమాత్రమే అయ్యిందన్నారు. అయితే మండల్ కమిషన్ నివేదిక ఇప్పటికీ ఆధారమే అని పేర్కొన్నారు. 2021లో జనాభా లెక్కల్లో కులగణన చేసామన్న భాజపా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంత వరకూ కార్యరూపం దాల్చలేదన్నారు. ఓబిసి ఓటుతో ఎంపిలుగా ఎన్నికైన తర్వాత వారు చేసిన వాగ్దానాన్ని పార్లమెంట్‌లో ఆమోదించేటట్లు చేయటంలో విఫయత్నం చెందుతున్నారని కేసన దుయ్యబట్టారు. దీని ఫలితంగా ఓబిసిలకు దామాషా ప్రకారం రావల్సిన ఎంపి, ఎమ్మెల్యే సీట్లు కోల్పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. కాగా ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని గత ఏడాదిలోని బీహార్ సిఎం నితిష్‌కుమార్ రాష్ట్రస్థాయిలో కులగణాంకాలు లెక్కించటం, కమిషన్‌ను నియమించటం, నాలుగు నెలల వ్యవధిలోనే తన నివేదికను సమర్పించటం, దీని ప్రకారం 63శాతానికి పైగా బిసిలు ఉన్నారని తెలుస్తోందన్నారు.ఈ విషయంలో బీహార్‌ను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా ఎపి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్రంలో బిసి కులగణన కార్యాచరణ బాధ్యతను మంత్రి సిహెచ్ వేణుగోపాల కృష్ణకు గత ఏడాదిలో అప్పగించారని, అయితే ఇప్పటివరకు ఆ దిశగా ప్రక్రియ మొదలు కాకపోవటం శోచనీయమని వ్యాఖ్యానించారు. మన రాష్ట్రం కంటే బీహార్ రెండునెలలు ఆలస్యంగా ఈ ప్రక్రియను ప్రారంభించి తన నివేదికను ఇటీవలే ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే కులగణన ఎపిలో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉందన్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో కులగణనపై నియమించబడ్డ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బీహార్ మాదిరిగా ఎపిలో కూడ కులగణన పూర్తిచేస్తే అది చరిత్రలో నిలిచిపోతుందని, ఆ దిశగా ప్రభుత్వం ముందడుగు వేయాలని కేసన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బిసి నాయకులు ధూళిపూడి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా బిసిసంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా, జిల్లా ప్రధానకార్యదర్శి దర్శిమేకా వెంకటేశ్వరరావు, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం యువత వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజకిరణ్, ఎన్టీఆర్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వై.పుల్లారావు, కంభంపాటి మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విధులకు హాజరు కావాలి

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్**

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లాలోని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ రాజపత్రం (జీవోఆర్టీ నెంబర్ 2 మహిళా, శిశు సంక్షేమశాఖ,)ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ జనవరి 8తేదీన అందరూ తమ తమ అంగన్వాడీ సెంటర్లో విధులకు హాజరు కావలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విధించిన గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.విధులకు హాజరు కాని వారిపై చట్టపరిధిలో కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

## డికెటి పట్టాదారులకూ నష్ట పరిహారం ఇవ్వాల్సిందే : హైకోర్టు

డీకేటీ పట్టా భూములు సాగు చేసుకుంటున్న రైతులు కూడా నష్ట పరిహారానికి అర్హులేనని హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం చేసే భూ సేకరణలో ప్రైవేటు భూ యజమానులకు ఇచ్చినట్లుగానే డీకేటీ పట్టాదారులకూ ప్రయోజనాలు కల్పించాలని స్పష్టం చేసింది. అలాగే కోఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ స్కీమ్(సీజేఎఫ్ఎస్) కింద భూములు పొందినవారికీ ఈ హక్కులు ఉంటాయని పేర్కొంది. షరతులతో వీరి హక్కులను కాదనలేమని తెలిపింది.

## వ్యక్తి దారుణ హత్య!

**తుగ్గలి,జనవరి 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ రైల్వేస్టేషన్ పాత ఎంట్రన్స్ వద్ద పూజారి రాము(57)అనే వ్యక్తి శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు పూజారి లెనిన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికా ర్జున్ తెలిపారు. హత్యకు గురైన వ్యక్తికి పెళ్లికా లేదని,అతడు గత 20సం॥ల నుండి మతిస్థిమితం సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేవాడని అతడు ఇంటర్ పూర్తి చేసి కర్నూలు జిల్లా రాడి కల్(ఆర్ఎస్‌యు) స్టూడెంట్ యూనియన్ ప్రెసి డెంట్‌గా పని చేశాడని,అలాగే కర్నూలు జిల్లా నల్లమల్ల భువనాజీ దళంలో దళ కమాండర్‌గా పని చేస్తూ 1991లో అప్పటి కర్నూలుజిల్లా ఎస్పీ ఎదుట సరెండరై జనజీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ జీవనం గడిపేవాడని అయితే గత 20సం॥లుగా అతనికి మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో గ్రామంలోనే తిరుగుతూ ఆకలి వేసినప్పుడు వరుసకు తమ్ముడైన పూజారి రామాంజనేయులు ఇంట్లో భోజనం చేసేవాడని అలాగే తనకు నచ్చిన వారి వద్ద ఏవైనా ఆహార పదార్థాలు అడిగి తీసుకుని తినేవాడని రాత్రి వేళలో ఎక్కడబడితే అక్కడ నిద్రించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శనివారం తన సొంత పనిపై పత్తికొండలో ఉండగా తన తమ్ముడి వరుసైన పూజారి రామాంజనేయులు రాత్రి వేళలో ఫోన్ చేసి పూజారి రామును పెండేకల్లు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో తిరుగుతుండగా చూశానని రాత్రి 9గంటల సమయంలో పాత ఎంట్రన్స్ ముందు బాగాన వేపచెట్టు కింద పడుకుని ఉండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయితో కొట్టి చంపారని తన అన్నను బండరాయితో కొట్టి చంపిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఖచ్చితత్వంతో సమగ్ర భూసర్వే సమాచారాన్ని పొందుపరచండి

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు**



జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమం కింద నిర్వహించిన సమగ్ర భూసర్వే సమాచారాన్ని కచ్చితత్వంతో కంప్యూటరీకరించి, భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ (భూరీసర్వే)కార్యాలయాన్ని జిల్లాకలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భూములను రీసర్వే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూములను రీసర్వే నిర్వహించేందుకురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీ భూమి-మాహామీ కార్యక్రమం కింద వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూసర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు మొదటిదశలో 14 గ్రామాల్లో రెండో దశలో 15 గ్రామాలు, మూడో దశలో 100 గ్రామాల్లో మొత్తం 129 గ్రామాల్లో భూహక్కు-భూరక్ష ద్వారా రీసర్వే ప్రక్రియను పూర్తిచేయడం జరిగిందన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల భూముల కు సంబంధించి కచ్చితమైన సమాచారంతో కూడినడేటాను కంప్యూటరీకరించి, భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, సర్వే, పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖలు సంయుక్త భాగస్వామ్యంతో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో సర్వే సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు, స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూహక్కు కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. భావితరాలకు భూ వివాదాలు లేని ఆస్తి హక్కును పారదర్శకంగా అందించేందుకు ప్రవేశపెట్టిన సమగ్ర భూసర్వేకు సంబంధించినసమాచారాన్ని సమర్ధవంతంగా ప్రాసెస్‌చేసి,జవాబుదారీతనంతో ఉండేలా చూడాలన్నారు.కార్యక్రమంలో జిల్లా సర్వేభూరికార్డుల అధికారి కె శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

# చదువులు విజ్ఞానాన్ని, క్రీడలు మనసికోల్లాసాన్ని కలిగిస్తాయి

**మాజీ శాసనసభ్యులు**

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** చదువులు విజ్ఞానాన్ని అందిస్తాయని ,క్రీడలు మానసికొల్లాసంతోపాటు దేహదారుఢ్యాన్ని అందిస్తాయని మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్‌డికెనగర్ లోని విక్రమ్ టెన్నిస్ అకాడమి సారథ్యంలో సీనియర్లకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్‌కు ఆదివారం శాసనసభ్యులు, స్కిట్ మాజీ చైర్మెన్ వంజవాకం గురుదశరధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు అకాడమి చైర్మెన్ డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిదులుగా విచ్చేసిన శాసన సభ్యుడు ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ నేడు విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. నేడు సమాజంలో క్రీడల పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ప్రభుత్వాలు కూడా క్రీడాకారులకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ధార్మికంగానే కాకుండా క్రీడాకారులు, కళాకారులకు పెట్టింది పేరుగా ఉందన్నారు.శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు నాడు క్రీడాకారులను ప్రోత్సహించుటకు ఇక్కడ రిపబ్లిక్ క్లబ్ పేరుతో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సహించారన్నారు. ప్రత్యేకంగా స్థలాన్ని అందించారన్నారు. ఇక్కడ టన్నిస్‌ను మొదట సిద్దులు గారి చలమయ్య, డాక్టర్ వెంకట రామన్, డాక్టర్ చలమయ్యలు ఎంతో ప్రోత్సహించారన్నారు. తరువాత తరం ఇక్కడ సుమారు 35 సంవత్సరాల పాటు టెన్నిస్ పోటీలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారన్నారు. ఇటీవల కాలంలో డాక్టర్ చంద్రశేఖర్ శ్రీకాళహస్తిలో విక్రమ్ టన్నిస్ అకాడమిని ఏర్పాటు చేసి చక్కగా కోర్టులు ఏర్పాటు చేసి యువతను, సీనియర్లను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి సీనియర్ల పోటీలను నిర్వహించటం శ్రీకాళహస్తికి పేరు తెచ్చిపెడుతుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు క్రీడాకారులు అతిథులు

**సీనియర్లకు అవకాశం: మునిరామయ్య:** శ్రీకాళహస్తిలో టెన్నిస్ క్రీడాకారులను ప్రోత్సహించుటకు టెన్నిస్ అకాడమిని ఏర్పాటు చేయటమే కాకుండా డాక్టర్ చంద్రశేఖర్ ఈ ఏడాది సీనియర్లకు జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించటం ఆయనలోని సీనియర్లపై గుర్తింపుకు నిదర్శనం అని మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య అన్నారు. ఆయన గతంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చారు.ఈ ఏడాది సీనియర్లకు అవకాశం కల్పించగా సుమారు 300 మంది పాల్గొనటం గమనించదగ్గ విషయం అన్నారు.పోటీలను ఏర్పాటు చేయటమే కాకుండా వచ్చిన వారికి బస సదుపాయం, భోజన సదుపాయాలు కల్పించటం ఆయనలోని క్రీడల పట్ల ఆసక్తి నిదర్శనం అన్నారు.ఇక్కడ సీనియర్లను గమనిస్తుంటే తమ పసితనంలోని పట్టుదల కనబడుతుందన్నారు. తాము జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో కనీసం సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడేవారమని నేడు విక్రమ్ టెన్నిస్ అకాడమి ఏర్పాటు చేసి చక్కటి సదుపాయాలు కల్పించటం అభినందనీయం అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఎప్పుడూ తన సహాయ సహకారాలుంటాయని మునిరామయ్య అన్నారు. ఈ సమావేశంలో స్కిట్ మాజీ చైర్మెన్ వంజవాకం గురుదశరధన్, రిటైర్డ్ జడ్జి వై రామకృష్ణ,ఎస్‌విఆర్ ప్రసాద్,చంద్ర, సత్రవాడ ప్రవీణ్, ధనంజయులు, చంద్రరాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## సామాన్యభక్తులకు శాశ్వత క్యూలైన్లు

**రూ.14.47కోట్లతో ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ వరకు నిర్మాణం**






**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రతిరోజూ సరాసరి లక్షమంది వరకు భక్తులు ఏడుకొండలపైకి చేరుకుంటున్నారు. వారాంతం శుక్ర,శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ మరింతగా పెరుగుతుంది. ప్రత్యేక పర్వదినాలు, వరుససెలవులతో తిరుమలకొండ భక్తజనసంద్రంగా మారుతుంది. 40వేల మంది భక్తులు దాటితేనే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల క్యూలైన్లు కిలోమీటర్లు వరకు విస్తరిస్తాయి. అలాంటిది తిరుమలకు దేశవిదేశాల నుండి వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతుండటంతో సామాన్యభక్తులకు మరింతగా సౌకర్యాలు కల్పించడంలోనూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి, అధికారులు కొన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఇప్పటికే నారాయణగిరి ఉద్యానవనాల్లో శాశ్వతంగా అధునాతన అదనపు క్యూలైన్లు ఏర్పాటుచేశారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో దాదాపు 1.50లక్షలమందికిపైగా భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఈ రోజుల్లో తిరుమలలో ఔటర్‌రింగురోడ్డుపై శ్రీవారిపాదాలు వెళ్ళే మార్గం, పాపవినాశనం రోడ్డులోని గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు కూడా వెలుపల కిలోమీటర్లు దూరం చాంతాండంత క్యూలైన్లు చేరుతాయి. ఈ సమయంలో సామాన్యభక్తులు చలికి వణుకుతూ ఎండకు ,వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తోంది.ఈ నేపథ్యంలో సామాన్యభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ఔటర్‌రింగురోడ్డులో గోగర్భమ్‌డ్యామ్ కూడలి వరకు 14.47కోట్ల రూపాయల వ్యయంతో శాశ్వత క్యూలైన్లు నిర్మించేందుకు సిద్ధమైంది. ఇందుకు గత పాలకమండలి సమావేశంలో తీర్మానం చేశారు. ఈ పనులు మొదలైతే తిరుమలలో ఔటర్‌రింగురోడ్డు ప్రాంతంలోనూ భక్తులకు ఇబ్బంది లేకుండా శాశ్వత క్యూలైన్లు ఏర్పాటుకానున్నాయి. దీనివల్ల చిన్నపిల్లలతో వచ్చే తల్లిదండ్రులు, వికలాంగులు, వృద్ధులు భక్తులు అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉండదు.

రానున్న వేసవిసెలవులకల్లా ఈ అదనపు శాశ్వత క్యూలైన్లు నిర్మించి, భక్తులకు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ సరఫరా చేసేందుకు అన్ని సౌకర్యాలు కలగనున్నాయి. సాధారణ రోజుల్లోనే 70వేలమందిపైగా భక్తులు శ్రీవారిని దర్శించుకుంటుండగా ,వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షమంది వరకు భక్తులు స్వామివారిని కళ్ళారా వీక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం కల్పించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు కార్యాచరణతో సేవలందిస్తున్నారు.





## ప్రజలు సంతోషంగా ఉండాలి: సినీప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలుకలగాలని,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీప్రముఖులు డ్యాన్స్ మాస్టర్ ప్రభుదేవా, సినీనటి సురేఖవాణి, సుందరం మాస్టర్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనిఆకాంక్షించారు. ఆదివారం ఉదయం వీరంతా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, డైరీలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలకు మంచి జరగాలని,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, ఆదాయపుపన్నుశాఖ చీప్ కమిషనర్ నరసింహాచారి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా వీరు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు: 25వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 7ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సుమారు పాతివేలకు పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అయితే ఆలయ ఇన్‌చార్జి అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 21 జరిగాయి. అర్చనలు 124,గోపూజలకు 18మంది దీపారాధన 49, హోమాలు 1జరిగినట్లు అధికారులు వివరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జన సందడి

ఎఇఒ ధనపాల్ ఎవ్వరైనా సరే స్వామి దర్శనానికి ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేయాలని కట్టడి చేస్తున్నారు. దాంతో దళారులు కూడా తాము పిలుచుకొని వచ్చే వారికి టిక్కెట్లు కొనుగోలు చేయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 3392 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగువేల ఐదువందలమంది జరిపించు కున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. 124 మంది

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేలసంఖ్యలో భక్తులు వస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టా రాజ్యంగా మారింది.

# టిడిపి, జనసేన ప్రభుత్వం తథ్యం: స్వర్ణయుగంకోసం రా.. కదలిరా..: చంద్రబాబు

**ప్రభాతవార్త : ఏలూరు, పశ్చిమ (ఆచంట):** తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రాష్ట్రంలో రావటం తథ్యమని ఆ స్వర్ణయుగంకోసం ప్రతి ఒక్కరు కదిలి రావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆనాడు ఎన్.టి.ఆర్. ఇచ్చిన పిలుపు మళ్ళీ రాష్ట్ర భవిష్యత్తుకోసం అవసరమైందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఆదివారం సాయింత్రం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పార్టీశ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలపాలన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త రాబోయే తొంబై రోజులు కష్టపడి పనిచేయాలని ప్రతి ఒక్కరి గుండె కదిలించే పరిస్థితి రావాలన్నారు. జగన్‌కు భయపడి ఇంట్లో పడుకుంటే రాతియుగంలోకి వెళ్ళిపోతామని రాబోయే రోజులు మరింత అంధకారం కాగలవన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా రాష్ట్రాన్ని కాపాడుకోవల్సిన సమయం ఇదే అన్నారు. 2019 లో పోలవరానికి గ్రహణం పట్టిందని తాను పోలవరాన్ని సోమవారంగా మార్చుకుని 72 శాతం పూర్తిచేస్తే జగన్ వచ్చి విధ్వంసం చేసారన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపాడన్నారు. గ్రహణం పోవాలంటే జగన్ పోవాలని పిలుపునిచ్చారు. జగన్‌వి పూర్తిగా ఊసరవెల్లి రాజకీయాలని విమర్శించారు. తమ్ముళ్ళు జగనన్న బాణం ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తూ బాణం తిరిగి జగన్‌పైనే దూసుకుపోతోందన్నారు. రాష్ట్రంలో రైతులు పరిస్థితి దీనంగా వుందని, ఆక్వా నడుము విరిగిందన్నారు. ధాన్యానికి సంచులు ఇవ్వలేక నీళ్ళు కాలువల్లో వున్నా క్రాప్ హాలీడే విధించే దుస్థితిలో రాష్ట్రం వుందన్నారు. జిల్లా ఎమ్మెల్యేలపై మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై ఆయన ధ్వజమెత్తారు. తణుకు ఎమ్మెల్యే ఓ ఎర్రిపప్పని వ్యంగ్యంగా అన్నారు. తెలుగుదేశం నాయకులు తోట సీతారామలక్ష్మీ, పితాని సత్యనారాయణ,మాగంటి బాబు, పొత్తూరి రామరాజు, కొవ్వలి రామమోహన్ నాయుడు,నిమ్మలరామానాయుడు,ఆరుమల్లి రాధాకృష్ణ, దండు శివరామరాజు , కె.ఎస్. జవహర్, పీతల సుజాత తదితర మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఆదివారం ఆచంట సభలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

వార్త

అందరిలోనూ మంచినే చూడడం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# పెరుగుతున్న రాజకీయ అనిశ్చితి!


సరిహద్దుల్లో ఉన్న దేశాల్లో రాజకీయ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరాతీయడం,ఆపై శత్రుభయం లేకుండా దేశంలో భద్రతాచర్యలుఅమలు చేయడం ప్రపంచదేశాల్లో పరిపాటి. అందులోనూ ఉగ్రవాదం, అలజడి,అశాంతి ఉన్న దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయంటే ప్రపంచంలోని అన్నిదేశాల్లోను ఆసక్తి పెరుగుతుంది. ఈసారి అయినా రాజకీయ అనిశ్చితిలేని ప్రభుత్వం ఏర్పాటైతే తమతో స్నేహసంబంధాలు, దౌత్య బంధాలు ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాల్లో నడుస్తున్న చర్చగా మారింది. ప్రత్యేకించి పాకిస్థాన్‌లో ఎన్నికలు జరుగుతున్నాయంటే భారత్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉంటుంది. ఆదేశ రాజకీయాల్లో జోక్యం లేనప్పటికీ ఆదేశంలో ఏర్పడే కొత్తప్రభుత్వం విధివిధానాల పైనే అందరి ఆసక్తి ఉంటుంది. కానీ ఇప్పుడు పొరుగు దేశం పాకిస్థాన్ పరిస్థితి చూస్తుంటే సొంత పార్టీల్లోనే ఎన్నికలు వాయిదాపడటం మంచిదని వినిపిస్తోంది. అంతేకాకుండా ఏకంగా చట్టసభ సెనేట్‌లో తీర్మానం ప్రవేశపెట్టి మెజార్టీ మద్దతు కూడగట్టడం విశేషం.అయితే ఎన్నికలు వాయిదాకు వారు చూపించిన ప్రత్యేకకారణాలు చూస్తే అందరూ మరింత విస్తుపోయేలా ఉంది. చలిపులి పెరిగిం దని,జనవరి,ఫిబ్రవరి మాసాల్లో చలి విపరీతంగా ఉంటుం దని, అందువల్ల తమ ఓటుబ్యాంకుకు గండి ఏర్పడుతు న్నందున ఎన్నికలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘా న్ని కోరుతూ తీర్మానించారు. దేశంలోని ప్రస్తుత వాతావరణంలో మాజీలపై ఎన్నికల బహిష్కరణల వేటుపడుతున్నా ఎన్నికలు మాత్రం ఫిబ్రవరి 8వ తేదీనే నిర్వహించాలని ఆపద్ధర్మ ప్రధాని అన్వరుల్‌హక్ కాకర్ నిర్ణయించారు. ఇక తీర్మానం పరంగాచూస్తే సెనేటర్ దిలావర్‌ఖాన్ ప్రవేశపె డితే మెజార్టీ ప్రజాప్రతినిధులు ఈ తీర్మానానికి ఓటువేసారు. అన్ని పార్టీల నుంచి కూడా ఈ సెనేటర్ తీర్మానానికి మద్దతు లభించింది. ఖైబర్ ఫఖ్తూన్‌క్వా, బెలూచిస్తాన్, ఇతర ఆఫ్ఘన్ సరిహద్దుతోపాటు పశ్చిమాన ఉన్న ఇరాన్, ఈశాన్యంలో చైనా దేశాల సరిహద్దులున్నాయి. ఈప్రాంతాల్లో కూడా శీతల వాతావరణం భయానకంగా ఉంటుందని అందువల్ల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు సైతం రావడం కష్టంగా ఉంటుందని వాయిదావేయాలన్న డిమాండ్ ఇప్పుడు విచిత్రంగానే కనిపిస్తున్నా వారి వాదనల్లో కొంత వాస్తవం కూడా లేకపోలేదు. ఈప్రాంతాల్లో నెలకొంటున్న చలి వాతావరణం తమ పార్టీకిఎన్నికల్లో తీవ్ర అడ్డంకి అవుతుందన్నదే వారి వాదన. సాధారణంగా ఒకమోస్తరు వాతావరణ పరిస్థితులు ఉన్న పాకిస్థాన్ ప్రాంతాలకంటే చలి ఎక్కువ ఉన్న వాతావరణాల్లో ఓటర్లు గతంనుంచి కూడా ఓటుహక్కు తక్కువే.వీటికితోడు ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న హింసాత్మకచర్యలు రాజకీయనేతల భద్రతను సవాల్ చేస్తున్నాయి.అక్కడ పార్టీల్లో ముఖ్యంగా జెయుఐ చీఫ్ ఫజ్లుర్ రెహమాన్, మాజీ ప్రజాప్రతినిధి మిహిసిన్ దావర్ వంటివారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ఇదేపరిస్థితి ఎన్నికల సందర్భంలో కూడా ఎదురైతే భద్రత తగ్గుతుందన్న వాదన కూడా తలెత్తుతోంది. దీనికితోడు ఇటీవలే పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాలశాఖ కొందరు ప్రముఖ రాజకీయ నేతలకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడాచేసింది. వీటన్నింటి దృష్ట్యాచూస్తేఎన్నికలు వాయిదా వేయాలని కోరడం సహజమేననిపిస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్నరాజకీయ అనిశ్చితిని పైకి కనిపించనీయ కుండా కేవలం చలినిసాకుగా చూపించిఎన్నికలు వాయిదా వేయాలనికోరడమే అన్నిపార్టీలను సంభ్రమాశ్చ ర్యాలకు గురిచేస్తోంది. ప్రచారానికి వ్యవధి తక్కువగా ఉందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనిశ్చితి ఎక్కువగా ఉందని, అన్నింటి కంటే దేశపౌరులు, రాజకీయనేతల భద్రత ప్రశ్నార్థకంగా మారుతున్నందున స్వేచ్ఛగా ఓటు వేసుకునే పౌరులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని చెపుతూ తీర్మానాన్ని మెజార్టీ సభ్యులు ఆమోదించారు. అయితే ఈతీర్మానం చేసినా ఎన్నికలు వాయిదా వేయలేమని, చట్టసభల్లో కాకుండా కేవలం పాకిస్థాన్‌అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలిస్తేనే ఎన్నికలు వాయిదా సాధ్యం అవుతుందని పాక్ ఎన్నికల సంఘం తెగేసిచెప్పింది. ఎందుకంటే పాక్‌లో సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని పాకిస్థాన్ సర్వోన్నత న్యాయస్థానమే ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల ప్రణాళికను కూడా నివేదించాలని ఆదేశించడం తోనే ఆదేశ ఎన్నికల సంఘంపార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేసింది. వాస్తవానికి ఆదేశంలో ఈనెల 3వ తేదీనాటికే నామినేషన్ల దాఖలుకు గడువు తీరిపోయింది. అప్పీళ్లు తుదిజాబితాలు వంటివాటిని 11వ తేదీవరకూ అనుమతిస్తారు.12వ తేదీలోపు విత్‌డ్రాచేసు కునే అవకాశం లభిస్తుంది.అన్ని ముగిసిన తర్వాత 13వ తేదీనుంచి ఫిబ్రవరి ఐదవ తేదీవరకూ ఎన్నికలపార్టీలు ప్రచారాలు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రచారానికి గడువు తక్కువ ఉండటంవల్లనే ఇప్పుడు చలిపులిని సాకుగా చూపించి ఎన్నికలు వాయిదాకోరుతున్నారన్న విమర్శలు ఎదురవు తున్నా పాక్‌లో ఇప్పుడు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు భద్రత సవాల్‌గా మారుతోంది. చట్టవ్యతిరేక శక్తులుసైతం ఎన్నికల్లోపోటీకి నామినేషన్లు దాఖలుచేస్తుండటంతో రానురాను దాయాది దేశంలో ఎన్నికల నిర్వహణపై సందిగ్ధతపెరిగిపోతోంది.సుప్రీం జోక్యం అనివార్యం అవుతోంది. మొత్తం 272 స్థానాలకు నిర్వ హించాల్సిన ఎన్నికలకు సుమారుగా 15కుపైగా పార్టీలు బరిలో నిలుస్తాయి.మళ్లీ సంకీర్ణమా లేక ఏకపార్టీ ప్రభుత్వం వస్తుందా అన్నవిశ్లేషణలు జోరుగా సాగుతున్న తరుణంలో చలి ఎక్కువగా ఉందని ఎన్నికలు వాయిదా వేయాలని సాక్షాత్తూ సెనేట్‌లోనే తీర్మానించడం వెనుక రాజకీయ అనిశ్చితేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.




సోక్రటీస్

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## రణం-విస్తరణం

**ఇజ్రాయెల్,** హమాస్ నడుమ మొదలైన రణం విస్తరణ చెంది ఆ ప్రమాదం ప్రపంచవ్యాప్తం కావడం శోచనీయం. ఇందుకు ఇరువురివైపు నుండి బాధ్యత ఉన్నా, ఇజ్రాయెల్ వైపు నుండి ముప్పాతిక వంతు బాధ్యత ఉంది. ఏమైనా పరిస్థితులు దిగజారడానికి ప్రపంచ దేశాల వాయిస్ ఐక్య రాజ్య సమితి వైఫల్యంతోపాటు, అగ్రరాజ్యాల స్వార్థబుద్ధిదే ప్రధానపాత్ర. ఫలితం మాత్రం అందరిదీ. హమాస్ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మంది పౌరుల్ని బలితీసుకోగా,ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుద్ధం ప్రకటించి ఇప్పటికి ఇరవైవేల మందికిపైగా పౌరులనిపొట్టన పెట్టుకుంది. గాజాలో సగభాగాన్ని ధ్వంసం చేసి, యుద్ధాన్ని ఇంకా కొనసాగిస్తోంది. మానవతా దృక్పథంతో వచ్చే సాయాన్ని కూడా ఆ దేశ పౌరులకు అందనివ్వడం లేదు. భారత్‌సహా ఐక్యరాజ్యసమితి దేశాలు యుద్ధాన్ని విరమించమని కోరినా పెడచెవిన పెడుతోంది.తాజాగా ఇరాన్‌లో రెండు బాంబు పేలుళ్లతో వందమంది పౌరులు మరణించారు. వాటి వెనుక ఐఎస్‌టెర్రరిస్ట్ సంస్థ హస్తమున్నట్టు ప్రకటించినా,ఇరాన్ అనుమానాలు మాత్రం ఇజ్రాయెల్, అమెరికా వైపుకే పోతున్నాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## తనకోపమే తన శత్రువు

**కోపం** మనిషిని మృగాన్ని చేస్తుంది. తన కోపమే తన శత్రువు అంటారు. మొదటి ఎనిమి ఆవేశం అంటే అతిశయోక్తి కాదు. ఆగ్రహం కలిగినప్పుడు ఒకటి,రెండు అంటూ లెక్క పెట్టడం ద్వారా అదుపులో పెట్టుకోవచ్చని నిపుణులు చెబుతారు. అధ్యయనాల ప్రకారం మనిషి జీవితంలో నవ్వడం తగ్గించి కన్నెర్రను పెంచుకుంటూపోతే సులభంగా ఆయుష్షు క్షీణిస్తుందని వెల్లడించారు.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కొత్త వేరియంట్‌ను కట్టడి చేయాలి

**దేశవ్యాప్తంగా** పలురాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్ని కట్టడి చేయాలి. ఇది అందరి బాధ్యత. మాస్క్‌లు తప్పనిసరిగా ధరించాలి.

-ఎస్. వంశిరాజ్, నెల్లూరుజిల్లా

## మీసేవలో కెవైసీ సౌలభ్యం కల్పించాలి

**వంటగ్యాస్** ఈ కెవైసీకోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద జనం బారులు తీరుతున్నారు.ఏజెన్సీల కార్యాలయం, దుకాణాల ముందు ఉదయం నుంచే వరుసలో వేచి ఉంటున్నారు. ప్రభుత్వ పథకంలోభాగంగా రూ.500లకే గ్యాస్‌రావాలన్నా ఈ కెవైసీ తప్పనిసరి కావడంతో వినియోగదారులు పెద్దఎత్తున తరలుతున్నారు. కెవైసీలో భాగంగా కంటి స్కానింగ్ చేస్తుండగా ఎక్కువ సమయం పడుతుంది. ఒక్కొక్కరు పదిపదిహేను నిమిషాలు ఎదురుచూస్తూ ఇబ్బందిపడుతున్నారు. జనాలఇబ్బంది దృష్ట్యా మీ సేవ కేంద్రాల్లోనూ ఈ కెవైసీ సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించాలి. గ్యాస్ డెలివరీ సమయంలో కెవైసీ పూర్తి చేసి ఏజెన్సీలు డబ్బులు తీసుకుంటున్నారు. మీ సేవ కేంద్రాల్లోనూ అవిధంగా చేస్తే బాగుంటుంది. లేదంటే ఏజెన్సీలు తాత్కాలిక అదనపుసిబ్బందిని నియమించుకొని ప్రక్రియవేగవంతం చేయాలి. దీని ద్వారా సమయం ఆదా అవుతుంది. కెవైసీ త్వరగా పూర్తయి జనాలకు ఉపశమనం కలుగుతుంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

## వృత్తి విద్యనందించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలా వరకు దిగువ మధ్యతరగతి, పేదవారు, అలాంటి విద్యార్థులు, వృత్తి విద్యలు అభ్యసిస్తే భవిష్యత్తులో త్వరగా ఉపాధి లభించే అవకాశం ఉంది. అదే విధంగా భవిష్యత్తులో తాము నేర్చుకున్న వృత్తి విద్యల ద్వారా పార్ట్‌టైం జాబ్ చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. అదే విధంగా తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండే అవకాశం ఉంది. కనుక హైస్కూల్ స్థాయి నుంచే కంప్యూటర్ కోర్సులు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, టైలరింగ్, వెబ్ డిజైనింగ్ తదితర ఉపాధి కల్పించే కోర్సులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## చదువులపై ఆంక్షలు

**అఫ్ఘానిస్థాన్** తాలిబన్ పాలకులు చదువులపై వింత ఆంక్షలు విధించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బాలికలు కేవలం ఆరో తరగతితోనే తమచదువులను ముగించాలని తాలిబన్ సర్కార్ ఆదేశించింది.2022 డిసెంబర్‌లో ఈ నిషేధాన్ని విశ్వవిద్యాలయాలకు వర్తింపచేసింది. ఇలాంటి చర్యలు తీసుకుంటే తాలిబన్ ప్రభుత్వానికి అధికార గుర్తింపునివ్వడం సాధ్యపడదని ప్రపంచ దేశాలు హెచ్చరించినా తాలిబన్లు ఖాతరు చేయడం లేదు.

-ఎన్. రామారావు హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త పాలనలోనైనా పాఠశాల విద్య మెరుగుపడేనా?

*గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మిషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి, అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి. తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.*

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. పాత ప్రభుత్వం పని తీరును సమీక్షించడం శుభపరిమాణం. సమీక్షించాల్సిన అతిముఖ్యమైన అంశాల్లో పాఠశాల విద్యాశాఖ ఒకటి.ఎందుకంటే తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డ అనంతరం అత్యంత నిర్లక్ష్యానికి గురై 50శాతం పాఠశాలలు మూసివేత అంచున నిలబడి ఉన్నాయి. బడిబాట,బడి పిలుస్తోంది రా,జయశంకర్ బడిబాట వంటివాటిద్వారా పిల్లలను బడులలో చేర్పించేకార్యక్రమాలు నిర్వహించటం వలనఅదేం విచిత్రమోగాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కావచ్చు లేదా నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కావచ్చు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య రోజురోజుకు పడిపోవడం ప్రారంభమైంది. పైకిచూడడానికి గతప్రభుత్వం రెసిడెన్సిషల్ పాఠశాలల సంఖ్యను భారీగాపెంచినట్టు కనబడడం శుభపరిణామమే అయినా వాటిలో చేరిన విద్యార్థులలో 90 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నవారే కావడం గమనార్హం. ఒక ప్రభుత్వవ్యవస్థను కుప్పకూల్చి మరొక ప్రభుత్వ వ్యవస్థను నిర్మించడం నిర్మాణాత్మక అభివృద్ధిఎలా అవుతుంది? ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యారంగంలో పని చేస్తున్న మేధావులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచి రెసిడెన్షియల్స్‌గా మార్చాలని డిమాండ్ చేస్తే దానికి బదులుగా కొత్త వ్యవస్థనుతీసుకొచ్చి ఉన్న వ్యవస్థను నాశనం చేసారు.అలాకాకుండా ప్రభుత్వ పాఠశాలలనే రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి ఆ ఖర్చంతా వీటి వసతుల కల్పనకుపెట్టి ఉంటే ప్రతి మండలంలోని బడులన్నీ బాగుపడేవి.భూమితోపాటు, బోలెడంత డబ్బు ఆదా అయ్యేది. ముప్పైఏళ్ల క్రితమే ప్రైవేటులో నర్సరీ, ఎల్.కె.జీ., యు.కె.జి లాంటి ప్రీ ప్రైమరీ విద్యకు అనుమతిని ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీని ప్రారంభించకుండా గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తప్పు చేస్తే కె.జి. టు పి.జి అనే అందమైన అబద్ధపు నినాదాన్ని ఇచ్చినతెలంగాణ ప్రభుత్వం కె.జిని ప్రారంభించలేదు సరికదా పి.జిని సంస్కరించకుండానే ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతినిఇచ్చి అదే తప్పుచేశారు. ముప్పైఏళ్ల క్రితమే అడ్మిషన్ వయస్సును ప్రైవేటులో 3సం॥రాలకు తగ్గించిన విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నేటికి 5+సం॥రాలు కొనసాగిస్తున్నది. నర్సరీలో ప్రైవేటుకు వెళ్లినవాడు 1వ తరగతికి ప్రభుత్వ పాఠశాలకు ఎలా వస్తాడు? ఐ.ఐ.టి,మెడికల్ లాంటి ఎంట్రెన్స్ పరీక్షలను ఎదుర్కొనేవిధంగా ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలు ప్రభుత్వ రంగంలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నా నేటికి ఎందుకు ప్రారంభం కాలేదు? ఒకవేళ ఇవన్నీ జరిగిఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఈ దుర్భర స్థితికి వచ్చి ఉండేవి కావు. కొత్త ఉద్యోగాలు సృష్టించబడి చాలామంది నిరుద్యోగులకు అతిపెద్ద ఉపాధికేంద్రంగావిద్యా వ్యవస్థ ఉండేది.పాఠ్యపుస్తకాలలో, బోధనల్లో ఎటువంటి ప్రయోగాలు లేకుండా ప్రైవేటు పాఠశాలలు అద్భుతంగా పరిఢవిల్లుతుంటే, మెరుగైన ఫలితాలు సాధిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాలకు పాడుకాలం ఎందుకునడుస్తున్నది? ఎపెప్, డిపెప్, క్యూ ఐపి,ఎల్.ఇ.పి, నిరంతర సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) నిష్ఠ లాంటి ప్రయోగాలన్ని కూడా కొంతమంది వాళ్ల పదవులు, డిప్యూటేషన్లు పదికాలాలపాటు కాపాడుకునే సూడో మేధావుల సృష్టి,సంవత్సరానికో ప్రయోగం ఏ ఫలితం సాధించిందో ఇప్పటికి బహిరంగపరచలేదు! వీటివల్ల ప్రజల్లో పాఠశాల విద్యావ్యవస్థ పట్ల ఉండే విశ్వాసం దెబ్బతినడమే కాదు విద్యార్థుల సంఖ్య దారుణంగా పడిపోయింది.ఈ మధ్యకాలంలో జరిగిన సర్వేలన్నీ పిల్లలకు చదవడం,రాయడం లేదని చెబుతుంటే ఎ.సి గదుల్లో కూర్చొన్న మేధావులు మాత్రం ఉపాధ్యాయుడు పాఠాలు ఎలా బోధించాలో శిక్షణల పేరుతో శిక్ష విధిస్తూ ఎఫ్.ఎల్.ఎన్. ఉన్నతి లాంటి కొత్త ప్రయోగాలను వద్దో మొర్రో అని ఉపాధ్యాయులు మొత్తుకున్నా మమ్మల్ని పాఠాలు చెప్పనివ్వండని అరిచిగీ పెట్టినా బలవంతంగా రుద్దుతున్నారు. వీటిలో భాగంగా విద్యార్థులతో చదవడం,రాయడం చేయించాల్సిన ఉపాధ్యాయులు వార్షికప్రణాళికలు,పాఠ్యప్రణాళికలు పీరియడ్ ప్రణాళికలకు, డైరీలు రాయడంలో,చదవడంలో తలమునకలు అవుతుండటం, టెన్షన్‌పెరిగి రోగాల పాలై హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతుండటం ఎంత దురదృష్టకరం! ఏకోపాధ్యాయుడు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు ఎఫ్.ఎల్.ఎన్‌ను ప్రాథమిక స్థాయిలో 5వ తరగతులకు ఎలా అమలు చేయగలరు? ఉపాధ్యాయులు తరగతిగదుల్లో బోధించాల్సిన సోపానాలను బట్టిపట్టాలి. వాటిని అడగటానికి,వాటి ప్రకారం బోధిస్తున్నారా లేదా పరిశీలించడానికి వందల మంది ఉపాధ్యాయులను వాళ్ల పనిచేసే బడులను నాశనం చేసి డిప్యూటేషన్లు పెట్టి, తనిఖీ బృందాలను ఏర్పరిచి వారి సమాన క్యాడర్‌కు చెందిన సహచర ఉపాధ్యాయుల తరగతి గదుల్లో కూర్చొని పరిశీలించమనడం ఎంతవరకు సబబు! యం.ఇ.ఓ డిప్యూటీఇ.ఓ లాంటి పర్యవేక్షక పోస్టులు ఎందుకు నింపరు?విద్యార్థేఅన్ని అర్థం చేసుకోవాలి, నేర్చుకోవాలి, ఉపాధ్యాయుడు ఏమి బోధించకూడదట!అక్షరాల నుండి పదాలు, వాక్యాలు నేర్చుకోవడానికి బదులుగా వాక్యాల నుండే అక్షరాలు నేర్చుకోవాల్సిన పుస్తక రచయితలుగా అవతారమెత్తిన ఉపాధ్యాయులు సెలవిచ్చి ప్రాథమిక స్థాయి పాఠ్యపుస్తకాలు రాయడం వల్ల ప్రభుత్వ విద్యార్థులు చదువురాకుండా అయితే,అసర్‌తో అధ్యయనం చేయించి విద్యార్థికి చదువు రావడంలేదని ఉపాధ్యాయుడిని దోషిగాచూపి ప్రభుత్వ పాఠశాలలను బదునాం చేసి మూసివేత కుట్రకు తెరలేపి ప్రైవేటుకు దారులు వేయడం ఎంత పెద్దకళో కదా!మార్చిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని జూన్‌లో పైతరగతికి ప్రమోట్ చేయడం ఏవిధంగా కరెక్ట్! కనీస స్థాయికి చేరుకోనివారిని డిటెన్షన్ ఎందుకు చేయరు? సి.సి.ఇని ప్రవేశపెట్టిన సి.బి.ఎస్.ఇ , 21రాష్ట్రాలు దాని దుష్ఫలితాలను సమీక్షించుకొని,వెంటనే రద్దు చేసుకొని పాత పద్ధతిని ప్రవేశపెట్టుకుంటే,మన రాష్ట్రంలోమాత్రం ఇది తప్పుడు విధానమని ఉపాధ్యాయులు,సంఘాలు, తల్లిదండ్రులు చెప్పి రద్దుచేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. విద్యార్థికైతే రోజు పరీక్షలే! పరీక్షలేని రోజంటూ ఉండదు. విద్యార్థులపై పెరిగిన పరీక్షల భారాన్ని తగ్గించి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి బోధనకు, చదవడానికి,రాయడానికి విద్యార్థికి అధికసమయం కేటాయించడానికి చర్యలు తీసుకోవడానికి బదులుగా విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలో రిటైరైనా మేధావులు దానిని వదిలి పెట్టకుండా కేవలం తమపదవులను కాపాడుకోవడానికి శిక్షణలమంత్రాన్ని నడుపుతూ విద్యావ్యవస్థను నాశనంచేసి పతనం అంచుకు తీసుకువచ్చారు. మన ఊరు, మన బడిమంచి పథకమే. వేల కోట్ల రూపాయలతో పాఠశాలల్లో కంప్యూటర్లతో గదులను నెలకొల్పి, ఉన్నబోధకున్ని తీసేసి వాటిని మూలకు బడేసి విద్యార్థులను గ్లోబల్ సిటీజన్ తయారు చేయాలనే పీడకల కంటున్న అధికారులు, ప్రభుత్వం ఉన్నకాలం ఇది! సమావేశాలపై సమావేశాలు,నివేదికలపై నివేదికలు, రిపోర్టులపై రిపోర్టులు కంప్యూటర్ యుగంలో కూడా అడిగిన వాటినే అడగటంలాంటివన్నికేవలం ఉపాధ్యాయున్ని తరగతి గదికి దూరం చేస్తుంది. 98శాతం పాఠశాలలు అటెండర్, స్వీపర్, స్కావెంజర్,క్లర్క్ లేకుండా ఉపాధ్యాయులే ఆ విధులు నిర్వహిస్తూ కాలం వెల్లదీస్తూంటే తనిఖీల పేరుతో అధికారులు నాయకులు మరుగుదొడ్లు,మధ్యాహ్నభోజనం బాగాలేవని సస్పెండ్ చేయడం ఎంత దౌర్భగ్యం! రైతులకు, పేదలకు ఉచిత కరెంట్ ఇచ్చేపాలకులకు బడులకు ఉచితకరెంట్ ఇవ్వాలని ఎందుకు గుర్తుకురాదో అర్థం కాదు! పాఠశాలలకు ఇచ్చే నిధులు విద్యుత్ బిల్లుకేసరిపోవు. లైబ్రరీలు, ల్యాబ్‌లు అటుంచి,50శాతం పాఠశాలల్లో నేటికీ టాయిలెట్ లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కూడా జరగకపోవడం దురదృష్టకరం. గత ప్రభుత్వంలా కాకుండా ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం అడ్మిషన్ వయస్సు 3సం॥రాలకు తగ్గించడంతో పాటుగా, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాథమిక పాఠశాలల్లో నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జిలను ప్రవేశపెట్టడంతోపాటు ప్రాథమిక పాఠశాలలను సెమిరెసిడెన్షియల్స్‌గా, హైస్కూల్స్ అన్నింటిని రెసిడెన్షియల్‌గా మార్చాలి. ఈ ప్రయోగాలను, శిక్షణలను ఆపి,అన్ని రాష్ట్రాల్లాగే సి.సి.ఇని రద్దుచేసి, సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఒక పాఠశాలను ఒకయూనిట్‌గా తీసుకొని మౌలిక వసతులతోపాటు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించి కంప్యూటర్ విద్య ప్రాధాన్యతను పెంచడంతోపాటు లైబ్రరీలు,కంప్యూటర్, సైన్స్‌ల్యాబ్‌లు నెలకొల్పాలి.తరగతిగదికో ఉపాధ్యాయున్ని నియమించాలి.మండల విద్యాధికారి కార్యాలయాలతోపాటు ప్రతి పాఠశాలకు స్కావెంజర్,అటెండర్,క్లర్క్‌ను నియమించాలి.ఇంచార్జ్‌ల వ్యవస్థను రద్దుచేసి అన్నిస్థాయిల్లో పర్యవేక్షకపోస్టులనునింపాలి. ●



# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

రామకిష్టయ్య సంగనభట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు తిరుగుబాటుచేశారు.జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితుల్లో తమ అస్తిత్వం కోసం అలుపెరగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనేఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజవనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణలేదు.ఆయాదేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021ప్రకారం భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేదజీవన ప్రమాణాలు కలిగిఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు. వారిలో ఎక్కువ మంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు. ఆదివాసీలు ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్,గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్,జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్నిఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేకనిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తిచూపింది. మనదేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి.భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికి ఉన్నాయి. విద్య,వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్లు, తాగడానికి నీటిసౌకర్యం లేని పల్లెలున్నాయి.ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజనప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.1/70 పిసా, అటవి హక్కుల చట్టం అమలుచేయాలని,ఏజెన్సీలో భూ దురాక్రమణాలపై కమిటీ వేయాలని,ఏజెన్సీప్రాంతాన్ని ఒకయూనిట్‌గాకలిపి స్వయంపాలన కల్పించాలని,ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీ లకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఒనెం 3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలి. ●

# ప్రపంచ ఆర్థిక వృద్ధిపై విపత్తుల ప్రభావం

డి.జె. మోహనరావు

ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఎకనామికల్ సిట్యుయేషన్అండ్ ప్రాస్పెక్ట్స్ 2024 నివేదికను 04.01.24 నాడు విడుదల చేసింది. ఈ రిపోర్ట్ అంచనా ప్రకారం 2023లో 2.7 శాతంనుండి 2024లో 2.4 శాతానికి ప్రపంచ వృద్ధి తగ్గు తుందని అంచనావేసింది.సంఘర్షణలు మరింత పెరగడం, అంతర్జాతీయ వాణిజ్యం మందగించడం, పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచవృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. అంతర్జా తీయ వాణిజ్యం మందగించడం,పెరుగుతున్న వాతావరణ విపత్తులు, ఇవన్నీ ప్రపంచ వృద్ధికి గణనీయమైన సవాళ్లను కలిగిస్తాయని పేర్కొంది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2023లో అంచనా వేసిన 5.7శాతం నుండి 2024లో 3.9శాతానికి మరింత తగ్గు తుందని అంచనా వేయబడింది. అయితే అనేక దేశాల్లో ధరలఒత్తిళ్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. భౌగోళిక రాజకీయ వైరుధ్యం మరింత పెరగడం దానికి తోడ్పతుంది అని అభిప్రాయపడింది.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నాలుగింట ఒక వంతులో,వార్షిక ద్రవ్యోల్బణం 2024లో 10శాతానికి మించి ఉంటుందని నివేదిక హైలెట్ చేసింది.జనవరి 2021 నుండి, అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వినియోగదారుల ధరలు క్యూమిలేటివ్‌గా 21.1 శాతం పెరిగాయి. కోవిడ్-19 రికవరీ తర్వాత సాధించిన ఆర్థిక లాభాలు గణ నీయంగా తగ్గాయి. నిరంతర అధిక ద్రవ్యోల్బణం అనేది పేదరిక నిర్మూలనలో పురోగతిని మరింత వెనుకకు నెట్టివే సింది. ముఖ్యంగా ఇది తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రపంచంలోనూ ఏ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన యునైటెడ్ స్టేట్స్ జి.డి.పి వృద్ధిలో 2023లో 2.5శాతం నుండి 2024శలో 2.4శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. దీనికి కారణం ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగదారులు వ్యయం అధిక వడ్డీ రేట్లుగా వుండవచ్చు. దేశీయ, అంతర్జాతీయ ఎదురుగాలిని ఎదుర్కొంటున్న చైనా, గత ఏడాది 5.3 నుండి 2024లో 4.7శాతం వృద్ధిని అంచనా వేయడం మితమైన మందగమనాన్ని ఎదుర్కొంటుందని అంచనా వేయబడింది. 2024లో రెండు ప్రాంతాలకు 1.2శాతం వృద్ధి రేటు అంచనా వేయడంతో యూరప్, జపాన్ కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నా యని తెలిపింది. వృద్ధి రేటు 2023లో 3.3 శాతం నుంచి 2024లో 3.5కి కొద్దిగా పెరుగుతుందని అంచనా వేసింది. అత్యల్ప అభివృద్ధి చెందిన దేశాలు 2024లో 5శాతం వృద్ధి చెందుతాయి. అభివృద్ధి చెందిన దేశాలు తక్కువ నిరుద్యోగిత రేటుతో బలమైన రికవరీని చవి చూ శాయి. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ 3.7శాతం, 223లో యూరోపియన్



యూనియన్లో 6శాతం, నామమాత్రపు వేతనాలు పెరగడం, వేతన అసమానతలను తగ్గించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు మిశ్రమపురోగతిని చూపుతున్నా యి. చైనా,బ్రెజిల్, టర్కియే, రష్యావంటి దేశాలు నిరుద్యోగం తగ్గుముఖం పట్టడం, లింగఅంతరాలు, అధిక యువత నిరుద్యోగం కొనసాగుతున్నట్లు నివేదించింది. ప్రపంచ వ్యాప్తంగా 2013లో 48.1తో పోలిస్తే2013లో మహిళా శ్రామికశక్తిభాగస్వామ్యం 47.2శాతానికి తగ్గింది.అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి వృద్ధిలో గుర్తించదగిన మందగమనంగా ఉంది.అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటిస్థిరమైన, సాంకేతికతతో నడిచే రంగాలలో పెట్టుబడులను కొనసాగిస్తున్నప్పటికీ అభివృద్ధిచెందుతున్న దేశాలు మూలధన విమానాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను తగ్గించడంవంటి సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఆర్థిక అనిశ్చితులు, అధిక రుణభారాలు, పెరుగుతున్నా వడ్డీరేట్ల కారణంగా గ్లోబల్ పెట్టుబడి వృద్ధి తక్కువగానే ఉంటుందని అంచనా. ఇంధన రంగంలో, ముఖ్యంగా క్లీన్‌ఎనర్జీలో పెట్టుబడి పెరుగుతోంది కానీ 2050నాటికి నికర-సున్నా-ఉద్గారాల లక్ష్యాన్ని చేరుకోవడానికి తగినంత వేగంతోలేదు. ప్రపంచవాణిజ్య వృద్ధి 2023లో 0.6శాతానికి బలహీనపడింది. 2024లో 2.4శాతానికి పుంజుకుంది. వస్తువుల నుండి సేవలకు వినియోగదారుల వ్యయం మారడం,పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు, సరఫరా గొలుసు అంతరాయాలు,మహమ్మారి దీర్ఘకాలిక ప్రభావాలు వాణిజ్యవృద్ధికి ఆటంకం కలిగించే కారకాలుగా నివేదిక సూచించింది. ఇంకా కొన్ని దేశాల్లో రక్షణవాద విధానాలవైపు మారడంకూడా వాణిజ్య గతిశీల తను ప్రభావితం చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు అధికస్థాయి బాహ్యరుణాలు,పెరుగుతున్న వడ్డీరేట్లుఎదుర్కొంటున్నాయి. ఇది అంతర్జాతీయ క్యాపిటల్ మార్కెట్లను కష్టతరంచేస్తుంది. తక్కువ ఆదాయం దేశాలకు అధికారిక అభివృద్ధి సహాయం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో క్షీణత ఉంది. రుణ స్థాయిలు పెరగడం, మారుత్ను ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏరుణ స్థిరత్వం ఒక క్లిష్టతరమైన సవాలుగా ఉద్భవించింది. గ్లోబల్ వడ్డీరెట్ల పెరుగుదల, ఫెడరల్‌రిజర్వ్,యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వంటి సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యవిధానాన్ని కఠినతరంచేసిన పర్యవసానంగా, ముఖ్యంగా విదేశీ కరెన్సీ- డినామినేటెడ్ అప్పులు ఉన్న దేశాలకు రుణ సేవల ఖర్చులు పెరిగాయి. ఫలితంగా అనేక దేశాలు రుణపునర్వ్యవస్థీకరణ అవసరంతో పోరాడుతున్నాయి. 2023 తీవ్రమైన వాతావరణ పరిస్థితి మరింత దిగజారింది.1880 నుండి రికార్డు స్థాయిలోవేడిగా ఉండే వేసవితో సహాప్రపంచవ్యాప్తంగా వినాశకరమైన అడవి మంటలు, వరదలు, కరువులకు దారితీసింది. ఈ సంఘటనలు మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, జీవనోపాధికి నష్టం వంటి ప్రత్యక్ష ఆర్థికప్రభావాలను కలిగిఉంటాయి. వాతావ రణ మార్పుల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థకు గణనీయ మైన నష్టాలు వస్తాయని అధ్యయనాలు అంచనా వేస్తున్నా యి. ఉదాహరణకు, కొన్నిఅంచనాలు 2100 నాటికి గ్లోబల్ జిడిపిలో 10 శాతం సంభావ్య తగ్గింపును సూచిస్తున్నాయి. ఇది ముఖ్యంగా వాతావరణ చర్య,స్థిరమైన ఆర్థిక అభివృద్ధి, తక్కువ,మధ్య-ఆదాయ దేశాల రుణస్థిరత్వ సవాళ్లను పరి ష్కరించడం వంటిరంగాలలో బలోపేతం చేయాలనిప్రపంచ సహకారం,అవసరాన్ని నొక్కి చెబుతుంది. వీటి సాధనకు మెరుగైన ప్రపంచ సహకారం అవసరం. ●

# మాల్దీవుల మంత్రుల వ్యాఖ్యలపై భారత్ ఆగ్రహం



## 'బాయ్‌కాట్ మాల్దీవులు..' సోషల్ మీడియాలో వైరల్

**మాలె, జనవరి 7:** సోషల్ మీడియాలో 'బాయ్‌కాట్ మాల్దీవులు' హ్యాష్‌ట్యాగ్ ఎక్స్(ట్విట్టర్)లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నది. అయితే, మాల్దీవులపై భారతీయులకు ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది. అయితే, ఈ ఆగ్రహానికి కారణం ఏమిటంటే.. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈక్రమంలో మాల్దీవులు, లక్షద్వీప్ మధ్య పోలికలు మొదలయ్యాయి. ఈ క్రమంలో లక్షద్వీప్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను సైతం సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. లక్షద్వీప్‌లో పర్యటకాన్ని ప్రోత్సహించడం గిట్టని మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మహ్మద్ మజీద్ అక్కసు వెళ్లగక్కారు. దీంతో భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టూరిజంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ బలం ఏమిటో తెలియదని మండిపడుతున్నారు. ఫిబ్రవరి 2న తన పుట్టిన రోజున తాను మాల్దీవులకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నానని.. అయితే ప్రస్తుతం రద్దు చేసుకున్నట్లు ఓ యూజర్ పేర్కొన్నారు.

రూ. 5 లక్షలు చెల్లించి మూడువారాల బస చేసేందుకు హోటల్‌ను బుక్ చేసుకున్నానని.. మాల్దీవుల మంత్రి ట్వీట్ చూసిన తర్వాత రద్దు చేసుకున్నట్లు మరో యూజర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. మాల్దీవుల మంత్రి భారత్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో 8,166 హోటల్ బుకింగ్స్, సుమారు 2,500 విమాన టిక్కెట్లు రద్దయినట్లు తెలుస్తున్నది.

**మంత్రి ఏమన్నాడంటే..**

మాల్దీవుల మంత్రి అబ్దుల్లా మొహ్జుమ్ మజీద్ ఎక్స్(ట్విట్టర్)లో మాల్దీవుల పర్యాటకాన్ని భారత్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. మాల్దీవుల పర్యాటకం నుంచి కఠినమైన పోటీని ఎదుర్కొంటుందన్నారు. భారత్‌లో మౌలిక సదుపాయాల కంటే రిసార్ట్ మౌలిక సదుపాయాల కంటే మాల్దీవుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. అంతటితో ఆగకుండా ప్రధాని నరేంద్ర మోడీకి సైతం ట్వీట్‌ను ట్యాగ్‌చేశారు. అలాగే మాల్దీవుల ఎంపి జాహిద్ రమీజ్ లక్షద్వీప్‌లో పర్యాటకాన్ని పెంపొందించడంపై సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

బీచ్ టూరిజంలో మాల్దీవులతో పోటీ పడటంలో భారత్ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. అయితే ఇది మంచి అడుగు, కానీ మాతో పోటీ పడడం భ్రమ అంటూ కామెంట్ చేశారు. మాల్దీవుల్లాంటి సేవలను భారత్ ఎలా అందిస్తుందని ప్రశ్నించారు. తమ దేశం ఆందించే సర్వీస్‌ను ఎలా అందించగలుగుతారు..? పరిశుభ్రంగా ఎలా ఉంచగలరు? అక్కడ గదుల్లో వచ్చే వాసన పెద్ద సమస్య' అంటూ రమీజ్ ట్వీట్ చేశారు.

**ముగ్గురు మంత్రుల సస్పెన్షన్**

భారతదేశం, ప్రధాని నరేంద్రమోడీకి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలపై పెద్దఎత్తున ఆగ్రహం వ్యక్తం కావడంతో మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు మంత్రులను ఆదివారం సస్పెండ్ చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ ప్రకటనలో సస్పెషన్‌కు గురైన మంత్రుల పేర్లు వెల్లడించలేదు. కానీ స్థానిక మీడియాలో మంత్రులు మరియం షియునా, మల్షా, హసన్ జిహాన్‌లను మాల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అయితే ఆయా మంత్రులు చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమైనవే తప్ప తమ ప్రభుత్వానివి కావని మాల్దీవులు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంతేకాకుండా భావప్రకటన స్వేచ్ఛ అనేది ప్రజాస్వామిక దేశంలో ప్రతిఒక్కరికి ఉంటుందని, అయితే అది బాధ్యతాయుతంగా ఉండాలే తప్ప ద్వేషాన్ని రెచ్చగొట్టేలా, వ్యతిరేకతను ఉసిగొల్పేలా ఉండకూడదని, మరి ముఖ్యంగా మాల్దీవుల ప్రభుత్వంతో విదేశాలకు ఉన్న సంబంధాలకు విఘాతం కలిగించేలా ఉండకూడదని ఆ ప్రకటనలో పేర్కొన్నది. దాంతో భారత్‌కు మాల్దీవుల ప్రభుత్వం నుంచి పెద్ద భరోసా వచ్చినట్టయింది




# భారత్ వంటి మిత్రదేశం ఉండటం మా అదృష్టం

## బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

**ఢాకా, జనవరి 7:** భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా అన్నారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో భారతీయులు తమకు అండగా ఉన్నారని ఆమె చెప్పారు. దేశాభివృద్ధికి ప్రజాస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ప్రధాని షేక్ హసీనా ఓటుహక్కు వినియోగించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ సార్వభౌమ, స్వాతంత్ర్య దేశం. జనాభా చాలా ఎక్కువ. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను వ్యవస్థాపితం చేశాం. అది సజావుగా కొనసాగాలని కోరుకుంటున్నా. లేదంటే దేశాభివృద్ధి సాధ్యం కాదు. 2009 నుంచి 2023 వరకు తాము అధికారంలో ఉండటం వల్లే బంగ్లాదేశ్ ఈ స్థాయికి చేరుకుంది. ప్రజలు నిర్భయంగా ఓటువేసే వాతావరణాన్ని కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

భారత్ వంటి నమ్మకమైన మిత్రదేశం ఉండటం తమ అదృష్టమని చెప్పారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో తమకు అండగా ఉన్నారని తెలిపారు. 1975 తర్వాత మా కుటుంబాన్ని మొత్తం కోల్పోయినప్పుడు మాకు ఆశ్రయమిచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 1975లో జరిగిన పోరులో హసీనా తన కుటుంబం మొత్తాన్ని కోల్పోయారు. దీంతో ఆమె చాలాకాలంపాటు భారత్‌లో జీవించారు. అనంతరం బంగ్లాదేశ్‌కు వెళ్లిన హసీనా.. అవామీ లీగ్ పార్టీ బాధ్యతలు స్వీకరించారు. కాగా, ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)పై ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని టెర్రరిస్టులతో పోల్చారు. ఆ పార్టీ నాయకులు అభివృద్ధి నిరోధకులని విమర్శించారు. ఎన్నికలను బహిష్కరించడమే కాకుండా దేశంలో హింసను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం కొనసాగాలని వారికి లేదన్నారు. దేశంలోని 300 నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతున్నది. సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగియనున్నది. 27 పార్టీలకు చెందిన 1500 మంది అభ్యర్థులతోపాటు 436 మంది స్వతంత్రులు బరిలో నిలిచారు. సుమారు 11.96 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారిలో 1.5 కోట్ల మంది మొదటిసారి ఓటు వేస్తున్నారు. ఈ నెల 8న ఫలితాలు వెలువడనున్నాయి.



## స్టేజ్‌పై బైడెన్, చెయ్యి పట్టుకుని సాయం చేసిన జిల్ బైడెన్

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్టేజ్‌పై ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొనకుండ ఆయన సతీమణి సాయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 2021 జనవరి 6వ తేదీన జరిగిన అల్లర్లను గుర్తు చేసుకుంటూ ప్రసంగించిన తర్వాత స్టేజ్‌పై నుంచి ఆయనను జిల్ బైడెన్ చెయ్యి పట్టుకుని తీసుకువచ్చారు. గతంలో ప్రసంగం ముగిసిన తర్వాత ఆయన పలుమార్లు గందరగోళ పరిస్థితికి గురయ్యారు. స్టేజ్‌పైనే ఉండి గాల్లోనే కరచాలనం చేయడం, ఎటువైపు వెళ్లాలో తెలియక ఇబ్బంది పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా వైట్ హౌస్ సిబ్బంది జిల్ బైడెన్‌ను స్టేజ్‌పైకి అనుమతించినట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన జో బైడెన్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ అధికారంలోకి రావడం కోసం ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడతారు. నాజీ జర్మన్ మనస్తత్వం కలిగిన ఆయన తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. విద్వేషపూరిత ప్రసంగాలతో అమెరికన్ల మనసులను విషపూరితం చేస్తున్నారు అని బైడెన్ ఆరోపించారు. అమెరికా అధ్యక్ష పదవికి ఇప్పటి వరకు ఎన్నికైన వారిలో జో బైడెన్ (81) అతి పెద్ద వయస్కుడు. డెమొక్రటిక్ పార్టీ తరఫున మరోసారి ఆయన అధ్యక్ష ఎన్నికల బరిలో నిలుస్తానని ప్రకటించారు.

## ఉత్తర గాజాలో హమాస్ కమాండ్ వ్యవస్థ ధ్వంసం : ఇజ్రాయెల్



**జెరూసలెం, జనవరి 7:** హమాస్‌పై దాడులు మొదలు పెట్టిన మూడు నెలల తర్వాత ఉత్తర గాజాలో దాని కమాండ్ వ్యవస్థ మొత్తాన్ని తుడిచిపెట్టామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకటించింది. హమాస్‌లో అతి ముఖ్యమైన కమాండర్ మహమ్మద్ డెయిఫ్ ఫొటోను సంపాదించింది. ఉత్తర గాజా పట్టీలో హమాస్ సైనిక వ్యవస్థను మొత్తం ధ్వంసం చేశాం. ఇప్పుడు దానికి కమాండర్లు లేరు. దీంతో చెదురుమదురు దాడులకు మాత్రమే పాల్పడుతోంది. ఇప్పుడు మధ్య గాజా, దక్షిణ గాజాలో దాని వ్యవస్థలను ధ్వంసం చేయడంపై దృష్టి సారించాం. దీనికి కొంత సమయం పట్టవచ్చు అని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగారీ అన్నారు. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహ్మద్ డెయిఫ్ ఫొటోను హగారీ విడుదల చేశారు. గాజా నుంచి స్వాధీనం చేసుకున్న 7 కోట్ల డిజిటల్ ఫైల్స్ నుంచి దీనిని గుర్తించామని చెప్పారు. ఇజ్రాయెల్ మోస్ట్ వాంటెడ్ లిస్టులో ఇతడు ఉన్నాడు. విడుదల చేసిన ఫొటోలో డెయిఫ్ కప్పు పట్టుకుని కనిపించాడు. గాజా ఆపరేషన్‌లో ఇప్పటివరకు 176 మంది సైనికులను కోల్పోయినట్లు హగారీ వెల్లడించారు. ఉత్తర గాజా నుంచి రాకెట్ కాల్పులు అప్పుడప్పుడు చోటు చేసుకొంటున్నా భారీ దాడులు చేసే సత్తా హమాస్‌కు లేదని వివరించారు. సెంట్రల్ గాజా ఉగ్రవాదులతో కిక్కిరిసిపోయిందని చెప్పారు. అక్కడ ఖాన్ యూనిస్ ప్రాంతంలో సొరంగాలతో భూగర్భ నగరమే ఉందన్నారు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టడంలో ఎటువంటి షార్ట్‌కట్‌లు ఉండవని వివరించారు. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌లో బెర్రీ కిబుట్జ్‌పై దాడికి పాల్పడిన హమాస్ నుఖ్బా బెటాలియన్ కమాండర్ ఇస్మాయిల్ సిరాజ్, అతడి డిప్యూటీ అహ్మద్ వాహబ్‌లను తాజాగా సెంట్రల్ గాజాలో మట్టుబెట్టారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అంతర్గత నిఘా వ్యవస్థ షిన్‌బెట్ ప్రకటించింది.

## డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకుపడిన రష్యా!



**కీవ్, జనవరి 7:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లవుతున్నా పరిస్థితులు సద్దుమణగడం లేదు. కొన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న రష్యా ఇటీవల కాలంలో మళ్లీ దాడులను తీవ్రం చేసింది. శనివారం రాత్రే 28 డ్రోన్‌లు, మూడు క్రూజ్ క్షిపణులతో విరుచుకుపడినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. అందులో 21 డ్రోన్లను విజయవంతంగా కూల్చేసినట్లు ఆ దేశ వైమానిక దళం అధికారిక టెలిగ్రామ్ ఛానల్‌లో పోస్టు చేసింది. క్రూజ్ క్షిపణుల గురించి ప్రస్తావించలేదు. రష్యా ప్రధానంగా తూర్పు, దక్షిణ ఉక్రెయిన్ ప్రాంతాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపింది. శత్రువులు దాడి వ్యూహాన్ని మార్చారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు అని ఉక్రెయిన్ వైమానిక దళ అధికార ప్రతినిధి యురీ ఇహ్నాట్ తెలిపారు.

శత్రు డ్రోన్లను చిన్నపాటి ఆయుధాలతోనే కీవ్ సేనలు ధ్వంసం చేశాయని, ఎయిర్ డిఫెన్స్ క్షిపణులను ఆదా చేశాయని ఆయన పేర్కొన్నారు. రష్యా తాజా దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని కీవ్ తెలిపింది. ఉక్రెయిన్ వ్యాఖ్యలపై రష్యా ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇటీవల కాలంలో రష్యా దాదాపు 300 క్షిపణులు, 200కి పైగా డ్రోన్లను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి, 2022 నుంచి రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైన సంగతి తెలిసిందే. ప్రపంచదేశాల ఒత్తిడి, రక్షణ శాఖ అధికారుల సూచన మేరకు రష్యా కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చినప్పటికీ, యుద్ధం కొనసాగుతూ ఉంది.



### రక్షణరంగంలో పరస్పర కృషికి

## మంత్రి రాజ్‌నాథ్ బ్రిటన్ పర్యటన

**న్యూఢిల్లీ, జనవరి 7:** భారత్, బ్రిటన్‌లమధ్య ఉన్న రక్షణరంగ సంబంధాలు, భద్రతాపరంగాపరస్పర సహకారం వంటి అంశాలను పునఃసమీక్షించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బ్రిటన్ పర్యటనకు వెళుతున్నారు. సోమవారం ఆయన బ్రిటన్‌లో పర్యటించి సంయుక్తంగా యుద్ధవిమానాల అభివృద్ధి, ఇతర మిలిటరీ ప్లాట్‌ఫామ్‌లను అధునీకరణ అంశాలపై చర్చలుజరుపుతారు. బ్రిటన్ రక్షణమంత్రి గ్రాంట్‌షాప్స్‌తోకలిసి రాజ్‌నాథ్ ఇతరకీలక అంశాలన్నింటిపైనా చర్చలుజరుపుతారు. భద్రత, రక్షణ, పారిశ్రామిక పరస్పరసహకారాలు ఈ చర్చల్లో కీలకంగా ఉంటాయి.

బ్రిటన్‌ప్రధానమంత్రి రిషిసునక్, విదేశాంగ మంత్రి డేవిడ్ కేమరాన్‌లను కూడా కలుసుకుంటారు. రక్షణ మంత్రితోపాటు ఉన్నతస్థాయి సీనియర్ అధికారులు త్రివిధ దళాలనుంచి పాల్గొంటారు. డిఆర్‌డిఒ, రక్షణరంగ ఉత్పత్తి,ఇతర కీలక సంస్థలప్రతినిధులు కూడా రాజ్‌నాథ్‌తో వెళతారు. బ్రిటన్ సిఇఒలు, పారిశ్రామిక దిగ్గజాలు, యుకె రక్షణరంగ పారిశ్రామికరంగంతో కూడా చర్చలుజరపుతారు. సంక్లిష్టమైన యుద్ధ రక్షణరంగ టెక్నాలజీపై ఇరువురి పరస్పర సహకారంపైనే ఎక్కువ చర్చలు కొనసాగుతాయని అంచనా. ద్వైపాక్షిక రక్షణ రంగపారిశ్రామిక విభాగంలో పరస్పర సహకారం పైనే ఎక్కువ దృష్టిపెడతారు. అలాగే ఇండోపసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌యుద్ధం వంటి అంశాలు కూడా చర్చకు రానున్నాయి.

## భూటాన్ రాజకుటుంబం భూమినే కబ్జా చేసిన చైనా!




**బీజింగ్, జనవరి 7:** చైనా భూదాహానికి అంతులేకుండా పోయింది. మన పొరుగు దేశమైన భూటాన్ భూమిని చైనా భారీగా కబ్జా చేసింది. చరిత్ర పరంగా భూటాన్‌కు ఎంతో కీలకమైన బెయిల్ ఖెన్పజోంగ్ ప్రాంతంలో ఏకంగా టౌన్‌షిప్‌లను నిర్మించడం ప్రారంభించింది. తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రాలు ఈవిషయాన్ని చెబుతు న్నాయి. దీనిపై 'యూనివర్సిటీ ఆఫ్ లండన్'కు చెందిన ఎస్ఒఎఎస్ ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్ట్ స్పందించారు. 'అక్కడి (భూటాన్‌లోని) చారిత్రక ప్రదేశంపై చైనా ప్రతినిధులు అనుమానాస్పద ప్రకటన చేశారు. బలహీనమైన పొరుగు దేశం కావడంతో.. స్పందించడానికి పరిమిత అవకాశాలు మాత్రమే దానికి ఉన్నాయి.' అని పేర్కొన్నారు. దీనిపై స్పందించడానికి భారత్‌లోని భూటాన్ ప్రతినిధి జనరల్ వెట్సోప్ నాంగ్యాల్ నిరాకరించారు. చర్చలు జరుగుతున్న వాటిపై బహిరంగం ప్రకటనలు చేయడం తమ ప్రభుత్వ విధానాలకు విరుద్ధమన్నారు.

2020 నాటి ఉపగ్రహ చిత్రాలతో పోలిస్తే బెయిల్ ఖెన్పజోంగ్ ప్రాంతం పూర్తిగా మారిపోయింది. ఇక్కడ భారీ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. లోయల్లో కూడా నిర్మాణాలున్నాయి. తాజాగా చాతమ్ హౌస్ జియో ఇంటెలిజెన్స్ పరిశోధకులు మాట్లాడుతు 'భూటాన్ రాజ కుటుంబం పూర్వీకుల వారసత్వం ఈ పర్వతాల్లో ఉంది. ఇప్పుడు చైనాను ఆపేంత శక్తి ఆ ప్రభుత్వానికి లేదు' అని పేర్కొన్నారు. ఇటీవల జకర్‌లుంగ్ లోయల్లో డ్రాగన్ చేపట్టిన అక్రమ నిర్మాణాల ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ఒకవైపు సరిహద్దు వివాదంపై భూటాన్‌తో అధికారికంగా చర్చలు జరుపుతూ.. మరోవైపు దాని భూభాగంలో అక్రమ నిర్మాణాలు చేపడుతూ చైనా ద్వంద్వ వైఖరి అనుసరిస్తోంది. భారత్, చైనా సైనికుల మధ్య 2017లో తీవ్ర సైనిక ప్రతిష్ఠంభన నెలకొన్న డోక్లామ్ సరిహద్దులోని భూటాన్ భూభాగంలో కట్టడాలను చైనా చురుగ్గా కొనసాగిస్తూ పెద్ద సంఖ్యలో ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

## బతకడం కంటే జైల్లో చనిపోవడమే మేలు!

### జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్



**ముంబయి, జనవరి 7:** జీవితంపై ప్రతి ఆశను కోల్పోయాను. ప్రస్తుత స్థితిలో జీవించడం కంటే జైలులో మరణిస్తేనే మంచిదేమో అని కెనరా బ్యాంక్‌లో రూ.538 కోట్ల మోసం చేసిన కేసులో నిందితుడైన జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయెల్ ఇక్కడి ప్రత్యేక కోర్టులో కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత యేడాది సెప్టెంబర్ 1న ఆయన్ను అరెస్టు చేసిన సంగతితెలిసిందే.బ్యాంకు మోసంకేసులో ఆయనకు సంబంధం ఉందని ఇడి వాదనలు వినిపించింది. ప్రస్తుతం ఆయన ఆర్థర్ రోడ్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎంజి దేశ్‌పాండే ఎదుట ఆయన బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయన్ను కోర్టులో ప్రవేశపెట్టగా, తన వ్యక్తిగత వాదనలువినాలని నరేశ్‌గోయల్ న్యాయ మూర్తిని కోరారు. అందుకు ఆయన అనుమతి ఇవ్వడంతో బాధాతప్త హృదయంతో రెండు చేతులూ జోడించి తన ఆవేద నను వెలిబుచ్చారు. న్యాయస్థానంవద్ద రోజు వారీగా వాదనల్ని నమోదు చేసే రికార్డుల్లో ఆయన మొత్తం శరీరంలో నిరంతర ప్రకంపనలు వస్తున్నాయని, ఆరోగ్యంకూడా బాగోలేదని నమోదు చేయడం గమనార్హం.

నేను ఆయన మాటలు ఓపికగా విన్నాను. మాట్లాడుతున్నప్పుడు ఆయన్ని గమనిం చాను. ఆయన శరీరంలో ప్రకంపనలు చూశాను. ఆయన నిలబడేందుకు కూడా సాయం కావాల్సి వస్తోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాను ఎంతో బలహీనమయ్యానని, జెజె హాస్పిటల్‌కు పంపించడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జెజె హాస్పిటల్‌కు పంపేబదులు జైలులో చనిపో యేందుకు అనుమతించాలని వేడుకున్నారు. న్యాయస్థానానికి వ్యక్తిగతంగా వచ్చి హాజరయ్యేందుకు కూడా శరీరం సహకరించడం లేదని, భౌతిక హాజరు నుంచి మినహాయించాలని కోరారు. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై సరైన చర్యలు తీసుకో వాలని ఆయన న్యాయవాదులకు కోర్టు ఆదేశాలిచ్చింది. ఆయన బెయిల్ పిటిషన్‌పై ఇడితన స్పందన తెలియజేయడంతో తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది.

## మోడీ కేబినెట్లోకి కుమారస్వామి: అర్జున రాయబారం



బెంగళూరులోఆదివారం మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమైన కేంద్ర మంత్రి అర్జున ముండా

**బెంగళూరు,జనవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటక నుంచి జెడిఎస్‌తో పొత్తుపెట్టుకుని ఉమ్మడిగా పోటీ చేయాలని బిజెపి కేంద్ర నాయకత్వం నిర్ణయించటంతో ఇక్కడ బెంగళూరులో కేంద్రమంత్రి అర్జునముండా మాజీ ప్రధాని దేవెగౌడతో సమావేశమయ్యారు.ఆదివారం మధ్యాహ్నం కేంద్రమంత్రి దేవెగౌడ నివాసానికి చేరుకుని చర్చించారు.ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటంతో వివిధ రాష్ట్రాల్లో ప్రధానమైన ప్రాంతీయ పార్టీలను బిజెపి అక్కున చేర్చుకొంటుంది.దీంట్లో భాగంగా కర్ణాటకలో 28స్థీట్లలో జెడిఎస్‌తో పొత్తు పెట్టుకుని పోటీచేయాలని నిర్ణయించింది.ఈలోగా అయిదురాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందిన కేంద్రమంత్రులు ఖాళీచేయగా మిగిలిన శాఖలకు గాను కర్ణాటక నుంచి జెడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డి.కుమారస్వామిను కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకుని ఇక్కడ బిజెపి అత్యధిక సీట్లు గెలిచేలా వ్యూహం పన్నినట్లు సమాచారం.ఈమేరకు ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ దేవెగౌడతో చర్చించారు.తన కుమారుడికి కేంద్ర కెబినెట్లో చోటుకల్పిస్తే ఇరుపార్టీల పొత్తు కొనసాగుతుందని షరతు విధించారు. తదనంతరం కేంద్ర మంత్రి అర్జున ముండాను రాయభారానికి పంపారు. కర్ణాటకలోని అడవి గొల్లలు (కాడుకురుబ) ఎస్టీ జాబితాలోనికి చేర్చేలా దేవెగౌడతో చర్చించేందుకు వచ్చానని తెలిపారు.పాత మైసూరు ప్రాంతం జిల్లాల్లో సిద్దరామయ్య ప్రాతినిధ్యం వహించే కురుబ కులానికి దగ్గరగా ఉన్న అడవి గొల్లలకు ఎస్టీగా రిజర్వేషన్లు కల్పిస్తే సిఎం దూకుడుకు కళ్లెం వేయవచ్చన్న ఆలోచన కూడా ప్రధానికు ఉండి ఉండవచ్చు.

వ్యూహంలో భాగంగానే అటు కుమార స్వామిని కేంద్ర మంత్రివర్గంలోనికి తీసుకోవటం ఇటు కాడుకురుబ కులస్తులకు ఎస్టీ జాబితాలో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇవ్వటం ద్వారా ఒకె దెబ్బకు రెండు పిట్టలను తమ గూటికి చేర్చుకునేందుకు మోడీ ప్రణాళికగా చెబుతున్నారు. కుమారస్వామి కెబినెట్‌లో చేరతారన్న వార్తలు ఇవాళ భగ్గుమన్నాయి.

## అదృశ్యమైన బాలికలు సేఫ్

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్


**భోపాల్, జనవరి 7:** రాజధాని భోపాల్ శివారులో వసతి గృహం నుంచి అదృశ్యమైన 26 మంది బాలికలు క్షేమంగా ఉన్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించారు. రాజధానికి 20 కిలోమీటర్ల దూరంలోని పర్వాలియా ప్రాంతంలో ఉన్న అంచల్ బాలికల వసతి గృహం నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారన్న ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి వారు ఎక్కడున్నారో కనుక్కొన్నారు. ఈ సంఘటనపై సిఎం మోహన్ యాదవ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కనిపించకుండా పోయిన బాలికలను గుర్తించినట్లు తెలిపారు. అక్రమంగా నిర్వహిస్తున్న వసతి గృహాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్లు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వసతి గృహాలపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఛైర్మన్ ప్రియాంక్ కనుంగో ఈ వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ చేయగా బాలికలు అదృశ్యమైన విషయం వెలుగులోకి వచ్చింది. మొత్తం 68 మంది బాలికల్లో 26 మంది తక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తించారు. వసతి గృహం డైరెక్టర్‌ను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇంటిపై బెంగతోనే బాలికలు తమ నివాసాలకు వెళ్లారని భావిస్తున్నట్లు భోపాల్ రూరల్ ఎస్పీ ప్రమోద్‌కుమార్ సిన్హా మీడియాకు తెలిపారు. బాలికల అదృశ్యమైన వార్తలపై అంతకుముందు బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, తక్షణమే స్పందించిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 756 ఐదుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 756 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఐదుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,18,134కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,80,693మంది కోలుకోగా 4,049 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,392కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## పారిజాతగిరిలో గోదాదేవికి సారె సమర్పణ



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవ కార్యక్రమంలో భాగంగా 21వ రోజు ఆదివారం గోదాదేవి అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. గోదా అమ్మవారికి ఆలయంలో ఉన్న సమస్త దేవత మూర్తులకు చిన్న జీయర్ స్వామివారి ఆధ్యాత్మిక సేవా సంస్థ జంగారెడ్డిగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో సారె సమర్పించారు. స్వామి, అమ్మ వార్లకు నూతన వస్త్రాలు, వివిధ రకాలైన పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ అనేక రకాలైన నైవేద్యాలు పెద్ద ఎత్తున సమర్పించారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో గోదా అమ్మవారి ఉత్సవ మూర్తికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు. వికాస తరంగిణి అధ్యక్షురాలు కొల్లూరి శ్యామల, కేఆర్ఎస్‌వీవీ.అప్పారావు మాస్టారు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు దండు ధనరాజు, వాసవి సాయినగేష్ తదితరులు ఎపాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారు



నిడదవోలు జనవరి 7 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారిని ప్రత్యేక అలంకరణ భక్తులు దర్శించుకున్నారు .ప్రధాన అర్చకులు ఎస్ వి కే ఏ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం : 12,840/- అన్నదానం: 3757/- ప్రసాదం వలన: 13,900/ - ఇతరటికెట్స్:44,570/- మొత్తము. : 75,067/- ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు. ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ చైర్మన్ దేవులపల్లి రవిశంకర్ ధర్మకర్తలమండలి సభ్యులు గాజుల రంగారావు, పర్యవేక్షించారు.

## ఆచంటలో చంద్రబాబును కలిసిన పెన్మత్స వెంకట్



కైకలూరు జనవరి 7 (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో నిర్వహించిన రా కదిలిరా బహిరంగ సభలో కైకలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు పెనుమత్స వెంకటేశ్వరరాజు (వెంకట్)గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధమంగా చంద్రబాబు కు పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువాతో వెంకట్ సత్కరించారు.

## 18 సంవత్సరాలు వస్తే ఓటరే:కలెక్టర్ ప్రశాంతి



భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : పద్దెనిమిది సంవత్సరాలు నిండి ఓటు హక్కు నమోదు చేసుకుంటే ఓటరు కావచ్చని జిల్లాకలెక్టర్ ప్రశాంతి అన్నారు. ఓటు విలువను గుర్తు చేస్తూ ఓటు అనేది మన అందరి హక్కుఅన్నారు. ఉన్నత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఓటు అవకాశాన్ని పొందాలన్నారు. ఆన్లైన్లో లేక ఆఫ్ లైన్ లో దరఖాస్తు అందజేసి ఓటును నమోదు చేసుకోవచ్చునని చెప్పారు.

## నేటినుంచి అంగన్వాడీలు విధులకు రావాలి :మహిళాశిశు సంక్షేమ సాధికారతాదికారి సుజాతారాణి


భీమవరం జనవరి 7 ప్రభతవార్త : జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ఈ నెల 8వ తేదీన తమ తమ అంగన్వాడీ సెంటర్ నందు విధులకు హాజరు కావాలిలని మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారితాధికారిని సుజాతారాణిఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా నందలి మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ , మిని అంగన్వాడీ వర్కర్స్ ఆంధ్ర ప్రదేశ్ రాజపత్రము 6.1.2024 జి.ఒ. ఆర్.టి. నెంబర్ 2 మహిళా,శిశు సంక్షేమ శాఖ,6.1.2014 విడుదల లోని అంశాల ప్రకారం జిల్లాలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ 8.1.2024 తేదీన అందరూ తమ, తమ అంగన్వాడీ సెంటర్ నందు విధులకు హాజరు కావలసినదిగా జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి బి. సుజాతా రాణి ప్రకటనలో కోరారు. గడువు లోపు విధులకు హాజరు కాని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మిని అంగన్వాడీ వర్కర్స్ ప్రభుత్వం తీసుకునే చర్యలకుబాధ్యులవు తారని ఆశాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.





ఆచంటలో జరిగిన చంద్రబాబు నాయుడు సభకు నర్సాపురం నియోజవర్గం నుండి పొత్తూరి రామరాజు కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు నాయకత్వంలో దేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు తరులి వెళ్లారు. ప్రభాతవార్త నరసాపురం

పారిశుధ్య కార్మికుల సమ్మెతో పట్టణాలు పరిస్థితి దయనీయంగా మారింది. వీధులన్నీ కంపు కొడుతున్నాయి. అసలే దోమలపురాలుగా మారిన పట్టణాలు సమ్మెతో రోడ్లపై ముక్కు నోరు మూసుకుని నడవాల్సి వస్తుంది. కొన్ని వీధులైతే నరక కూ పాలుగా మారాయి. ప్రభాతవార్త నర్సాపురం



## ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి కార్యాచరణ తయారు చేయండి : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ





ప్రభాతవార్త-ఏలూరు : ఈ ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎన్ఆర్ఈజీఎస్ మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో చేపట్టాల్సిన 604 రకాల పనులలో ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి పంచాయితీ రాజ్ మూడంచెల వ్యవస్థలలో కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జిల్లా ప్రజా పరిషత్ నిధులతో చేపట్టిన పనులపై సమీక్షా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లతో జిల్లా ప్రజా పరిషత్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలు గురించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు చేసిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా మంజూరు కాబడి పనులు మొదలు పెట్టని వాటిని సత్వరమే ప్రారంభించి ఎన్నికలు నియమావళికి ముందుగానే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే మంజూరు కాబడి పనులు మొదలు పెట్టడానికి అవరోధాలున్న పనులను రద్దు చేయుటకు ప్రతిపాదనలను జిల్లా పరిషత్ కు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కెఎస్ఎస్.సుబ్బారావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్ష ఇంజనీర్ ఎంవివి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రామస్వామి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రమాకాంత రావు, శ్రీనివాస్, రమణమూర్తి, డిప్యూటీ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించండి

## ఆచంటలో చంద్రబాబు నాయుడు





**పెనుమంట్ర-ప్రభాతవార్త :** రేపు రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆచంటలో జరిగిన టిడిపి మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల్లో విశ్వాసనీయత కోల్పోయారని విమర్శించారు. గత ఎన్నికల ముందు ప్రత్యేక హెూదా తెస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో మద్యపాన నిషేధ అమల్ను చేస్తానని హామీ ఇచ్చినా వైఎస్ జగన్ బూమ్ బూమ్ తెచ్చారని అన్నారు. ఇప్పుడు నాసిరకం బ్రాండ్ల తెచ్చి, మద్యాన్ని 25 వేల కోట్లకు తాకట్టు పెట్టారని, ఇదా విశ్వాసనీయత అని ప్రశ్నించారు. వైకాపా నాయకులకు ప్రజలను ఓటు హక్కు అడిగే హక్కు లేదని అన్నారు. ఉద్యోగులకు సిపిఎస్ అమలు చేస్తానన్న వాగ్దానాన్ని అమలు పరచలేదని అన్నారు. అంగన్వాడి టీచర్లు ఆయాలు తమ న్యాయమైన సమస్యల కోసం ఆందోళన చేస్తుంటే ఈ ముఖ్యమంత్రి ఎస్మా ప్రయోగించడం దారుణం అన్నారు. వైకాపా ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో పేదలు మరింత పేదలకు దిగజారిపోతున్నారని అన్నారు. వైకాపాలో మంత్రులు ఎమ్మెల్యేలను తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలను తిట్టిందుకే నియమించారని ఎద్దేవా చేశారు. డయాఫ్రమ్ వాల్ అంటే తెలియని వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అని, జగనన్న వదిలిన బాణం ఆయన చుట్టూ తిరుగుతుందని విమర్శించారు. 2014లో తెదేపాకు పూర్తి ఆధిక్యం ఇచ్చారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా జనసేనకు పట్టం కట్టాలన్నారు. వైకాపా పాలనలో సమాజంలో ఏ ఒక్క వ్యక్తి సంతోషంగా లేడని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కాను అని మాయ మాటలు చెబుతున్నాడని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్ ఛార్జీలు పెంచమని చెప్పి ఇవాళ అన్నీ పెంచి రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, వ్యవస్థల్ని సర్వ



నాశనం చేశాడన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే మీటింగ్ పెడుతుంటే అడ్డుకున్నాడని విమర్శించారు. నాలుగేళ్లలో ఆక్వా రంగం మొత్తం కుదేలైందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 2 లక్షల ఎకరాల సాగు పెంచాం అని అన్నారు. ఇప్పుడు ఆక్వాకు మద్దతు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జోన్ల పేరు చెప్పి విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆక్వా రైతుకు రూ1.50కే యూనిట్ విద్యుత్ ఇస్తాం అని హామీ ఇచ్చారు. వైకాపా దోపిడీ వ్యవస్థపై పోరాటం చేస్తున్నామని అన్నారు. వైకాపా పాలనలో కౌలు రైతులు సంతోషంగా లేరని అన్నారు. రైతులకు గోనె సంచులు సకాలంలో ఇవ్వలేదన్నారు. అప్పుల్లో ఆంధ్ర రైతులు మొదటి స్థానంలో ఉన్నారని అన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రా మొదటి స్థానంలో ఉందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మళ్ళీ రైతు రాజ్యం తీసుకొస్తాం అన్నారు. పోలవరాన్ని 72 శాతం పూర్తి చేశానని, 2019 నుంచి పోలవరానికి గ్రహణం పట్టిందని అన్నారు. పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని అన్నారు. పోలవరానికి గ్రహణం పోవాలంటే జగన్ పోవాలన్నారు. ఈ జిల్లాకు మూడు పంటలకు నీళ్ళు ఇచ్చే బాధ్యత మాది అన్నారు. నిరుద్యోగులకు జాబ్ కాలెండర్ లేదన్నారు. అమరావతి విషయంలో ఊసరవెల్లి రాజకీయాలు చేశాడని అన్నారు. అమరావతి మన రాజధాని, ఇది తథ్యం అని అన్నారు. దేశంలో ఎక్కువ సంపద ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇష్టానుసారంగా దోపిడీలు చేసి ఆదాయం పెంచుకున్నారని వైకాపా ప్రభుత్వాన్ని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం లో ఒక్కరు కూడా సమర్థమైన మంత్రులు లేరని అన్నారు. బీసీల కోసం ప్రత్యేక కార్యక్రమం తీసుకొచ్చి, సామాజిక న్యాయం చేస్తామన్నారు. అమ్మకు వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ. 15 వేలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తాం అని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రపంచంతో అనుసంధానం చేస్తాం అని అన్నారు. పేదరిక నిర్మూలనే నా జీవిత ఆశయం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రహదారులన్నీ బాగు చేస్తామన్నారు.



## ఆట.. వేట..కోడి పందాలపై మొదలైన రగడ

### - ఆడతామంటున్న నిర్వాహకులు.. - అబ్బే.. అడ్డుకుంటామని ఖాకీలు
### - సంక్రాంతి మూడు రోజులు అవకాశం! - ఈ ఏడాది గెలుపెవరిది అనేది సస్పెన్స్!!



పోలవరం ప్రభాతవార్త : మళ్ళీ మొదలైంది.. అసలు ఉందా లేదా అనేది పక్కన పెడితే.. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా కోడి పందాలు జరిగే అవకాశాలు మెండుగానే ఉన్నాయని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ కోడిపందాలు జరగనివ్వబోమని అడ్డుకొని తీరుతామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అయితే ప్రతి ఏటా మాదిరిగానే సంక్రాంతి మూడు రోజులు పాటు కోడిపందాలు జరుగుతాయని నిర్వాహకులు ఘంటాపదంగా చెబుతున్నారు. పైగా ఈ ఏడాది ఎన్నికల సమయం కూడా కావడంతో మరొక రోజు అదనంగా కూడా పందాలకు అనుమతులు ఇస్తారని అంటున్నారు. ఇప్పటికే పలుచోట్ల కోడిపందాల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. అదే స్థాయిలో పోలీసులు కూడా తనిఖీలు చేపట్టి ఆ బరులను ధ్వంసం చేస్తున్నారు కేసులు నమోదు చేస్తున్నారు. సంక్రాంతి ముందు వరకు అంటే భోగి పండుగ ముందు రోజు వరకు ఈ హెూరాహెూరి సమరం జరిగే అవకాశాలు కనబడుతున్నాయి. తీరా పండుగ సమయానికి ప్రభుత్వ పెద్దలు చూసి చూడనట్లు వ్యవహరించాలని ఆదేశిస్తారు. దీంతో ఆ మూడు రోజుల పాటు కోడి కత్తి కట్టుకొని యుద్ధం చేయనుంది. ఇప్పటికే ఎక్కడెక్కడ కోడిపందాలు వేస్తున్నారు? ఏ సమయాల్లో వేస్తున్నారు? అంటూ ఆరా తీస్తూ పందెం రాయుళ్లు పరుగులు పెడుతున్నారు. ఇప్పుడే కాదు ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ వస్తుందంటే ఇతర రాష్ట్రాల నుంచి ఉభయగోదావరి జిల్లాలకు క్యూ కడుతుంటారు. ఎందుకంటే కోడిపందాలకు ఉభయ గోదావరి జిల్లాలు ప్రసిద్ధి. మామూలుగా సంక్రాంతి పండుగ అంటే అందమైన రంగవల్లులు.. గుమగుమలాడే పిండి వంటలు.. బంధువుల సందడి.. ఇలా ఉంటాయి. కానీ గోదావరి జిల్లాలో మాత్రం వీటన్నిటితో పాటు కోడిపందాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయి. అంతేకాదు గుండాట పేకాటకు స్థావరాలుగా కూడా ఈ బరులు వేదికగా మారుతాయి. మొత్తానికి ఒకవైపు పోలీస్ మరోవైపు కోడి యుద్ధానికి సిద్ధమయ్యాయి.



**ఆడనివ్వం:ఎస్సై...**

ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు పోలవరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ కోడిపందాలు జోధాలు ఆడనివ్వమని పోలవరం ఎస్సై తెలిపారు ఇప్పటికే పోలవరం పరిధిలో క్షుణ్ణంగా ఆయన తనిఖీలు చేపట్టారు. సుమారు 30 మంది పై బైండోవర్ కేసులు పెట్టామని ఎస్సై తెలిపారు. తమ సిబ్బందితోపాటు నిరంతరం పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు జోధాలపై పూర్తిగా నిగాసారించారు. సంక్రాంతి అంటే కుటుంబాలతో సంతోషంగా గడపాలని కోడిపందాలు జోద క్రీడలు వంటి వాటి జోలికి వెళ్ళకూడదని పోలీస్ చర్యలకు బాధితులు అవ్వకూడదని ఎస్ఐ పవన్ కుమార్ కోరారు

# పబ్లిక్ హెల్త్ బ్లాక్‌కు మంత్రి శంఖుస్థాపన

అత్తిలి – జనవరి 7( ప్రభాత వార్త ):అత్తిలి పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పబ్లిక్ హెల్త్ బ్లాక్ నూతన భవనం నిర్మాణానికి రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు శంఖుస్థాపన చేశారు. ఈ భవనం వలన ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. వైసీపీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ , మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ ,అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాబీబుద్ధీన్ ,మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మద్దాల శ్రీనివాస్ ,సేవదళ మండల అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు , బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు పాల్గొన్నారు.వైద్యాధికారి కే. నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా పేదలందరికీ ఆరోగ్యం

చాట్రాయి, జనవరి 7, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పేదలందరికీ ఆరోగ్యాన్ని అందించాలని దృఢ సంకల్పంతో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ ఓ ఆర్ డి మురళీకృష్ణ అన్నారు. చాట్రాయి మండలం కోటపాడు చీపురుగూడెం గ్రామాలలో వికసత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలకు ఎన్నో రకాలుగా మేలు జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మచారి మాట్లాడుతూ విద్య అభివృద్ధి కోసం కూడా కేంద్ర ప్రభుత్వంనిధులు కేటాయిస్తుందని చెప్పారు.మండల బిజెపి అధ్యక్షులు ఓబిళ్ళలేని రాజా, గడ్డం సంజీవరెడ్డి, పోతిరెడ్డిపల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలో గోటితో తలంబ్రాలు ఏర్పాటు కార్యక్రమం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానంలో తెలంగాణా రాష్ట్రం భద్రాచలంలో వేంచేసియున్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఏప్రియల్ 1న జరగు శ్రీస్వామివారి కళ్యాణానికి వినియోగించే గోటితో వలచిన తలంబ్రాలు ఏర్పాటు కార్యక్రమం ఆదివారం జరిగింది. జంగారెడ్డిగూడెం శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో స్వామివారి కళ్యాణానికి వినియోగించడానికి గోటితో వలిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి పాల్గొన్నారు. వీరితో పాటు ఆలయ ఏఈవో, దేవస్థానం అర్చక సిబ్బంది, వేద పండితులు పాల్గొన్నారని మద్ది దేవస్థాణం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు.

## వేగ నియంత్రణకు డ్రమ్ములు ఏర్పాటు. ఎస్సై ఎన్ చంటిబాబు



ఆగిరిపల్లి జనవరి 7 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నూజివీడు సీఐ పీ బాల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు సిబ్బంది రహదారి భద్రతా ప్రమాణాలలో భాగంగా ప్రమాదాల నివారించుటకు మండలంలో బ్లాక్ స్పోర్ట్స్ గుర్తించడం జరిగిందని ఎస్ఐ ఎన్ చంటిబాబు తెలిపారు. బ్లాక్ స్పాట్స్ వద్ద వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు అరికట్టుటకై రేడియం స్టిక్కరింగ్ తో డ్రామాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై సూచించారు.

## నిడదవోలులో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



నిడదవోలు జనవరి 7 (ప్రభాతవార్త) : రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నిడదవోలు పురపాలక సంఘంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు సమ్మె 5 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు రేఖా భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు 2021 నుండి ఇవ్వవలసిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకి అప్పలరాజు బొత్స ముద్దుకృష్ణ బండారు రాంబాబు కారంకి వెంకటేష్ బంగారు జగ్గమ్మ కాకి లక్ష్మి దుర్గ మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## క్రికెట్ కిట్లను అందజేసిన మొడియం శ్రీనివాసరావు



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి:7 : ఆధునిక కాలంలో యువత చెడు వ్యసనాలకు పోకుండా క్రీడలు కుటుంబ ఆప్యాయత ల వైపు మొగ్గు చూపాలని పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు అన్నార ఆదివారం ఎల్ ఎన్ డి పేట గ్రామానికి చెందిన యువతకు శ్రీనివాసరావు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో తమ సత్తా చూపించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని , చదువులలో కూడా మంచి ఉత్తీర్ణత సాధించాలని యువకులకు పలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన దాడులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
### - మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య డిమాండ్

నూజివీడు,జనవరి08 ప్రభాతవార్త : నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అ ప్పారావు కార్యాలయంలో ఆదివారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చెందిన ఇరువర్గాల మధ్య జరిగిన దాడులు, కత్తులతో దాడులు చేసుకోవడం వంటి సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేయాలని నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటువంటి విష సంస్కృతిని పోలీసులు ఉక్కుపాదంతో అణిచివేయాలని కోరారు. ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని, అనంతరం నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కత్తులు తో దాడులు చేసుకునే సంస్కృతి నూజివీడులో గతంలో ఎన్నడూ లేదని, దీనిని ఆదిలోనే తుంచి వేయాలని సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వాణిజ్య స్థలాన్ని వ్యక్తిగత ప్రచారాలకు వాడుకోవడం పై పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య డిమాండ్ చేశారు.

## కర్ణాటక రాష్ట్రానికి చెందిన దంపతులకు శిశు గృహ బాలిక దత్తత ఆందింపు



ప్రభాతవార్త–ఏలూరు : కర్ణాటక రాష్ట్రానికి చెంది పిల్లలు లేని దంపతులకు ఏలూరులోని శిశు గృహలో పెరుగుతున్న బాలికను మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమక్షంలో దత్తతకు ఇచ్చారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 16 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికను కర్ణాటక కు చెందిన హరీష్ కె.పుష్పాల దంపంతులకు దత్తత అందజేశారు. ఈ సందర్భంగా దత్తత ధ్రువపత్రాలను వారికి కలెక్టర్ అందజేశారు. 16 సంవత్సరాల వయస్సు గల బేబీ సిరి అనే బాలికను కర్ణాటకకు చెందిన దత్తత అర్జీదారీలు హరీష్.కె మరియు పుష్ప దంపతులు 2020 సంవత్సరంలో బాలిక కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. హరీష్ పంచాయతీ రాజ్ శాఖలో పని చేస్తుండగా పుష్ప గృహిణిగా వున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ యవ్వన దశకు చేరుకుంటున్న బాలికలను దత్తత పొందే తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించి వారిని సన్మార్గంలో నడిచే విధంగా పెంచాలని సూచించారు. వారిపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమన్నారు. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ లో ఆశ్రయము పొందుతున్న అనాధ పిల్లలు దత్తత వెళ్లడానికి ఇష్టపడిన వారిని కారా నియమ నిబంధనల ప్రకారము చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఉత్తర్వులు ద్వారా దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారాతధికారి కె.పద్మావతి, జిల్లా బాలల సంరక్షణా అధికారి సిహెచ్.సూర్య చక్ర వేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, శిశు గృహ మేనేజర్ భార్గవి పాల్గొన్నారు.

## పెదనింద్రకొలనులో అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

నిడమర్రు, జనవరి 7, ప్రభాతవార్త : మండలంలోని పెదనింద్రకొలను గ్రామంలో అయోధ్య శ్రీరాముని పూజిత అక్షింతల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వాన పత్రంతో పాటు అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కోలాట నృత్యబృందం నృత్య ప్రదర్శన, మంగళవాయిద్యాల మధ్య ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో రామభక్తులు వేగేశ్న వెంకట సుబ్బరాజు, ఉదయగిరి పవన్‌కుమార్, బండారు హనుమంతరావు, పుప్పాల కొండయ్య, బేవర అప్పారావు, యాతం నాని, బేవర రాంబాబు, చిరుమిల్లి రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం జీవో కాపీలు దగ్ధం



నిడమర్రు, జనవరి 7, ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమ్మెకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జీవో నెం.2ను జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం నిడమర్రులో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి, జీవో ప్రతులను దగ్ధం చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు సీపీఎం మండల కమిటి మద్దతు తెలియజేసింది. అంగన్‌వాడీ మండల కమిటి సభ్యులు కోనా జయమ్మ, ఆర్.రామలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం 26 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదని, కార్మికులను బెదిరించడం కోసం అనేక ప్రయత్నాలు చేసి, ఇప్పుడు ఎస్మా చట్టాన్ని వెంటనే రదుద& చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయు జిల్లా నాయకుడు నారపల్లి రమణారావు, కోనా శ్రీనివాసరావు, గవర సత్యనారాయణ, సుభాషిణి, వెంకటలక్ష్మి, కేవీ.సత్యవతి, ఎస్‌కే.రబియా, కుమారి, సబీనా, అరుణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రచయిత పడాల శతజయంతి ఉత్సవాలు



గణపవరం ప్రభాతవార్త జనవరి 7: ప్రఖ్యాత పేరు పొందిన రచయిత పడాల రామారావు తెలుగు భాష ప్రోత్సాహానికి ఎంతో కృషి చేసిన వ్యక్తిని గణపవరం గ్రామానికి చెందిన సాహిత్య పోషకులు, రుద్రరాజు ఫౌండేషన్ చైర్మన్, గణపవరం వర్తక సంఘం అధ్యక్షుడు రుద్రరాజు వెంకట సూర్యనారాయణ రాజు( ఆర్ వి ఎస్ రాజు) అన్నారు. పడాల రామారావు శత జయంతి కార్యక్రమాన్ని కందుకూరి వీరేశలింగం ఆస్తిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజమండ్రిలో శనివారం సాయంత్రం జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు జీవిత సాహిత్యం పుస్తకం ఆవిష్కరణ సభ జరిగిందని ఈ సభకు బెంగుళూరు సాహిత్య అకాడమీ వారు తెలుగు భాష పోషక కి అభివృద్ధిస్తూ మరిన్ని తెలుగువారి ప్రోత్సకా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం కమిటీ వారు ఆర్ఎస్ రాజుకు సన్మానం చేశారు.


**సప్తగిరి గ్రామీణ బ్యాంక్**

చాట్రాయి శాఖ, ఫోన్.నెం. 8886644792

**బంగారు నగల వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది మా బ్రాంచి నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకున్న ఈ క్రింది రుణ గ్రహీత ది.23.01.2024 మధ్యాహ్నం 2 గంటలలోపు అసలు వడ్డీ మరియు బ్యాంకు ఖర్చులు మొత్తం చెల్లించి విడిపించుకొనవలెను. లేని యెడల అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ క్రింది ఋణ గ్రహీతకు నోటీసులు పంపటం జరిగినది. ఏ కారణం చేతనైన నోటీసు అందని వారు అదే ఆఖరి నోటీసుగా భావించి తమ నగలు విడిపించుకొనవలెను. వేలం వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. ఈ వేలములో పాల్గొనదలచిన వారు రూ.10వేలు ధరావత్తు చెల్లించి మా బ్యాంకు నియమ నిబంధనలకు కట్టుబడి వేలంలో పాల్గొనవలెను.

| వ.నెం. | ఖాతాదారుని పేరు చిరునామా | మొత్తం గ్రాములు |
|---|---|---|
| 1. | జుజ్జూరి వెంకటేశ్వరరావు S/o పుల్లయ్య చాట్రాయి గ్రామం | 56.800 గ్రాములు |
| 2. | సాదం రమేష్ S/o గోవర్ధన్ చిత్రపూర్ గ్రామం | 13.600 గ్రాములు |

చాట్రాయి మండలం,
చాట్రాయి మండలం

తేది: 23.01.2024
స/o- బ్రాంచి మేనేజరు, చాట్రాయి


## ఆర్య వైశ్య సంఘాల చే సంక్రాంతి సంబరాలు.

అత్తిలి – జనవరి 7( ప్రభాత వార్త ):తణుకు ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఆర్యవైశ్య భవనంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు .వెరైటీ చీర కట్టు, ముగ్గులు పోటీలు, సంక్రాంతి రుచులు, గాలిపటాల అలంకరణ ,సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీ డిప్పులు ,హౌసీ, వివిధ రకాల కల్చర్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు .వంటలు పోటీ లకు న్యాయ నిర్ణయతగా నండూరి సవిత ,వెరైటీ చీర కట్టుకు వావిలాల సరళ దేవి న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు .పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రెసిడెంట్ చంద్రిక ,సెక్రెటరీ ఉమా ,ట్రెజరర్ శేషకుమారి, మహిళా సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూజివీడు ఎమ్మెల్యే ఇంటి వద్ద వైసిపి కౌన్సిలర్లు కత్తులతో ఒకరిపై మరొకరు దాడి



నూజివీడు, జనవరి08 ప్రభాతవార్త: స్థానిక ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు నివాస గృహం వద్ద ఆదివారం సాయంత్రం వైసీపీ కౌన్సిలర్లు ఒకరిపై మరొకరు కత్తులతో దాడి చేసుకున్న సంఘటన జరిగింది. నూజివీడు పట్టణానికి చెందిన వైసిపి కౌన్సిలర్లు మేకల అనిల్ ,రామగిరి రంగబాబు వీరి ఇరువురు పార్టీ ఆఫీస్ , ఎమ్మెల్యే ఇంటి వద్ద ఫ్లెక్సీలు పెట్టుకునే స్థలం విషయంలో నేను ఫ్లెక్సీలు కట్టిన చోట మీరు ఫ్లెక్సీలు పెట్టరాదు అంటూ రెండు వర్గాల వారు ఎమ్మెల్యే ఇంటి వద్దనే ఘర్షణ పడగా ఫ్లెక్సీలు కట్ చేసే బ్లేడుతో దాడి చేసుకోగా రాధాకృష్ణ, సందీప్ , అప్పారావు అను ముగ్గురికి గాయాలైనాయి . బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని వారు డిశ్చార్జ్ అయినట్లు వైద్యులు పేర్కొన్నారు. బాధితులు ఎటువంటి కేసులు అవసరం లేదని పార్టీ నాయకులు వివాదాన్ని సెటిల్ చేస్తారని చెప్పటంతో కేసులు విరమించుకొన్నారు.

## వాలంటీర్ల వల్లే నవరత్నాలు అమలు : మంత్రి కారుమూరి



అత్తిలి – జనవరి 7( ప్రభాత వార్త ):గ్రామ సచివాలయం వాలంటీర్లు వల్లనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను నూరు శాతం విజయవంతంగా అమలు అవుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి లయన్స్ క్లబ్ లో వాలంటీర్లు కు నూతన సంవత్సర కానుకగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నో ఆశలతో వాలంటీర్లు వ్యవస్థను ప్రవేశ పెట్టారని, వారి వల్ల ధళారీ వ్యవస్థ అంతరించిందని అన్నారు. అవినీతి అంతమైందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చేలా అర్హులైన లబ్ధిదారులకు నవరత్నాలు అమలు చేసిన ఘనత వాలంటీర్లదే అని అన్నారు. ఈ కార్యక్రమం లో అత్తిలి గ్రామ సర్పంచ్ గంటా విజేత , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి గంటా నాగరాజు ,పెచ్చెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..తొలుత గ్రామ సర్పంచ్ గంటా విజేత కి మంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవిని అలంకారంగా మార్చుకున్నారు
## - మాజీ ఎమ్మెల్యే రామకోటయ్య



చాట్రాయి, జనవరి 7, ప్రభాతవార్త : ప్రజలతో ఓట్లు వేయించుకుని విజయం సాధించిన తర్వాత పదవులతో పెత్తనం చలాయిస్తున్నారని నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య అన్నారు. చాట్రాయి మండలంలోని సోమవరం,కొత్తగూడెం, తుమ్మగూడెం, కృష్ణారావు పాలెం తదితర గ్రామాలలో ఆయనకు మద్దతు తెలుపుతున్న వారిని సాదరంగా ఆహ్వానించారు. సోమవరం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రతికంటి రామచంద్రరావు తన అభిమానులతో రామకోటయ్యకు మద్దతు తెలిపారు. పెద్ద ఎత్తున మద్దతు పలుకుతూ రామకోటయ్యకు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పురాతన చరిత్ర కలిగిన సోమవరం రామాలయానికి 7 ఎకరాలు భూమి ఉన్నప్పటికీ బోరు మోటర్ లేకపోవడంతో పంటలు పండటం లేదని పూజారి జీతభత్యాలకు ఇబ్బంది కరంగా మారిందని రామచంద్రరావు తన అనుచరులు రామకోటయ్యకు వివరించగా తక్షణమే బోరు వేసి మోటారు బిగించాల్సిందిగా దానికి సంబంధించిన పైకాన్ని తానే చెల్లిస్తానని చెప్పారు. రాముడికి సేవ చేయటం అదృష్టంగా భావిస్తున్నానని రాముడు సమక్షంలో ఇంత మంది తనకు మద్దతు తెలపటం ఆనందంగా ఉందని చెప్పారు. కొత్తగూడెం తుమ్మ గూడెం గ్రామంలో కూడా భారీగా మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ఓట్లు వేయించుకొని పదవులు పొంది అభివృద్ధిని విస్మరించి వాటిని అలంకారంగా మార్చుకున్నారని విమర్శించారు. ఎంతో నమ్మకంతో ప్రజలు ఓట్లు వేస్తే ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పెత్తందారీ విధానానికి స్వస్తి పలకాలనే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని దీనికి మీ సంపూర్ణ మద్దతు అవసరమని చెప్పారు. గతంలో తాను 2009లో శాసనసభ్యుడిగా ఎన్నికైనప్పుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని చెప్పారు. అదేవిధంగా తిరిగి విజయం సాధిస్తే పేదల బతుకులలో వెలుగు నింపేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారా సుందరం రామకోటయ్య అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# రోడ్లపైకి రొయ్యల చెరువు నీరు



నిడమర్రు, జనవరి 7, ప్రభాతవార్త : నిడమర్రు – బువ్వనపల్లి వెళ్ళే ప్రధాన రహదారిపైకి రొయ్యల చెరువు నీరు చేరుతుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే రహదారిపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితిలో ఆ గోతుల్లో నీరు చేరడంతో ద్విచక్రవాహనదారులు, ఆటోవాలాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నీరు రావడానికి రోడ్డుకి, చెరువుకు మధ్యలో నీరు వెళ్లడానికి ఏర్పాటు చేయకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. చెరువు గట్టునే రోడ్డుకు ఆనుకుని వేయడంతో చెరువు నిండి నీరు పొంగి రోడ్లపైకి వస్తున్నాయి. దీన్ని పట్టించుకనే నాధులు లేరు. అసలే ఈ రహదారిపై ప్రయాణం అంతంత మాత్రంగానే ఉంది. పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఆ గోతుల్లో నీరు నిండిపోవడంతో ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఆ గోతుల్లోని నీరు బయటకు వెళ్ళే మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## ఘనంగా వంగవీటి రంగ విగ్రహం ఆవిష్కరణ



కొయ్యలగూడెం ప్రభాతవార్త జనవరి,:7 : పేద ,బడుగు బలహీనవర్గాల వారి కోసం వంగవీటి రంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని వంగవీటి రాధాకృష్ణ చెప్పారు కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి రంగా విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాధా ముందుగా పరింపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొయ్యలగూడెం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన 15 అడుగుల రంగా విగ్రహాన్ని పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మాగంటి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి గురునాథరావు లతో కలసి ఆవిష్కరించారు. కాపు సంఘ నాయకులు ఏర్పాటు చేసిన గజమాలను రంగా విగ్రహానికి వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలలో ఎదుగుదల కోసం కులాలను అడ్డుపెట్టుకోకుండా పేద ప్రజల కోసం పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, కాపు సంఘ నాయకులు దుగ్గిన శ్రీనివాసరావు, తాడికొండ మురళీకృష్ణ, సంకు మధు, నక్క బాబి, పైడి ముక్కల కృష్ణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గంటా మురళి, గంగిరెడ్ల మేఘలాదేవి, డీకే డి సత్యనారాయణ, కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ యు వి రవి ప్రకాష్



భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : కోడిపందాలు, పేకాట, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర, రాష్ట్ర మరియు సుప్రీంకోర్టు ఆదేశానుసారం జిల్లాలో కోడిపందాలు మరి పేకాట నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవని ఎటువంటి వదంతులు నమ్మవద్దని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు వి రవి ప్రకాష్ తెలిపారు. కోడిపందాలు, పేకాట, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందాలు కాసి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన ఆయా కుటుంబాల జీవనవిధానం అస్తవ్యస్తం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి చిన్నచిన్న దొంగతనాలు చేయటానికి సైతం వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే లిసంబంధిత పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100, 112 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 9154965935లి నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.

## జాతీయ రహదారి రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఎక్కడ?

ప్రభాతవార్త కొయ్యలగూడెం జనవరి:7 : కొయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామం మీదగా వెళుతున్న ప్రధాన జాతీయ రహదారి రోడ్డు నిర్మాణం అంతా నాసిరకం గా నిర్మించి ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు .నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేసారు .కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన రహదారి ' డ్రైన్లు . కల్వర్టులు . అన్ని పనులు లో డొల్లతనం కనిపిస్తుంది. 16 నెలలు గా నత్త నడకగా సగం సగం పనులు చేస్తూ రూ వీటిని పర్యవేక్షించ వలసిన ఉన్నత అధికారులు గాని రాజకీయ నాయకులు గాని కాంట్రాక్టర్లు గాని ఇంత విలువైన పనులు చేయించ వలసిన %చీ౦% అదారిటి అదికారులు గాని ఇప్పటి వరకు వచ్చిన దాఖాలాలు లేవు. అసలు ఇప్పటి వరకు చేసిన పనుల నాణ్యత ను తనిఖీ చేయవలసిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఎక్కడ అని ప్రజలు అంటున్నారు .లంచాలకు కక్కుర్తి పడి విలువైన రహదారి విస్తరణ పనులు గాలికి వదిలేసారు .రహదారి నిర్మాణం లో భాగంగా నిర్మించిన రోడ్డ్ మద్యలో డివైడర్ కారణంగా రహదారి ఇరుకుగా మారి విపరితమైన ట్రాఫిక్ జామ్ అవుతున్నాయి .నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి . స్థానిక పెద్ద రామాలయం హైస్కూలు రోడ్ కల్వర్ట్ నిర్మించి 15 రోజులు అయింది. ట్రాక్టర్ వాహనాలు తిరగగానే కుప్ప కూలిపోయింది నాణ్యత లేని నిర్మాణాలకు నిదర్మ నంగా నిలిచింది. పైగా రోడ్డ్ వేసిన 6 నెలలో మొత్తం రోడ్డ్ అంతా కుంగిపోయి గుంతలు పడ్డాయి. మూడు లేయర్లుగా వేయవలసిన రోడ్డ్ రెండు లేయర్లు తో సరిపెట్టి కాంటాక్టర్ బిల్లు చేయించు కోవడంలో అంతరం ఏమిటి అనిప్రజలు వాపోతున్నారు. అధికారులు నాణ్యతలేని పనులు చేయించడం ఎందుకు. నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణ అనేది ఎక్కడ



అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ప్రజా ధనం ఇలా దుర్వినియోగం అవ్వల్సిందేనా అని ప్రశ్నిస్తున్నారు.

## నిడదవోలులో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

నిడదవోలు జనవరి 7 (ప్రభాతవార్త) : రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నిడదవోలు పురపాలక సంఘంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు సమ్మె 5 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు రేఖా భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు 2021 నుండి ఇవ్వవలసిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకి అప్పలరాజు బొత్స ముద్దుకృష్ణ బండారు రాంబాబు కారంకి వెంకటేష్ బంగారు జగ్గమ్మ కాకి లక్ష్మి దుర్గ మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలి
### - ఎస్సై నాగరాజు

నిడదవోలు జనవరి 7 (ప్రభాతవార్త) :తెలుగు ప్రజలందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా సుఖ సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగను సాంప్రదాయాలకు అనుగుణంగా దూర వ్యసనాలకు దూరంగా సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తూ సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరు జరుపుకోవాలని నిడదవోలు టౌన్ ఎస్ఐ పి నాగరాజు అన్నారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .ఈ సమావేశానికి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ల రాజా రామ్మోహన్ రాయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా కోడిపందాలకు దూరంగా ఉండాలని మద్యానికి దూరంగా ఉండాలని వేగంతో డ్రైవింగ్ చేయకూడదని సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని ఆయన ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అధ్యక్షుడు రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో వాకర్స్ క్లబ్



బెస్ట్ క్లబ్ గా అవార్డు సాధించినట్లు ఆయన తెలిపారు. నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు ఈ గుర్తింపు లభించిందని సహకరించిన సభ్యులకు ప్రోత్సహించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ గవర్నర్ కృష్ణమూర్తి కె రంగారావు సానెపు వెంకట సుబ్బారావు కాళ్ళ రాంబాబు మాజేటి నరసింహమూర్తి సీనియర్ వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## 10న సంక్రాంతి సంబరాలు-2024



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తపన ఫౌండేషన్ సహకారంతో జేఆర్జీ డిజిటల్ కేబుల్ నెట్వర్క్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు -2024ను ఈ నెల 10న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నామని జేఆర్జీ డిజిటల్ కేబుల్ నెట్వర్క్ మేనేజింగ్ డైరెక్టర్ పాలపర్తి శ్రీనివాస్ తెలిపారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం ఎండీ పాలపర్తి శ్రీనివాస్ విలేఖర్లతో మాట్లాడారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, ఈటీవీ జబర్దస్ట్ షో నటీనటీమణులు, ఈటీవీ షో డ్యాన్సర్లచే ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సంక్రాంతి సంబరాలు సందర్భంగా శ్రీనివాసపురం రోడ్డులోని రాములమ్మ చెలక వేదిక జరగనున్న ఈ కార్యక్రమంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు మొదటి విజేతకు రూ. 10వేలు, రెండవ విజేతకు రూ. 7500లు, మూడవ విజేతకు రూ. 5వేలు అందజేయనున్నట్టు వివరించారు. మరికొన్ని కన్సొలేషన్ బహుమతులు ఉన్నాయన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే ప్రతీ మహిళకు అందమైన శారీ బహుమతిగా అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి, తిలకించే వారికి ఏ విధమైన ప్రవేశ రుసుము లేవని, ఉచితంగా కుటుంబ సభ్యులతో తిలకించాలని కోరారు. తెలుగు వారి సాంప్రదాయం అందరికీ ఆదర్శంగా జరిగే ఈ సంక్రాంతి సంబరాల్లో మహిళలకు ముగ్గుల పోటీలతో పాటు భోగి మ ంటలు, భోగిపళ్ళు, కోలాటం, క్లాసికల్ డ్యాన్సులు, గంగిరెద్దుల ఆటలు, గొబ్బిళ్ళు, డాగ్ షోలతో పాటు మరెన్నో పోటీలు ఏర్పాటు చేశామన్నారు. గత 30 ఏళ్ళుగా టీవీ ద్వారా ఈ ప్రాంతంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సామాజిక, మహిళ, సాంస్కృతిక కార్యక్రమాలు గురించి వివరించారు. 15 ఏళ్ళుగా సంక్రాంతి సంబరాలను దాతలు, ప్రముఖుల సహకారంతో నిర్వహిస్తూ సంక్రాంతి విశేషాలను వివరించామన్నారు. ఈ ఏడాది తపన ఫౌండేసన్ నిర్వాహకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి సహకారంతో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. కేబుల్ టీవీ మేనేజర్ హనుమాన్ కుమార్, అజయ్‌ల తనకెంతో సహకారం అందించారన్నారు. 10వ తేదిన ప్రేక్షకులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరించారు. బవిరిశెట్టి మురళీ, డాక్టర్ రాజాన పండులకు అభినందనలు తెలిపారు. సమావేశంలో కేబుల్ టీవీ మేనేజర్ హనుమాన్ కుమార్, అజయ్‌లు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు రూ.3 వేలు సంక్రాంతి కానుక అందజేసిన సీఎం జగన్ : మేయర్ నూర్జహాన్



ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ దారులకు నెలకు 3 వేల రూపాయలు పెంచి క్రిస్టమస్,సంక్రాంతి పండుగ రోజుల్లో పేద వాళ్ళ ముఖాల్లో సంతోషాన్ని నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ఈ నెలలో కొత్తగా మంజూరైన పెన్షన్ దారులకు మేయర్ నూర్జహాన్ పెదబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు 3 వేల రూపాయల పించన్ ను పంపిణీ చేశారు. గత ప్రభుత్వాలు చేసిన అప్పులతో రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. అయినప్పటికీ పేదలకు ఇచ్చిన మాట తప్పకుండా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అంద చేస్తున్నారన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ నెల 281 కొత్త పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ 79 సచివాలయాల పరిధిలో ప్రతి నెల 29 వేల 664 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 90 లక్షల రూపాయలు పెన్షన్ల రూపంలో ప్రజలకు పెద్ద మొత్తంలో అందజేస్తున్న ఘనత మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నానికి దక్కిందని నూర్జహాన్ పెదబాబు అన్నారు. 50వ డివిజన్ పరిధిలో ఈ నెల క్రొత్తగా 14 పెన్షన్లు మొత్తంగా ప్రతి నెల 617 మంది లబ్ధిదారులకు 18 లక్షల 51 వెయ్యి రూపాయలు ప్రతి నెల అందజేస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద కొడుకులా పేదలకు భరోసా కల్పించారన్నారు. లబ్ధిదారులందరూ మీ జీవితంలో ఎప్పుడూ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్చిపోకుండా మళ్ళీ ఆయన సీఎం అవ్వాలని పెద్ద మనసుతో మీరంతా ఆశీర్వదించాలని మేయర్ నూర్జహాన్ పెదబాబు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గవరపేట నాయుడు, సింగ్, శివ, మానుకొండ శ్రీను, కుమారి, రమణ, నక్కకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయిలో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి పంచాయతీలోని మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంఘటనలో ఆ గ్రామంలోని దళితులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ద ఈంతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అంబేద్కర్ విగ్రహం ముక్కు, కళ్ళు, వేళ్ళను ధ్వంసమయ్యాయి. శనివారం రాత్రి ఈ విగ్రహం సమీపంలో ఉన్న బ్రాందీ షాపులో నలుగురు యువకులు మద్యం సేవించి ఈ విగ్రహాన్ని ధ్వంసం చేశారన్న ఆరోపణలు వినవచ్చాయి. జంగారెడ్డిగూడెం సీఐ రాజేష్ తాడువాయి వచ్చి అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించారు. అనుమానంతో నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు సమాచారం. మెయిన్ రోడ్డుపై ఉన్న ప్రభుత్వ బ్రాందీ షాపును వెంటనే మూయించాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్రాందీ షాపు తెరవేలు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు.

## నరేంద్ర స్వామి, వేణుగోపాల స్వామి వార్ల దేవస్థానము
### ముఖ మండపం పున: నిర్మాణం



పోడూరు (యలమంచిలి ), జనవరి-07, ప్రభాతవార్త: : యలమంచిలి మండలం కాజ గ్రామంలో సుమారు రూ. 75 లక్షల రూపాయలతో శ్రీ నరేంద్ర స్వామి, వేణుగోపాల స్వామి వార్ల దేవస్థానము ముఖమండపం పున: నిర్మాణం మరియు ఆలయముల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత విశ్వనాథ, పాలకొల్లు వైకాపా నియోజకవర్గ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద్ ప్రకాష్, రాష్ట్ర అర్బన్ రూరల్ ఫైనాన్స్ డైరెక్టర్ వనం కల్యాణి, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ యాడ్ల తాతాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార దత్తాత్రేయ వర్మ, ద్వారకతిరుమల దేవస్థానం చైర్మన్ వేంద్ర త్రినాథ్, జెడ్పిటిసి నడపన గోవింద్ రాజ్ నాయుడు, మండల పరిషత్ అధ్యక్షులు రావూరి వెంకటరమణ బుజ్జి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పండు, గ్రామ సర్పంచ్ లు పాలంకి శ్రీను, గుబ్బల వేణు, సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు వల్లభు నరసింహ రావు , జిల్లా కార్యదర్శి బోనం బల్లివెంకన్న, జె సి ఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కర్ రావు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు చెర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన అవసరం .. ఆర్డీవో శ్రీనివాసులు రాజు




భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : ప్రతిఒక్కరు ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు అన్నారు. భీమవరం తబితా వృద్ధ ఆశ్రమంలో రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో ఓటు హక్కు ఏ విధంగా వినియోగించుకోవాలి అనే విషయమై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన డమ్మి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరికి ఈవీఎంల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 18 ఏళ్ళ వయస్సు ని%శీ%డిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. ఓటు హక్కు పొందడం, వినియోగించుకోవడంపై అవగహన పెంచుకోవడంతో పాటు మిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాలని అన్నారు. అనంతరం ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా సందర్శకులకు వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ లు ఉంటాయని తహశీల్దార్ వై రవికుమార్ వివరించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని ఈవీఎంలపై నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, అల్లు రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతే జనసేన పార్టీకి వెన్నుముక

నిడమర్రు, జనవరి 7, ప్రభాతవార్త : అన్ని పార్టీల కంటే యువత జనసేన పార్టీలోనే ఎక్కువగా ఉన్నారని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. ఆదివారం ఉ ంగుటూరు మండలం నారాయణపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఐటీ వింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ ప్రతీ ఒక్కనిరూ పార్టీకి సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాలలో పవన్ కళ్యాణ్ సేవా కార్యక్రమాలను, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. సోషల్ మీడియా ద్వారా మెరుగైన సమాచారాన్ని తీసుకెళ్ళాలని, పార్టీ సింబల్ గాజు గ్లాసు గుర్తును ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ ఐటీ వింగ్ బలంగా పనిచేస్తుందని, గ్రామ స్థాయి నుంచి ఐటీ వింగ్ కమిటీలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఐటీ వింగ్ నియోజకవర్గ సమన్వయకర్త అయితం ప్రసాద్, గ్రామ స్థాయి ఐటీ వింగ్ కోఆర్డినేటర్లు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## సైన్స్ తోనే సమాజం అభివృద్ధి... డి ఈ ఓ, వెంకటరమణ




భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : సైన్స్ ను ప్రోత్సహించండి... సైన్స్ తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ఉపాధ్యాయులను కోరారు. విష్ణు స్కూల్లో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు బహుమతి ప్రధానోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నేను ఏ పాఠశాలను సందర్శించిన వెనుకబడిన సి, డి తరగతుల విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ఉత్తీర్ణులు చేయాలని చెబుతానన్నారు. తాను పనిచేసిన విజయనగరం ప్రాంతంలో చేతబడి, చిల్లంగి వంటి మూఢనమ్మకాలు ఉండేవని వాటిపై జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు వీధి నాటకాలను సైతం జన విజ్ఞాన వేదిక ప్రదర్శించేదన్నారు.. జిల్లాలో జనవిజ్ఞాన వేదిక సైన్స్ పోటీలను నిర్వహించడం సైన్స్ ప్రచారం చేయడం అభినందనీయం అన్నారు విజ్ఞానమును పంచడం,పెంచడం ద్వారానే వ్యక్తుల అభివృద్ధి సమాజం అభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యాదాత, బాంబే స్వీట్స్ అధినేత బాపిరాజును ఆయన అభినందించారు.పోటీలలో గెలుపొందిన పలువురికి ఆయన జ్ఞాపికలు అందించారు. ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ పోటీలో పాల్గొన్నవారు తమకు బహుమతులు ,ర్యాంకులు రాలేదని నిరుత్సాహానికి గురికా వద్దన్నారు పోటీల్లో పాల్గొనడం వల్ల పోటీ తత్వం , విజ్ఞానం పెరుగుతాయన్నారు పోటీల్లో పాల్గొనడాన్ని విజయం గా భావించాలన్నారు. ఎంఈఓ వేంద్ర వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి. గోపి మూర్తి, తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇతరులకు సైన్స్ ను పంచడం ద్వారా మంచి జరుగుతుందని సమాజం అభివృద్ధి అవుతుందన్నారు సీనియర్ నాయకులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంను పెంచడానికి జె వివి దశాబ్దాలుగా కృషి చేస్తుందన్నారు. నోబెల్ పురస్కార గ్రహీత సివి రామన్ ను స్పూర్తిగా తీసుకుని జై వివి ఆవిర్భవించిందన్నారు ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లాప్రగడ సుబ్బారావు జన్మించిన భీమవరంలో చెకుముకి జిల్లా సాయి సైన్స్ సంబరాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఎల్లాప్రగడ సుబ్బారావుకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కన్వీనర్ రేపాక వెంకన్న బాబు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, మాట్లాడారు. పొత్తూరి బాపిరాజు మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అని అందుకే తాను విద్యార్థులకు సహాయం అందిస్తానన్నారు. దంగేటి గోపాలకృష్ణ గోర్కి, సుకుమార్ తదితరులు మాట్లాడారు.

## కాలకూట చట్టంలను ధైర్యంగా ఎదుర్కొందాం.. తర్వాత అమృతంను అస్వాదిస్తాం



భీమవరం జనవరి 7 ప్రభాతవార్త : క్షీర సాగర మథనం జరిగేటప్పుడు ముందు విషం వచ్చిందని తరువాత అమృతం వచ్చిందని మన పోరాటంలో కూడా విషం లాంటి యస్మా చట్టంను ఎదుర్కొని విజయంతో అమృతంను అస్వాదిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలన్ అన్నారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 27వ రోజు సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం కోసం తీసుకొచ్చిన జీవోను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటానికి భయపడి ప్రభుత్వం మనకు సంబంధం లేని చట్టాన్ని మన మీద రుద్దుతూ నిర్బంధాన్ని ప్రయోగించే ప్రయత్నం చేస్తుందని దీనివల్ల మన పోరాటం పట్ల ప్రభుత్వానికి ఉన్న భయం తేటతల్ల మవుతుందన్నారు. వేతనాలు పెంచుతూ గ్రాడ్యుటీని అమలు చేస్తూ జీవోను తీసుకు రమ్మంటే నిర్బంధాన్ని ప్రయోగించే జీవోను తీసుకురావడం అంటే అక్క చెల్లెమ్మల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఏ పాటిదో స్పష్టమవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరాల తరబడి వేతనాలను పెంచుతారని ఎదురు చూస్తున్న అంగన్ వాడిలు 27 రోజులుగా సమ్మె చేస్తుంటే, ఆకలిమంటల తో పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నా రన్నారు. అంగన్వాడీల నిరాహారదీక్ష శిబిరం నకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వెంటే పార్థసారథి. వచ్చి సంఘీభావం తెలియచేశారు..పార్ధసారధి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె వారి పోరాటాలు ప్రభుత్వానికి దడ పుట్టిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియంత్రుత్వపాలన చేస్తుందన్నారు అబద్దాలను ప్రచారం చేసుకుంటూ నిర్బంధాలను ప్రయోగిస్తూ అంగన్వాడీలను భయపెట్టాలని చూస్తుందన్నారు. అంగన్వాడీల సమ్మెకు ప్లాట్ రిక్షా వర్కర్స్ యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వాసుదేవరావు, ఎం ఆంజనేయులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి కళ్యాణి, తులసి, లక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా చట్టం ఉపసంహరించాలి

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమ్మెపై ఎస్మా చట్టం ప్రయోగించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ధర్మన్న స్మారక భవనం వద్ద ఆదివారం ఇఫ్టూ అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగాన్ని వివరిస్తూ జీవో ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు గణేష్, ధర్మరాజు, వీరరాజు తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు : మంత్రి కారుమూరి


అత్తిలి - జనవరి 7( ప్రభాత వార్త ):కుల మత పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపీ ని గెలిపించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారులు శాఖమంత్రి కారుమూరి నాగేశ్వరరావు చెప్పారు. అత్తిలి మండలం ఉరదాళ్లపాలెం ,వరిగెడు గ్రామాల్లో ఆరవ రోజు కారుమూరి ప్రజా దీవెన పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర దారి పొడవున మహిళలు, వృద్ధులు మంత్రికి హారతులు ఇచ్చి తమ ఆశీస్సులు అందించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కారుమూరి, సీఎంగా జగన్మోహన్ రెడ్డి విజయం సాధించాలని పలువురు వృద్ధులు ఆశీస్సులు అందించారు. ప్రతి ఒక్కరిని మంత్రి పలకరిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎలా అందుతున్నాయని ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలిపిన సమస్యలు ఓపిగ్గా విని వాటిని సత్వర పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజా దీవెన పేరిట పాదయాత్ర ప్రారంభించానని తెలిపారు. తాను చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. విద్య వైద్యం వ్యవసాయం పాటు అనేక సంక్షేమ పథకాలతో గ్రామాల్లో శాశ్వతమైన అభివృద్ధి పనులు చేపడుతూ మంచి పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా గడప వద్దకే పెన్షన్ అందాలని అక్కా చెల్లెమ్మలకు వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా వంటి సంక్షేమ పథకాలు కావాలన్నా ముఖ్యమంత్రిగా మరల జగనే ఉండాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని మరపించేలా ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా విప్లమాత్మ పాలన అందిస్తున్నారన్నారు. మహిళలు గడప దాటకుండా వారికి గౌరవం పెంచేలా సీఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి సత్వర పౌర సేవలు అందిస్తున్నారన్నారు. గత టిడిపి పాలనలో పేదలకు పంచాల్సిన డబ్బును వారి ఇష్టారాజ్యాంగ దాచుకో దోచుకో పంచుకో విధానాన్ని టిడిపి పెద్దలు అనుసరించారని, దీనివల్ల ప్రజలకు అందాల్సిన డబ్బు వారి జేబులోకి వెళ్లిందని విమర్శించారు. ఉరదళ్ల పాలెం లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 కోట్ల 15 లక్షల మేర అభివృద్ధి పనులు చేసినట్లు మంత్రి నాగేశ్వరరావు తెలిపారు గత ప్రభుత్వం కేవలం కోటి 50 లక్షల మేర అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. గ్రామంలో పాఠశాల రోడ్డు కు 15 లక్షలు మంజూరు చేస్తే ప్రతిపక్షం వారు కోర్టు కు వెళ్లి రోడ్ నిర్మాణం జరగకుండా చూసారని మంత్రి నాగేశ్వరరావు విమర్శించారు . రేపు వాళ్ళు వస్తే నిలదీయండని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు



అందచేస్తారని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.గ్రామం లో కొత్తగా నిర్మించిన రైతు భరోసా భావనానికి , ఆరోగ్య ఉప కేంద్రానికి మంత్రి నాగేశ్వరరావు ప్రారంబోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏ.ఏం.సి. చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ హాబీబుద్దీన్, తణుకు వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య , తణుకు మండల వైసీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు , తణుకు ఎంపిపి రుద్రు ధనరాజు , మహిళా అధ్యక్షురాలు నూకల కనకదుర్గ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , మద్దాల శ్రీనివాస్ , కంకటాల సతీష్, బుంగా పద్మారావు ,ఉరదా ళ్ల పాలెం సర్పంచ్ సింగంశెట్టి శ్రీనివాస్ , ఎంపిటిసి గుండుమొగుల శ్రీనివాస్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుప్పావై 23వ పాశురం





**మారి మలై ముళంగల్ మన్నిక్కిడన్దురంగుమ్**
**శీరియశింగమఱివిత్తు త్తీ విళిత్తు**
**వేరిమయిర్ పొంగవెప్పాడుమ్ పేర్న్దుదఱి**
**మూరి నిమిర్న్దు ముళంగి ప్పఱప్పట్టు**
**పోదరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్**
**కోయిల్ నిన్టింగనే పోందరుళి, కోప్పుడైయ**
**శీరియ శింగాననత్తిరున్దు, యామ్వన్ద**
**కారియ మారాయ్ న్దరుళే లో రెమ్బావాయ్॥**

**ఇరవై మూడవ పాట**

**కొండ గుహాయందు నిదురించు కొదమసింగం**
**రుద్రరూపము దాల్చి వడలు విరచి**
**భీకరంబుగ అఱచి కేశములు నిగడపొడిచి**
**నిద్రమేల్కొంచి గుహావిడిచి వెడలినట్లు**
**ఠీవి, దర్పము, శౌర్యము పొంగునట్లు**
**లేచి రావలె శౌరి! నీవారాజసింగమట్లు**
**వచ్చి, జయము నిచ్చెడు**
**రత్న సింహాసనమున చేరి**
**అడగవలయును మా మంచి చెడ్డలన్ని**
**నీలిదేహాము నిగనిగా మెరయుచుండ**
**మేము నోచిన మానోము పంట పండ**

**భావం:** శౌర్యము గల సింహం పర్వత గుహాలో నిదురించుచున్నది. అది మేల్కొన్నది. అటు ఇటు చూచింది. పరిమళము గల వెంట్రుకలను నిగుడుగా దులుపుకొంది. బాగుగా సాగింది. గర్జించింది. వెలుపలికి రా. శ్రేష్టమైన మనోహరమైన సింహాసనముపై కూర్చొ. మేము వచ్చిన పనిని తెలుసుకో. మాపై దయచూపు.

**ఫలం:** అధికార ప్రాప్తి. ❑

# మహిళల రక్షణ కోసం..



కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం దేశవ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలరు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ భవనాలు.. వంటి సముదాయాల భద్రత ఈ సాయుధ దళం చేతుల్లో ఉంటుంది. ఈ భద్రతా దళానికి ఇప్పటివరకు పురుషులేనాయకత్వం వహించారు. కానీ తొలిసారి ఓ మహిళకు ఈ అరుదైన బాధ్యతలప్పగించింది భారత ప్రభుత్వం. ఇలా తాజాగా సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా పగ్గాలందుకున్న తొలి మహిళగా చరిత్ర సృష్టించారు ఐపిఎస్ అధికారిణి నీనా సింగ్. ఈ నేపథ్యంలో ఈ సూపర్ కాప్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

బిహార్‌లో పుట్టిపెరిగిన నీనా విద్యాభ్యాసమంతా పాట్నాలోని కొనసాగింది. అక్కడి మహిళల కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె. హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి 'పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆపై ఐపిఎస్ ఆఫీసర్ కావాలన్న మక్కువతో ఈ దిశగా ప్రయత్నించారు. 1989 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె. మణిపూర్ కేడర్‌లో తొలి పోస్టింగ్ అందుకున్నారు. ఆపై రాజస్థాన్ కేడర్‌కు మారారు.

**మహిళా రక్షణే ధ్యేయంగా....** దేశ సేవకు తోడు మహిళా రక్షణే ధ్యేయంగా పోలీసు విధుల్లో చేరిన నీనా.. ఆది నుంచి మహిళల హక్కులు, వారి రక్షణ కోసం కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'రాజస్థాన్ రాష్ట్ర మహిళల కమిషన్‌కు సభ్యురాలిగా ఉన్న సమయంలో.. ఆపదలో ఉన్న మహిళల్ని ఆదుకోవడానికి ఓ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు ఆయా జిల్లాలకు వెళ్లి మహిళల సమస్యలు తెలుసుకొని.. వాటిపై విచారణ చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టారామె. 2005-06 వరకు 'మాసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోలీస్ స్టేషన్లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రూపొందించిన ఓ ప్రాజెక్ట్ కోసం పనిచేశారు. నీనా రచయిత్రి కూడా! ఈ క్రమంలోనే నోబుల్ బహుమతి గ్రహీతలు అభిజిత్ బెనర్జీ. ఎస్తేర్ డూఫ్లోతో కలిసి రెండు రీసెర్చ్ పేపర్లను రచించారు.

**అంచెలంచెలుగా ఎదిగి!** ఓ ఐపిఎస్ ఆఫీసర్‌గా తన సుదీర్ఘ కెరీర్‌లో దేశ సేవకు, మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన నీన.. రాజస్థాన్ రాష్ట్రంలో డిజి ర్యాంకింగ్‌ను అందుకున్న తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో పౌర హక్కులు, మానవ అక్రమ రవాణా విభాగాలకు డిజిగా సేవలందించారామె. 2013-18 మధ్య కాలంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఆమె. ఈ క్రమంలో షీనా బోరా హత్య కేసు, జియా ఖాన్ ఆత్మహత్య కేసు, పిఎన్‌బి స్కామ్, నీరవ్ మోదీ కేసు.. తదితర ప్రతిష్టాత్మక కేసుల్ని పర్యవేక్షంచారు. వీటితో పాటు ఆర్థిక నేరాలు, బ్యాంకు మోసాలు, అవినీతి వ్యతిరేకత.. వంటి ఇతర కేసుల్నీ డీల్ చేశారామె.

**సిఐఎస్ఎఫ్ మూడేళ్ల అనుబంధం....** ఇక 2021 నుంచి సిఐఎస్ఎఫ్‌లో పనిచేస్తున్నారు నీనా.. దేశ్యాప్తంగా ఉన్న విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, ప్రభుత్వ/ వ్యూహాత్మక భవన సముదాయాలకు భద్రత కల్పించడం సిఐఎస్ఎఫ్ బాధ్యత. గత రెండేళ్లుగా 'అడిషనల్ డైరెక్టర్ జనరల్', స్పెషల్ డూఐరెక్టర్ జనరల్, డైరెక్టర్ జనరల్ ఇన్‌చార్జ్‌గా ఇలా వివిధ హోదాల్లో పనిచేసిన ఆమెను.. కేంద్ర ప్రభుత్వం తాజాగా డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. దీంతో ఈ అత్యున్నత పదవిని అధిరోహించిన తొలి మహిళగా సరికొత్త చరిత్రను లిఖించారు నీనా. వచ్చే ఏడాది జులైలో పదవీ విరమణ చేనున్న ఆమె.. అప్పటిదాకా ఈ పదవిలో కొనసాగుతారు. తన బ్యాచ్‌మేట్,ఐఎస్ అధికారి అయిన (ప్రస్తుతం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ' కార్యదర్శిగా ఉన్న ) రోహిత్ కుమార్ సింగ్‌ను వివాహం చేసుకున్నారామె. ఒక బాధ్యతాయుత పోలీసాఫీసర్‌గా నీనా సేవల్ని మెచ్చిన భారత ప్రభుత్వం 2015లో ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్, 2020లో ' అంతి ఉత్క్రిష్ట సేవ మెడల్‌తో సత్కరించింది. రాజస్థాన్ కేడర్ నుంచి ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ అందుకున్న తొలి మహిళా ఐపిఎస్ ఆఫీసర్ కూడా నీనానే కావడం విశేషం. ❑



# చల్లగాలికి గొంతు జాగ్రత్త



ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి.

ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్లు తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు. చల్లగాలికి గొంతు జాగ్రత్త

ఉదయం లేచినప్పటి నుంచీ మనకి నీటితోనే పని. దీనికి తోడు గచ్చు, గాలి కూడా ఈ కాలంలో చల్లగా మారతాయి. దీంతో ప్రభావం మొదటపడేది గొంతుపైనే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. ఈ కాలంలో దాహమేయదు. కాబట్టి, మరీ దాహమైతే తప్ప నీటి జోలికి వెళ్లం. ఇది

మంచిది కాదు. గుర్తుంచుకుని మరీ నీళ్లు తాగాలి. శీతల సానీయాలను దూరంపెట్టి తాజా పండ్లరసాలను తీసుకోవాలి. నీటిశాతం ఎక్కువగా ఉండే కీర, పుచ్చకాయ లాంటివి మరీ మంచిది. మామూలు కాఫీ, టీల బదులు హెర్బల్, గ్రీన్ టీ ప్రయోజనకరం.

- పంచదారకు ప్రత్యామ్నాయంగా బెల్లం లేదా తేనె వాడండి. అతి చల్లగా లేదా అతి వేడిగా తినొద్దు, తాగొద్దు. నాలుగు తులసి ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చి తాగుతుంటే దగ్గు, కఫం లాంటి ఇబ్బందులు తలెత్తవు.
- గొంతు బొంగురుగా ఉంటే మిరియాల కషాయం తాగండి. ఆరేడు మిరియాలను పొడిచేసి బెల్లంతో ఉండలా చేసి మింగినా ఫలితముంటుంది. జలుబు కూడా అనిపిస్తే ఆవిరి పట్టాలి.
- తగినంత నిద్ర లేకున్నా గొంతు సమస్యలు రావచ్చు. కనుక నిద్రను నిర్లక్ష్యం చేయొద్దు.

❑

# తీపికి దూరంగా..



ఏడిస్తే చాక్లెట్.. పాలు తాగాలంటే చక్కెర. ప్రతి ఇంట్లోనూ మామూలే. ఇదంత మంచి అలవాటు కాదంటున్నారు వైద్యనిపుణులు. లేదంటే వారిలో మధుమేహంతోపాటు అధికబరువు వంటి దీర్ఘకాలిక సమస్యలు మొదలయ్యే ప్రమాదం ఉందంటున్నారు. అనారోగ్యాలు రాకముందే పిల్లల ఆహారం విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తపడాలి. అమ్మానాన్నలు నిత్యం తీపి పదార్థాలను తీసుకుంటే చిన్నవాళ్లూ అనుసరిస్తారు. కాబట్టి, పెద్దవాళ్లు గమనించుకోవాలి. ఇంట్లో వండిన వాటినే తీసుకునేలా చిన్నారులకు అలవాటు చేయాలి. తాజా ఆహారాన్నే అందించాలి.

**సమయపాలన..** ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటివాటికి నిర్ణీతసమయాన్ని కేటాయించాలి. దీంతో రక్తంలో చక్కెరస్థాయులు హెచ్చుతగ్గుల్లేకుండా స్థిరంగా ఉంటాయి.

**పీచు..** రోజువారీ ఆహారంలో దీనికీ ప్రాధాన్య ముండాలి. ఇది జీర్ణశక్తిని మెరుగు పరిచి, మలబద్ధకం లేకుండా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాల న్నింటినీ బయటకు పంపుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా ఉంటాయి. భవిష్యత్తులో మదుమేహం వంటి సమస్యలు దరిచేరవు.

**కార్బోహైడ్రేట్స్ ..** చిరుధాన్యాలు, పొట్టు తక్కువగా తీసిన బియ్యం, తాజా కూరగాయలు ఆహారంలో ఉండేలా చూడాలి. అలాగే ఆవు నెయ్యి, కొబ్బరి, విత్తనాలు, నట్స్ వంటివి ఇవ్వాలి.

**వీటిని దూరం..** చక్కెరతోపాటు మైదా, స్వీట్లు, చాక్లెట్లు, శీతలపానీయాలు, షుగర్ కోటెడ్ బిస్కట్లు, బర్గర్లు, పిజ్జా, నూనెతో చేసిన స్నాక్స్ వంటివాటికి చిన్నారులను వీలైనంత దూరంగా ఉంచాలి.

**వ్యాయామం..** రోజూ కొంత సమయాన్ని కేటాయించేలా చూడాలి. పరుగు, స్కిప్పింగ్‌తోపాటు నృత్యం వంటి ప్రోత్సహిస్తే కండరాలు బలోపేతమవుతాయి. చక్కెరస్థాయులూ పెరగవు. ❑

# ఇరవైల్లో ఇవి ముఖ్యం ..

జీవితంలో ప్రతి దశా ప్రత్యేకమైనదే! ముఖ్యంగా 20-29 ఏళ్ల వయసులో కొన్ని కీలక సంఘటనలు జరుగుతుంటాయి. చదువు, ఉద్యోగం, వివాహం.. మరికొందరైతే పిల్లల్ని కూడా కంటుంటారు. అయితే ఇరవైల్లో ఉన్న వారు కొన్ని అంశాల్లో మాత్రం ఆచితూచి అడుగేయాలంటున్నారు నిపుణులు.



**పొదుపు తప్పనిసరి...** ప్రస్తుతం ఇరవైల్లో ఎన్నప్పుడే చాలామందికి ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో చిన్న వయసులోనే జీవితంలో స్థిరపడుతున్నారు. అయితే కొంతమంది ఇప్పట్నుంచే డబ్బు పొదుపేంటి? కొన్నాళ్లు ఎంజాయ్ చేద్దాం. అన్న ఆలోచనతో పొదుపును పక్కన పెట్టేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్తులో పలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి రావచ్చంటున్నారు నిపుణులు. అందుకే ఇరవైల్లో ఉన్నప్పుడే డబ్బు పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే జీవితంపై పూర్తి అవగాహన వస్తుంది. భవిష్యత్తులో ఆర్థిక పరంగా ఎలాంటి సమస్యల్లేకుండా జాగ్రత్తపడచ్చు.


**ఇలాంటి స్నేహితులు !** ఉద్యోగాల పేరుతో ఇరవైల్లోనే జీవితంలో స్థిరపడే సరికి కొత్త అనుభూతి పొందుతుంటారు చాల మంది. ఈ క్రమంలో ఆఫీస్‌లో, కెరీర్ పరంగా కొత్త వ్యక్తులు పరిచయమవుతుంటారు. వారితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఈ స్నేహాలు మనల్ని సానుకూలంగా ముందుకు నడిపించేవైతే పర్లేదు. కానీ మనల్ని తప్పుదోవ పట్టించేవైతే ఆదిలోనే జాగ్రత్తపడాలంటున్నారు నిపుణులు. అదేవిధంగా మీ బలాబలాలు, బలహీనతలు, మంచి చెడ్డలు.. తదితర విషయాల గురించి ఆలోచించే వారితో స్నేహబంధాన్ని ఏర్పరచు కుంటే వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**ప్రేమా? ఆకర్షణా ? ..** ఇరవైల్లోనే చాలామంది ప్రేమలో పడుతుంటారు. అది ప్రేమో, ఆకర్షణో తెలియక తప్పటడుగు వేసేవారూ లేకపోలేదు. కాబట్టి ఈ విషయంలో అవగాహన పెంచుకోవడం ముఖ్యం. అలాగే కొంతమంది ప్రేమ విషయంలో పలు సమస్యలు ఎదురైనా..



వారితోనే జీవితం కొనసాగించడానికి ఆసక్తి చూపుతుంటారు. పెళ్లయ్యాక వాళ్లే మారుతారులే అన్న ఆలోచనతో వివాహ బంధంలోకి అడుగుపెడుతుంటారు. ఇలాంటి తప్పటడుగులే వేయద్దంటున్నారు నిపుణులు. ఇలాంటి చెడు నిర్ణయాల వల్ల జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. అందుకే ఇలాంటి చేటు చేసే బంధాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి వాళ్లనే కాదు. వాళ్ల జ్ఞాపకాల్నీ మదిలో నుంచి తొలగిస్తే జీవితంలో పాజిటివిటీతో ముందుకెళ్లచ్చు.

**ఆసక్తికి ప్రాధాన్యం ...** కొంతమందికి ఇరవైల్లో ఉన్నప్పుడు తమకు ఆసక్తి ఉన్న రంగంలోకి అడుగు పెట్టాలా? లేక డబ్బు ఎక్కువగా సంపాదించగలిగే రంగంలోకి వెళ్లాలా? అన్న సందేహం కలుగుతుంటుంది. ఈ క్రమంలో డబ్బుకు ఓటేసేవారే ఎక్కువ మంది ఉండచ్చు. కానీ డబ్బు వస్తుంది కదా.. అని ప్రస్తుతం ఆ కెరీర్‌ని ఎంచుకున్నా.. భవిష్యత్తులో పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావచ్చు. చేసే ఉద్యోగంపై ఆసక్తీ తగ్గచ్చు. కాబట్టి అత్యాశకు పోకుండా, ఆర్జనతో సంబంధం లేకుండా.. ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుంటే కెరీర్‌లో దూసుకుపోవచ్చు. ❑



# ఆర్థికంగానూ అడుగేయండి..

**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగు పెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు.** అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కా రం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- . ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.
- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలా వరకూ ఆదా చేయొచ్చు.


❑



# ముగ్గులకు ఆహ్వానం



**ఎ. మహా లక్ష్మి**
**టాటానగర్ బెంగళూరు**



**25 చుక్కలు**
**13 వచ్చేవరకు**
**మధ్య చుక్కలు**



**సి. రాజ్యలక్ష్మి**
**ఎస్ఆర్ నగర్, హైద్రాబాద్**



**15 చుక్కల ఒడి**
**1 చుక్క వరకు**
**సరి చుక్కలు**

**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

# కెప్టెన్ల పేర్లను ప్రకటించిన ముంబై ఇండియన్స్ యాజమాన్యం



**ముంబయి:** ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌ల కోసం తమ అనుబంధ ఫ్రాంచైజీలైన ముంబూ ఇండియన్స్ ఎమిరేట్స్ జట్లకు కెప్టెన్లను ప్రకటించింది. ఎంఐ కేప్‌టౌన్‌కు కీరన్ పోలార్డ్, ఎంఐ ఎమిరేట్స్‌కు నికోలస్ పూరన్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని ముంబై యాజమాన్యం ఇవాళ వెల్లడించింది. సౌతాఫ్రికా టీ20 లీగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుండగా ఇంటర్నేషనల్ టీ20 లీగ్ ఈ నెల 19 నుంచిమొదలవుతుంది. కాగా కీరన్ పొలార్డ్ అమెరికా వేదికగా జరిగే మేజర్ లీగ్ క్రికెట్‌లో కూడా ముంబై ఇండియన్స్ అనుబంధ ఫ్రాంచైజీ అయిన ఎంఐ న్యూయార్క్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఐపిఎల్ ఫ్రాంచైజీ అయిన ముంబై ఇండియన్స్ ఇటీవల తమ కెప్టెన్‌ను మార్చిన విషయం తెలిసిందే. అయిదుసార్లు ముంబై ఇండియన్స్‌ను ఐపిఎల్ చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ముంబై ఇండియన్స్ యాజమాన్యం. మహిళల ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ వ్యవహరిస్తుంది. ఇదిలా ఉంటే సౌతాఫ్రికా టీ20 లీగ్, ఇంటర్నేషనల్ టీ 20 లీగ్‌ల తర్వాత మే నెలలో ఐపిఎల్ 2024 ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గత ఎడిషన్‌లో అట్టడుగు స్థానంలో నిలిచి ఫ్యాన్స్‌ను తీవ్రంగా నిరాశపర్చిన ముంబై ఇండియన్స్ ఈసారి కొత్తజట్టతో ఉత్సాహంగా కనిపిస్తుంది. కొద్ది రోజుల కిందట జరిగిన వేలంలో ముంబై ఇండియన్స్ సౌతాఫ్రికా పేస్ గన్ గెరాల్డ్ కోయెట్, లంక పేసర్ దిల్షాన్ మధుశంకను భారీ మొత్తం వెచ్చించి సొంతం చేసుకుంది. ప్రస్తుతం ముంబై ఇండియన్స్‌లో మొత్తం 25 మంది ఆటగాళ్లు ఉన్నారు.

# అఫ్ఘాన్ సిరీస్ కోసం భారత జట్టు ప్రకటన

## రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ, సంజూకు ఛాన్స్




**ముంబయి:** జనవరి 11,14,17 తేదీల్లో ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగబోయే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత జట్టును ఇవాళ ప్రకటించారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా రోహిత్ శర్మ వ్యవహరించనున్నారు. చాలాకాలం తర్వాత రోహిత్, విరాట్‌లు పొట్టి ఫార్మాట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇటీవలే సౌతాఫ్రికాపై సెంచరీ చేసిన సంజూశాంసన్‌కు టీ20 జట్టులో చోటు లభించింది. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్‌లకు సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. గాయాల కారణంగా ఇన్‌ఫామ్ ఆటగాళ్లు రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్‌జట్టుకు దూరమయ్యారు. వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన హార్దిక్ ఇంకా కోలుకోలేదని సెలెక్టర్లు చెప్పారు. ఈ యేడాది జరుగనున్న టీ20 వరల్డ్‌కప్‌ను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు యువ జట్టును ఎంపి చేశారు. రవీంద్రజడేజా, కెఎల్ రాహుల్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలెక్టర్లు ప్రసిద్ధ్ కృష్ణపై వేటు వేశారు. కాగా, ఈ సిరీస్‌కోసం ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఇదివరకే ప్రకటించారు. ఆ జట్టుకు సారథిగా ఇబ్రహీం జద్రాన్ వ్యవహరించనున్నాడు. ఇటీవలె వెన్నునొప్పికి సర్జరీ చేయించుకున్న రషీద్‌ఖాన్‌కూడా ఈ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్లు ఇవాళ్లే భారత్‌కు చేరుకున్నారు. **టీమిండియా:** రోహిత్‌శర్మ (కెప్టెన్), శుభమన్‌గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్‌సింగ్, అవేష్‌ఖాన్, ముఖేష్‌కుమార్. **ఆఫ్ఘనిస్థాన్:** ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మతుల్లా గుర్బాజ్, ఇక్రమ్ అలీఃల్, హజ్రతుల్లా బజాయ్, రహ్మత్ షా, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ నబీ, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్జాయ్, షరాఫుద్దీన్ అష్రఫ్, ముజీబ్ ఉర్ రెహ్మన్, ఫజల్ హక్ ఫారూఖీ, ఫరీద్ అహ్మద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మద్, మహ్మద్ సలీం, కైస్ అహ్మద్, గుల్బదిన్‌నైబ్, రషీద్‌ఖాన్.



# టెన్నిస్ ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు రఫేల్ నాదల్ దూరం

**న్యూఢిల్లీ:** కెరీర్‌లో 22 గ్రాండ్‌స్లామ్‌లను సొంతం చేసుకున్న స్పెయిన్ టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ ఈసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనడం లేదు. కండరాల్లో చీలిక గాయం కారణంగా దూరంగా ఉంటున్నట్లు నాదల్ ప్రకటించాడు. త్వరలోనే కోలుకుని వచ్చేస్తానని ట్వీట్ చేశాడు. బ్రిస్బేన్‌లో ఇంటర్నేషనల్ టోర్నీ క్వార్టర్ ఫైనల్ సందర్భంగా కండరాలకు సంబంధించి చిన్న సమస్య వచ్చింది. కాస్త నన్ను ఆందోళనకు గురి చేసింది. మెల్‌బోర్న్ వెళ్లి ఎంఆర్ఐ స్కాన్‌తీయించా. కండరాల్లో చిన్నపాటి చీలిక కనిపించింది. అయితే గతంలో నా శరీరంలో ఎక్కడైనా గాయపడ్డానో అక్కడే ఈసారి జరగకపోవడం శుభవార్తే. త్వరగా కోలుకుని మీ ముందుకొస్తా. ఇప్పుడు నేను ఐదు సెట్ల మ్యాచ్‌లకు సిద్ధంగా లేను. అందుకే, ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. తదుపరి చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్లి వ్యక్తిగత డాక్టర్‌ను కలుస్తా. కొన్నాళ్లు విశ్రాంతి తీసుకుని ప్రాక్టీస్ మొదలుపెడతా. ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం టెన్నిస్ కోర్టులోకి దిగాలని గతేడాది చాలా శ్రమించా. కీలకమైన టోర్నీకి ముందు ఇలా జరగడం బాధగా ఉంది. కానీ నా లక్ష్యం మాత్రం మరిచిపోను. మరో మూడు నెలల్లో రాకెట్ పడతా. మెల్‌బోర్న్ ప్రేక్షకుల ముందు ఆడలేకపోతుండటం బాధాకరంగా ఉంది. టాప్ ప్లేయర్లందరూ ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగారు. కనీసం కొన్ని మ్యాచ్‌లైనా ఆడే వీలుంటే సంతోషించేవాడిని. వచ్చేసారి తప్పకుండా మీ సమక్షంలో ఆడేందుకు ప్రయత్నిస్తా అని నాదల్ పోస్టు పెట్టాడు.

# భారత్‌ను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా

## డబ్ల్యుటిసి పాయింట్ల పట్టికలో దిగువకు




**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా ప్రధాన జట్ల మధ్య వరుసగా టెస్టు సిరీస్‌లో జరుగుతుండటంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తరచూ మార్పులు జరుగుతున్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఓడిన తర్వాత భారత జట్టు ఈ పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. అయితే రెండో టెస్టులో పుంజుకున్న భారత్ ఘన విజయం సాధించడంతో తిరిగి అగ్రస్థానానికి వచ్చింది. అయితే తాజాగా భారత స్థానానికి ఆస్ట్రేలియా జట్టు ఎసరు పెట్టింది. పాకిస్తాన్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన మూడో టెస్టులో విజయం సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. మూడో మ్యాచ్‌లోవిజయంతో దెబ్బకు అగ్రస్థానానికి వచ్చేసింది. నాలుగో స్థానం నుంచి తొలి స్థానానికి ఎగబాకింది. దీంతో భారత జట్టు రెండో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా 54 పాయింట్లు, 56.25 విజయశాతంతో టాప్‌లో ఉందది. ఆసీస్ ఈ ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు 8 టెస్టులు ఆడగా అందులో 5 మ్యాచ్‌ల్లో గెలిచింది. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన భారత్ రెండింట్లో గెలుపొందింది. ఓ దాంట్లో ఓడి మరొకటి డ్రా చేసుకుంది. 26 పాయింట్లు, 54.16 విజయశాతంతో రెండో ప్లేసులో ఉంది. దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లాండ్, శ్రీలంక జట్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో ఫైనల్ చేరాలంటే సైకిల్‌లోని మ్యాచ్‌లు ముగిసేసరికి టాప్ 2 స్థానాల్లో నిలవాల్సి ఉంటుంది. ఆ రెండు జట్ల మధ్య ఫైనల్ జరుగుతుంది. రెండేళ్లకోసారి ఈ ఫైనల్ ఉంటుంది. గత రెండు పర్యాయాలు భారత్ ఫైనల్ చేరినా గదను మాత్రం అందుకోలేకపోయింది. ఇక ఈ నెల చివర్లో నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగాల్సి ఉంది. భారత్ వేదికగా జరిగే ఈ సిరీస్‌లో పైచేయి సాధించిన జట్టుకు ఫైనల్ చేరే అవకాశాలు మెరుగవుతాయి.

# డబుల్ సెంచరీతో చెలరేగిన పుజారా

## టీమిండియాలోకి రీ ఎంట్రీ!



**ముంబయి:** సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా డబుల్ సెంచరీతో చెలరేగాడు. రంజీట్రోఫీలో సౌరాష్ట్రకు ప్రాతినిథ్యం వహిస్తున్న పుజారా జార్ఖండ్‌పై తన క్లాస్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. ఈక్రమంలో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 17వ ద్విశతకాన్ని సాధించాడు. పుజారాతో పాటు ప్రేరక్ మన్కడ్, హార్విక్ దేశాయ్ కూడా రాణించారు. దీంతో మూడో రోజు తొలి సెషన్ ముగిసేసరికి సౌరాష్ట్ర నాలుగు వికెట్లు కోల్పోయి 566 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ 142 పరుగులకే కుప్పకూలింది. చిరాగ్ అయిదు వికెట్లతో సత్తాచాటాడు. జయదేవ్ ఉనద్కత్, ఆదిత్య చెరో రెండు వికెట్లు తీశారు. ప్రస్తుతం సౌరాష్ట్ర 424 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే 35 యేళ్ల పుజారా టీమిండియాకు గత కొంతకాలంగా దూరమయ్యాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ అనంతరం పుజారా భారత జట్టులో చోటు కోల్పోయాడు. యువకులకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో సెలక్టర్లు పుజారాకు మొండిచేయి చూపించారు. అలాగే గతేడాది స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో విఫలమవడం మరో కారణంగా నిలిచింది. అయితే ఇటీవల సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా యువ బ్యాటర్లు విఫలమవడంతో పుజారా, అజింక్య రహానె గురించి పెద్ద ఎత్తున చర్చ సాగింది. సఫారీ పిచ్‌లపై సీనియర్లు లేని లోటు స్పష్టంగా కనిపించిందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. పుజారా, రహానె తిరిగి జట్టులోకి తీసుకురావాలని సూచించారు. ఈ నేపథ్యంలో పుజారా డబుల్ సెంచరీ సాధించడం విశేషం. తన సత్తా ఏంటో బ్యాట్‌తోనే టీమిండియా సెలక్టర్లకు పుజారా సమాధానం చెప్పాడని నెట్టింట్లో కామెంట్లు వస్తున్నాయి. కాగా, జనవరి 25 నుంచి స్వదేశంలో ఇంగ్లాండ్‌తో భారత్ అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. టెస్టు ఛాంపియన్ షిప్‌ఫైనల్‌కు చేరడంతో అలాగే టెస్టు ర్యాంకింగ్స్ తిరిగి అగ్రస్థానానికి చేరడంలో టీమిండియా ఈ సిరీస్ కీలకం కానుంది. మరో రెండు వారాల్లో ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు భారత జట్టును బిసిసిఐ ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో పుజారా తిరిగి టీమిండియాకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



# క్రికెట్ కోసమే రాజకీయాలకు దూరం

## -అంబటిరాయుడు

**ముంబయి:** టీమిండియా మాజీ క్రికెట్ అంబటి తిరుపతి రాయుడు మళ్లీ బ్యాట్ పట్టనున్నట్లు ప్రకటించనున్నాడు. వృత్తిపరమైన క్రీడను ఆడుతున్నందున రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందంటూ ఎక్స్‌లో ట్వీట్ చేసిన అంబటిరాయుడు త్వరలో దుబాయ్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఆడనున్నట్లు వెల్లడించారు. ప్రొఫెషనల్ క్రికెట్ లీగ్‌లో ఆడాలంటే ఏ రాజకీయ పార్టీతో అనుబంధం ఉండకూడదు. అందుకే వైఎస్సార్సీకి రాజీనామా చేసినట్లు రాయుడు చెప్పుకొచ్చాడు. ఇంటర్నేషనల్ లీగ్‌లో రాయుడు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీతో జతకట్టనున్నాడు. రాయుడు గతంలో ఐసిఎల్‌లోనూ ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. ఇంటర్నేషనల్ టీ20 లీగ్ జనవరి 20 నుంచి ప్రారంభం కానుంది.

# కృత్రిమ మేధలో డీప్‌ఫేక్ టెక్నాలజీ !

**న్యూఢిల్లీ, జనవరి 7:** 2023లో సైబర్ మోసంలో ఏఐ-ఆధారిత డీప్‌ఫేక్ టెక్నాలజీని ఉపయోగించ డాన్ని ప్రముఖంగా చెప్పుకోవాలి. ఫ్రాడ్‌జిపిటి లేదా వార్మ్‌జిపిటి వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రజలను మోసం చేయడానికి వారి గొంతులను కాపీ చేసేశారు. వారిని తమ




కాల్స్‌తో కన్విన్స్ చేయడానికి ప్రయత్నించేవారు. అలాంటి గొంతులతోనే ఫోన్ చేసేవారు. సాంకేతికత ఎంత పెరిగినా, నిజమైనదానికి, నకిలీకి మధ్య తేడాను గుర్తించడం నిజంగానే సవాల్ విసురుతోంది. ఇటువంటి మోసాల వల్ల కేరళలో 300 మందిపైగా ప్రజలు 4 కోట్ల రూపాయలకు పైగా నష్టపోయారు. ఇన్‌కమింగ్ కాల్‌లను గుడ్డిగా నమ్మకూడదని, ఈ స్టోరీ మనకు తెలియచేస్తుంది. మీకు తెలిసిన గొంతుతోనే ఎవరైనా ఫోన్ చేసినా, మీరు డబ్బును పంపే ముందు తిరిగి కాల్ చేయడం చాలా ముఖ్యం. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్. 2023లో ఇలాంటి మోసాలు ఎంతో మందిని లక్ష్యంగా చేసుకున్నాయి. స్కామర్‌లు కాల్ చేస్తారు. వారు కొరియర్ కంపెనీ నుంచి వచ్చినట్లు చెప్పుకుంటారు. మీ కొరియర్‌ను కస్టమ్ డిపార్ట్‌మెంట్ స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొంటారు. ఆ వ్యక్తి ఆధార్ నంబర్‌ను చదువుతారు. ఈ ఆధార్ ఐడికి అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలు లింక్ అయినట్లుగా చెబుతాడు. వారు కాల్‌ను పోలీస్ క్రైమ్ బ్రాంచ్‌కు బదలీ చేస్తారు. స్కైప్ కాల్‌లో చేరమని వారిని అడుగుతారు. వారు బాధితుల బ్యాంకు ఖాతాతో అనేక మనీలాండరింగ్ కేసులు లింక్ అయి ఉన్నాయంటారు. ఆపై డబ్బు బదలీ అయిన తర్వాత, స్కామర్‌లు మాయమైపోయారు. తాజాగా నోయిడాలో ఓ మహిళా ఇలాంటి మోసానికి గురై 11 లక్షల రూపాయలకుపైగా నష్టపోయింది. కస్టమ్స్, పోలీస్ క్రైమ్ బ్రాంచ్, మనీలాండరింగ్ వంటి పదాలను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మీరు ఎటుంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనకపోతే, అలాంటి కాల్‌లను పట్టించుకోవద్దు. 2023లో కొరియర్ సేవల స్కాముల్లాగే, ఉద్యోగ సంబంధిత మోసాలు కూడా బాగా పెరిగాయి. వర్క్ ఫ్రమ్ హోం ఇస్తామని చెప్పేకాల్స్ పెరిగాయి. యూట్యూబ్ విడియోలను లైక్ చేసినా, ఆన్‌లైన్ కంటెంట్‌ను రేట్ చేసినా, సోషల్ మీడియా పోస్ట్‌లను లైక్ చేసినా వారికి డబ్బులు ఇస్తామని చెబుతారు. మొదట్లో మోసగాళ్లు ఈ టాస్క్‌ల కోసం 500-700 రూపాయలు ఆఫర్ చేశారు. తర్వాత ఉచితంగా సభ్యత్వం ఇస్తామనే నెపంతో చెల్లింపును స్టాప్ చేశారు. ముంబైలోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఇలాంటి సంఘటనే ఎదురైంది. అతనికి హోటల్ రేటింగ్ స్కీమ్‌లో పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ వచ్చింది. అతను 18 లక్షల రూపాయల కంటే ఎక్కువ మొత్తానికే మోసపోయాడు. కరెంటు బిల్లు కట్టండి, లేదంటే మీపై చర్యలు తీసుకుంటాం. ఈ సందేశం 2023లో చాలా మందిని ఇబ్బంది పెట్టింది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లు సులభంగా టార్గెట్ అయ్యారు. బిల్లు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని బెదిరిస్తూ మెసేజ్ పంపించారు. ఈ పేమెంట్ చెల్లించడానికి వీలుగా ఆ మోసగాళ్లు ఓ లింక్‌ను పంపిస్తారు. లింక్‌పై క్లిక్ చేస్తే థర్డ్ పార్టీ యాప్ ఒకటి డౌన్‌లోడ్ అవుతుంది. దీంతో నెట్ బ్యాంకింగ్‌ద్వారా మోసపూరిత లావాదేవీలకు కోరి మరీ అనుమతిఇచ్చినట్లవుతుంది. ముంబైలో జరిగిన ఓ ఘటనలో ఓసీనియర్ సిటిజన్ ఈ విధంగా 11 లక్షల రూపాయలకు పైగా మోసపోయాడు.

# విప్రో మాజీలపై కేసులు..

**ముంబై, జనవరి 7:** ఇటీవల కాలంలో దేశీయ టాప్ టెక్ కంపెనీల్లో గందరగోళం నెలకొంది. ఒక పక్క వ్యాపారంలో అస్థిరతలు, తగ్గిన ఆదాయాలు ప్రాజెక్టులతో సతమతమవుతున్న వేళ కీలక స్థానాల్లోని వ్యక్తుల రాజీనామాలు కోలుకోని దెబ్బ కొడుతున్నాయి. ప్రధానంగా ఇన్ఫోసిస్, విప్రో నుంచి చాలా కాలంగా పనిచేస్తున్న అగ్రశ్రేణి నాయకులు, ఎగ్జిక్యూటివ్‌లు ప్రత్యర్థి కంపెనీ అయిన కాగ్నిజెంట్‌లో చేరడం పెద్ద వివాదానికి తెరతీసింది. నాన్-కాంపిటెట్ నిబంధనలను పాటించడం అతిక్రమించి చాలా మంది ప్రత్యర్థి సంస్థల్లో చేరడంపై టెక్ దిగ్గజాలు ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే వీటిని అరికట్టేందుకు చట్టపరమైన చర్యలకు సైతం దిగాయి. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన మాజీలపై విప్రో కోర్టును ఆశ్రయించింది. వాస్తవానికి నాన్-కాంపిటేట్ నిబంధనల ప్రకారం విప్రోలో పనిచేసి మానేసిన ఎగ్జిక్యూటివ్‌లు కంపెనీని వీడిన 12 నెలల వరకు ఉద్యోగంలో చేరకూడని 10 కంపెనీల జాబితాను బహిర్గతం చేసింది. ఈ జాబితాలో యాక్సెంచర్, క్యాప్‌జెమినీ, డెలాయిట్, డిఎక్స్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐబిఎం, ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రాలున్నాయి. విప్రో ఎగ్జిక్యూటివ్‌లు వారి చివరి పని దినం నుంచి 12 నెలలలోపు చేరడం నిషేధించబడ్డారు. అయితే మాజీ సిఎఫ్ఒ జతిన్ దలాల్, ఎస్‌విపి మొహమ్మద్ హక్ నిబంధనలు పాటించకుండా యేడాదిలోపే కాగ్నిజెంట్‌లో చేరడాన్ని తప్పుపడుతూ దావా వేసింది. ఈ క్రమంలో జతిన్ నుంచి 18శాతం వడ్డీతో కలిపి యేడాది కాలానికి రూ.25.15 కోట్లను నష్టపరిహారంగా చెల్లించాలని కోరింది. ఇదే క్రమంలో మొహమ్మద్ హక్ రహస్య సమాచారాన్ని కలిగి ఉన్నారని విప్రో ఆరోపించింది. అయితేప్రస్తుతం రెండు కేసులు మధ్యవర్తిత్వానికి రిఫర్ చేయబడ్డాయి.




వాణిజ్యం

# స్పెషల్ షార్ట్ సెల్లింగ్ నిలిపేసిన సెబి

**ముంబై, జనవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి భారత ఈక్విటీ మార్కెట్లలో మార్పులకు శ్రీకారం చుట్టుంది. దీని ద్వారా పెట్టుబడిదారులకు రక్షణ కల్పించడంతో పాటుగా అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే తాజా డే ట్రేడింగ్ విషయంలోనూ కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా అన్ని కేటగిరీల్లోని పెట్టుబడిదారులను షార్ట్ సెల్లింగ్‌కు అనుమతిస్తామని, అయితే వ్యూహాత్మక షార్ట్ సెల్లింగ్‌ను అనుమతించబోమని సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తేల్చి చెప్పింది. ఇందుకోసం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేసే అన్ని స్టాక్‌లు షార్ట్ సెల్లింగ్‌కు అర్హులని స్పష్టం చేసింది. సెటిల్‌మెంట్ సమయంలో సెక్యూరిటీలను డెలివరీ చేసే తమ బాధ్యలను ఇన్వెస్టర్లందరూ తప్పనిసరిగా పాటించాలని సెబి పేర్కొంది. ఏ సంస్థాగత పెట్టు బడిదారుడూ డే ట్రేడింగ్ చేయ డానికి, వారి లావాదేవీలను ఇంట్రాడే చేయకూడదని సెబి వెల్లడించింది. షార్ట్ సెల్లింగ్, సెక్యూరిటీల లెండింగ్, బారోయింగ్ స్కీమ్‌పై మార్కెట్ రెగ్యులేటర్ ఫ్రేమ్‌వర్క్ తెలిపింది. ఇక్కడ షార్ట్ సెల్లిండ్ అంటే ట్రేడ్ సమయంలో సెల్లర్స్ తన సొంతం కాని షేర్లను విక్రయించడం అన్నమాట. సెటిల్ మెంట్ సమయంలో సెక్యూరిటీల డెలివరీ వైఫల్యాన్ని నిరోధించేందుకు ఇది పనిచేస్తుందని సెబి స్పష్టం చేసింది. గత యేడాది అదానీ గ్రూప్ కంపెనీలు ప్రైస్ మ్యానిపులేషన్ అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించడం పెను సంచలనాన్ని కలిగించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే ప్రస్తుతం సెబి షార్ట్ సెల్లింగ్ చట్టాలను మార్చేస్తోంది. దీని ద్వారా మార్కెట్లలో మ్యానిపులేషన్స్ అరికట్టడంతో పాటు సరసమైన ధరలకు షేర్లను విక్రయించేందుకు వీలు దొరుకుతుందని సెబి పేర్కొంది. అందుకే షార్ట్ సెల్లింగ్ డేటాను ప్రతిరోజూ సాయంత్రం తమకు బ్రోకరేజ్ సంస్థలు అందించాలని సెబి పేర్కొంది.




# ఐపిఒకు జ్యోతి సిఎన్‌సి

**న్యూఢిల్లీ, జనవరి 7:** గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.315-331గా నిర్ణయించింది. ఈ ఐపిఒ జనవరి 9న ప్రారంభం కానుంది. గరిష్ట ధర వద్ద రూ.వెయ్యి కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్‌బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. గత నెలలోనే జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలను ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ యంత్రాలను తయారుచేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేసన, ఎంబిడిఎ, యూని పార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ, ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యో సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ 3,315 కోట్ల రూపాయలుగా ఉంది.




# చమురు కొనుగోళ్లలో డాలర్ వర్సెస్ రష్యా రూబుల్!

**మాస్కో, జనవరి 7:** ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యాపై అమెరికా సహా సంపన్న దేశాలు ఆంక్షలు విధించాయి. ఆదాయం పెంచుకోవడానికి తన మిత్ర దేశాలకు రష్యా రాయితీపై ముడి చమురు సరఫరా చేసింది. దీన్ని భారత్ అనుకూలంగా మార్చుకుని రష్యా నుంచి ముడి చమురు దిగుమతి పెంచుకుంది. అయితే క్రమంగా యుద్ధభయాలు తొలగిపోతుండడంతో రష్యా నుంచి ఇండియాను దిగుమతి అవుతున్న క్రూడాయిల్ ఖరీదుగా మారుతోంది. ఉక్రెయిన్ వార్ మొదలైనప్పటి నుంచి రష్యన్ క్రూడాయిల్‌ను చాలా తక్కువ రేటుకు ఇండియన్ కంపెనీలు కొంటున్నాయి. తాజాగా ఈ క్రూడాయిల్‌పై ఇస్తున్న డిస్కౌంట్‌ను రష్యా తగ్గించింది. ప్రస్తుతం బ్యారెల్‌పై 3-4 డాలర్ల వరకు మాత్రమే డిస్కౌంట్ ఇస్తోంది. కానీ రవాణా ఛార్జీలను మాత్రం తగ్గించలేదని, సాధారణం కంటే ఇంకా ఎక్కువగానే ఉన్నాయని క్రూడ్ విక్రయిస్తున్న కంపెనీలు చెబుతున్నాయి. పశ్చిమ దేశాలు రష్యన్ క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల ప్రైస్ లిమిట్‌ను విధించిన విషయం విదితమే. ఈ ధర కంటే కొద్దిగా తక్కువకు ఇండియన్ కంపెనీలు క్రూడాయిల్ కొంటున్నాయి. అదే ఆయిల్‌ను డెలివరీ చేస్తున్న రష్యన్ కంపెనీలు బ్యారెల్‌కు 11 నుంచి 19 డాలర్ల వరకు రవాణా ఛార్జీని వసూలు చేస్తున్నాయని తెలిసింది. దీంతో రష్యా నుంచి వరుసగా క్రూడాయిల్ దిగుమతులు తగ్గుతున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా గత నెలలో సౌదీ అరేబియా నుంచి ముడి చమురు దిగుమతులు పెరిగాయి. రష్యా నుంచి ముడి చమురు దిగుమతి 22శాతం నుంచి 16 శాతానికి తగ్గితే, సౌదీ అరేబియా నుంచి నాలుగు శాతం పెరిగింది. చెల్లింపుల సమస్య తలెత్తడంతో రష్యా నుంచి గత నెలలో క్రూడాయిల్ కొనుగోళ్లు 11 నెలల కనిష్టస్థాయికి పడిపోయాయి. రష్యాలోని సొకోల్ తదితర ప్రాంతాల నుంచి ఐదు క్రూడాయిల్ చమురు రవాణా నౌకలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాయని తెలుస్తుంది. భారత్‌లో టాప్ రిఫైనరీ సంస్థగా ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మాత్రమే సొకోల్‌తో పాటు రష్యాలోని రోస్ నెఫ్ట్ ప్రాంతం నుంచి చమురు కొనుగోళ్లకు వార్షిక ఒప్పందం కుదుర్చుకుంది. చెల్లింపు సమస్యను తగ్గించుకోవడానికి గత నెలలో సౌదీ అరేబియా సహా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురు కొనుగోలు ప్రారంభించిందని కూడా తెలిపింది. చమురు దిగుమతి చేసుకున్నందుకు రష్యాకు రుబెల్స్, రూపీల్లో చెల్లింపులు జరపాల్సి ఉంటుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ చెల్లింపులకు చాలా విలువ ఉంటుంది. దాంతో కంపెనీలు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దాంతో పాటు చమురుపై ఇస్తున్న డిస్కౌంట్‌ను తగ్గిస్తూ, రవాణా ఛార్జీలు తగ్గించకపోవడంతో ఈ పరిస్థితులు ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.